మాయాబజార్ (? masthead art, partly legible)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 212, పేజీలు : 12 వెల : 6.50

ఫ్యాక్టరీలో విషవాయువులు: ఐదుగురి మృతి

కర్ణాటకలో 'గృహలక్ష్మి' అమలు

5లో

# బ్లూమూన్.. సూపర్ మూన్



ఆకాశంలో మరో అద్భుతం

ఒకేరోజు కనిపించిన అపురూప దృశ్యం

మళ్లీ పద్నాలుగేళ్ల తరువాతే..

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఇప్పటి వరకు సూపర్ మూన్, బ్లడ్ మూన్, స్ట్రాబెరీ మూన్‌ల పేరిట నిండు పౌర్ణమి రోజున చంద్రుడు భిన్నంగా కనిపించడం గత ఏడాది పలుమార్లు చూశాం. కానీ బుధవారం నాటి అధిక శ్రావణమాస పౌర్ణిమ రోజున బ్లూ మూన్‌తో పాటు సూపర్ బ్లూ మూన్ రూపంలో చంద్రుడు మరింత ప్రకాశవంతంగా, పెద్దదిగా కనువిందు చేశాడు. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ అరుదైన దృశ్యం కనువిందు చేసింది. సాయంత్రం ఆరు గంటల సమయంలోనే పౌర్ణమి చంద్రుడు ఆకాశంలో దేదీపమానంగా వెలుగులు చిమ్ముతూ కానవచ్చాడు. ఇంతకు బ్లూ మూన్, సూపర్ మూన్ అంటే ఏమిటో ఒకసారి పరిశీలిస్తే...సూపర్ మూన్ అంటే చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు, కాస్త నీలం రంగులో సాధారణం కంటే 14 శాతం పెద్ద దిగా 40 శాతం ప్రకాశవంతంగా కనువిందు చేస్తాడు. ఈ నెలలో రెండు పౌర్ణమిలు వచ్చాయి. మొదటిది ఆగస్టు ఒకటవ తేదీన రాగా రెండవది బుధవారం నాడు సంభవించింది. భారత కాలమానం ప్రకారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో బ్లూమూన్ తేజోమయంగా కనిపించింది. ఇది గురువారం ఉదయం వరకు కనిపిస్తుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. సాధారణంగా బ్లూ మూన్ వ్యవధి ఐదారు గంటలు మాత్రమే వుండగా బధవారం నాటి బ్లూ మూన్ దీనికి భిన్నంగా దాదాపు పది గంటల పాటు వుండడం విశేషం. ఇంత ఎక్కువ ≫2



రక్షాబంధన్ సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న ఓ చిన్నారి



## రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ

### ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నవరత్నాలు-పేదలందరికి ఇల్లు పథకంలో భాగంగా ఇప్పటికే 5 లక్షలఇళ్ల నిర్మాణం పూర్తయినట్టు రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో బుధవారం పలు అంశాలపై స్పందించారు. ఈ మేరకు అనతి కాలంలోనే గొప్ప లక్ష్యాన్ని చేరుకున్న రాష్ట్ర గృహనిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు.మరోవైపు పేదల ఇళ్ళ నిర్మాణం ముందుకు సాగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన టిడిపికి అతి కొద్ది సమయంలోనే సాధించిన ఈ పురోగతి పెద్దగుణపాఠం అవుతుందన్నారు.

**జగన్ పాలనలో 207 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు:** జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 2.07 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని, నెలకు రూ.3.300 కోట్లు జీతాల కోసం ఖర్చు చేస్తున్నారని ≫2

# చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

- రాష్ట్రమంతటా అందుబాటులోకి చిరుధాన్యాల శుద్ధి కేంద్రాలు
- ప్రతి మండలానికి కోల్డ్ స్టోరేజి
- ధర స్థిరీకరణ నిధితో రైతులను ఆదుకుంటాం: సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్త ప్రతినిధి:** చిరుధాన్యాలు ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృకృథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది.రైతుల తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.

పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు.కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరికరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు,గ్రేడింగ్,సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు.ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు.ఈ సమాచారం అందుకోగానే రైతుల పంట కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు.కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతి మండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మనలక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములకు, శీతల గిడ్డంగులకు, శీతల



గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిటుట్బాటు ధర చెల్లింపు,ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే ≫2

## మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం

### -సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళల సంక్షేమమే లక్ష్యంగా,వారి రక్షణే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని,ఇందుకు ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెమ్మలందరికీ ఆయన ట్వీటరు వేదిక, సీఎంవో కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ద్వారా రాఖీ పౌర్ణమి శుభాభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అక్కకు,ప్రతి చెల్లెమ్మకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.తన పట్ల వారు చూపుతున్న ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుడినని అన్నారు. రక్షాబంధన్ మన సంప్రదాయంలోని అత్యున్నత సంస్కారానికి నిదర్శనమన్నారు. మనిషికిమనిషి మధ్య పరస్పర సోదరభావం ఎంతో ఆనందమన్నారు.ప్రధానంగా రక్షాబంధన్ అన్నచెల్లుళ్లు, అక్కదమ్ముళ్ల నడుమ ఉన్న ఆప్యాతలకు ప్రతీక అన్నారు.రాష్ట్ర ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు,మహిళల సంక్షేమమ లక్ష్యంగా,వారి రక్షణే కీలకంగా పాలన సాగిస్తున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు.ఒక అన్నగా, ఒక తమ్ముడిగా ఎప్పుడు అండగా ఉంటానని మాట ఇస్తున్నట్లు తెలిపారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వ దిశ, అభయ్‌లతో ≫2

## లక్షిత కుటుంబానికి మరో 15 లక్షలివ్వండి

### ఇనుపకంచెపై టిటిడి, ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల నడక మార్గంలో చిరుత దాడిలో ఇటీవల మృతి చెందిన లక్షిత కుటుంబానికి మరో రూ.15లక్షలు అదనంగా ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.తిరుపతి నడక దారిలో ఆరేళ్ళ బాలిక లక్షిత చిరుతదాడిలో మృతి చెందింది.అంతకు కొద్ది రోజుల ముందు ఒక బాలున్ని గాయపర్చింది.తరచు చిరుతలు నడక దారిలో ప్రత్యక్షమవుతున్నాయి.ఈ నేపథ్యంలో తిరుమల నడక మార్గంలో ఇనుప కంచెను నిర్మించే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆదేశించాలని తద్వారా భక్తులకు రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.చిరుత దాడిలో మృతి చెందిన లక్షిత కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించే విధంగా ఆదేశించాలని పిటిషనర్ కోరారు.కంచె నిర్మాణం చేయడం వలన భక్తులకు చిరుతల నుంచి రక్షణ లభిస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.బుధవారం ఈ కేసును విచారించిన హైకోర్టు టిటిడి. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.ఈ సందర్భంలో టిటిడి లక్షిత కుటుంబానికి ఇప్పటికే రూ.15లక్షలు నష్ట పరిహారం చెల్లించిందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు వివరించారు.అయినప్పటికి మరో రూ.15 లక్షలు చెల్లించే విషయంలో ఆలోచించాలని హైకోర్టు ప్రభుత్వానికి(అటవీశాఖ) సూచించింది. చిరుత దాడిలో లక్షిత మరణించిన నేపథ్యంలో ఇప్పటి వరకునడకదారి పక్కగావున్నఅటవీ ప్రాంతంలో అధికారులు మూడుచిరుతలను పట్టుకున్నారు.

# ముందుచూపుతోనే 'మహాశక్తి'

ఆడబిడ్డలను శక్తివంతమైన మహిళలుగా మార్చడమే ధ్యేయం

'తల్లికి వందనం' కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు

'ఆడబిడ్డ నిధి' కింద ఒక్కో మహిళకు నెలకు రూ.1500

రాఖీపౌర్ణమి వేడుకలో చంద్రబాబు



బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో చంద్రబాబుకు రాఖీ కడుతున్న తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ సంస్కృతి చాలా విశిష్టమైందని, ఉన్నతమైందని ఇంతమంది మధ్య రాఖీ పండుగ జరుపుకోవటం తనకుదక్కిన అదృష్టంగా భావిస్తున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో చంద్రబాబుకు తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత రాఖీ కట్టారు. ఈసందర్భంగా చంద్రబాబు రాష్ట్ర ప్రజానీకానికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. పిల్లల కోసమే బ్రతికే ప్రజలు మన భారతీయులు అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల గురించి వారి భవిష్యత్ గురించి ఆలోచిస్తారని అన్నారు. తల్లి భోజనం చేయకపోయినా పిల్లలకు ముందు పెట్టాలని భావిస్తారని చెప్పారు.. అందుకే నేడు అమెరికాలో కూడ మన సంస్కృతిని ఇపుడు అంతా మెచ్చుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన 'మహాశక్తి' అనేది దూర ≫2



## సెప్టెంబర్ 18నుండి తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు

### 18న పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం జగన్

### అక్టోబర్ 14నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 18వతేదీ నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణ జరగనుండగా 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనసేవతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఐదవరోజురాత్రి ఏడుకొండలవాడికి జరిగే గరుడవాహనసేవకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సెప్టెంబర్ 18నే తిరుమలకు విచ్చేస్తున్నారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో దేవదేవునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అర్చామూర్తిగా వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్న తిరుమల దేవునికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిది రోజులు పాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగ వైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం.

సెప్టెంబర్ మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారుచేస్తారు. ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు"కు దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనా ≫2

# ల్యాండర్ ఫోటో తీసిన రోవర్



వారం రోజుల 'ప్రజ్ఞాన్' విజయ యాత్ర

ఇక మిగిలింది ఏడురోజులే!

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** అంతరిక్షంలో భారత ప్రపంచ రికార్డుకు కారణమైన చంద్రయాన్-3 పరిశోధనలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇప్పటికే కొన్ని కీలక పరిశోధనలు చేశాయి. తాజాగా తనను మోసుకెళ్లిన విక్రమ్ ల్యాండర్ ఫొటోను ప్రజ్ఞాన్ రోవర్ తీసి భూకేంద్రాలలోని ఇస్రో శాస్త్రవేత్తలకు చేర్చింది. బుధవారం ఉదయం 7.35 గంటలకు రోవర్‌లోని నావిగేషన్ కెమెరా ఈ ఫొటోలు తీసినట్లు ఇస్రో ట్వీట్ చేసింది. రోవర్‌లోని కెమెరాలను బెంగళూరులో ఉన్న ఎలక్ట్రో ఆర్టిక్స్ సిస్టమ్స్ ల్యాబ్‌లో తయారు చేసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. రోవర్‌లోని ఈ కెమెరాలు ఇప్పటికే అక్కడి గోతులను గుర్తించి ప్రజ్ఞాన్ రోవర్‌కు ≫2

## సిఎం జగన్ విదేశ పర్యటనపై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశాలకు వెళ్లేందుకు అనుమతిని కోరుతూ సిబిఐ కోర్టులో సిఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిసాయి.సెప్టెంబర్2న లండన్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 28వ తేదిన సిబిఐ కోర్టులో సిఎం జగన్ పిటిషన్ వేసారు.దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని పిటిషన్‌లో కోరారు.జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేసేందుకు గత విచారణలో సిబిఐ సమయం కోరింది.దీంతో జగన్ పిటిషన్ విచారణను నేటికి వాయిదా వేసింది. ఇవాళ వాదనలను సిబిఐ కోర్టుకు విన్పించింది. జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును కోరింది.వాదనలు విన్న సిబిఐ కోర్టు ధర్మాసనం ఈ కేసులో సిఎం జగన్ పర్యటనకు అనుమతిపై నిర్ణయాన్ని ఈ నెల 31కి వాయిదా వేసింది.ఇదే సందర్భంలో యూనివర్శిటీలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యూకే,.యూఎస్, జర్మనీ,దుబాయ్,సింగపూర్ వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సిబిఐ కోర్టులో వైకాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి పిటిషన్ వేసారు,ఈ కేసు విచారణను సిబిఐ కోర్టు రేపటికి వాయిదా వేసింది.



బుధవారం న్యూఢిల్లీలో రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

≫ గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ,పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునిక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.(ౖతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించిఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.కష్టమోస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు.



సిఎం జగన్‌కు రాఖీ కడుతున్న మంత్రి విడదల రజనీ

# మోడీ నాయకత్వంపై భిన్నస్వరాలు

## భారత్‌పట్ల 46% సానుకూల స్పందన

## అమెరికా 'ప్యూ' సెంటర్ సర్వే నివేదిక

**న్యూయార్క్, ఆగస్టు 30:** భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరగనున్ననేపథ్యంలోప్రధాని మోడీ నాయకత్వంపై 23 దేశాలప్రజలనుంచి సేకరించిన అభిప్రాయాలతో సర్వేనిర్వహించిన అమెరికా సంస్థ వెల్లడించిన అభిప్రాయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మందిలో భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వస్తే ప్రధానిమోడీపై భిన్నస్వరాలు వినిపించాయి. అమెరికా మేధోమథన సంస్థ ప్యూ నిర్వహించిన సర్వేలో మోడీ నాయకత్వంపై అభిప్రాయాన్ని కూడా అంచనావేసారు. ఫిబ్రవరి నుంచి మే నెలమధ్య జరిగినీసర్వేలో పలు ఆసక్తికర అభిప్రాయాలు వెల్లడి అయ్యాయి. 23 దేశాలవారు ఈసర్వేలో పాల్గొన్నారు. సర్వేలోపాల్గొన్న వారిలో 46 శాతం మంది భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వ్యక్తంచేసారు. మరో 34 శాతం మంది తమకు భారత్‌పై ప్రతికూల అభిప్రాయం ఉందన్నారు. ఇక తిరుగులేని నాయకుడిగా కొనసాగుతున్నప్రధాని మోడీపై 12 దేశాల్లోనిప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తమకు మోడీ నాయకత్వంపై నమ్మకం ఉందని 37శాతం మంది పేర్కొంటే 40శాతం మంది మాత్రం పెదవివిరిచారు. ఈ సర్వేలోఇజ్రాయిల్ దేశవస్తులు అత్యధికంగా భారత్‌పట్ల సానుకూలంగా స్పందించారు. ఆదేశంలోని 71శాతం మంది మనదేశంపై అనుకూలంగా ఉన్నారు.

ఇక కెన్యా, నైజీరియా, బ్రిటన్‌దేశాల్లోని ప్రతి పదిమందిలో ఆరుగురికి భారత్‌పై మంచి అభిప్రాయం ఉంది. దక్షిణాఫ్రికా ప్రజలు మాత్రం భారత్‌పరంగా కొంత విమర్శనాత్మక వైఖరితో ఉన్నారు. ఇండియాపై తమకు సదభిప్రాయం లేదని దాదాపు సగంమంది పేర్కొన్నారు. నెదర్లాండ్స్, స్పెయిన్ దేశాల్లోకూడా భారత్‌పై వ్యతిరేకత వచ్చింది. మోడీ నాయకత్వంపైనా దాదాపు ఇదే తరహా ఫలితాలు కనిపించాయి. జపాన్, కెన్యా, నైజీరియా దేశాల్లోప్రజలు మోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తంచేసారు. కెన్యాలో మోడీ అనుకూలురు ఏకంగా 60శాతం మంది ఉన్నారు. మరోవైపు మెక్సికో,బ్రెజిల్ దేశాల్లో సగం మందిమోడీ నాయకత్వంపై పెదవి విరిచారు.అర్జెంటీనా,దక్షిణాఫ్రికా, దక్షిణకొరియా,అమెరికాలోకూడా మోడీ నాయకత్వంపై ఒక మోస్తరుగా విశ్వాసలేమిని వ్యక్తంచేసారు. ఐరోపా దేశాల్లో భారత్‌పై వ్యతిరేకత పెరిగింది. ఈ సర్వేలో పాల్గొన్న ఐదు ఐరోపా దేశాల్లోనూ పది పర్సంటేజి పాయింట్లమేర భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం తగ్గింది. ఫ్రాన్స్‌లో అత్యల్పంగా 39శాతం మందే ఇండియాపై సానుకూల వైఖరితో ఉన్నారు. 2008నాటి సర్వేలోఫ్రాన్స్ దేశస్తుల్లో 70శాతంమంది భారత్‌కు అనుకూలంగా ఉన్నట్లుసర్వే గుర్తుచేసింది. అమెరికా మేధోమథన సంస్థ ప్యూరీసెర్చి సెంటర్‌నిర్వహించిన ఈసర్వేలోమొత్తం 24 దేశాలలోని 30,861 మంది పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తంచేసారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు

≫లపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకార భూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 17వతేదీ నుంచి 26వరకు,తిరిగి అక్టోబర్ 14 నుండి 23వతేదీ వరకు కన్నుల పండువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చక స్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంట లకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. వార్షిక బ్రహ్మోత్స వాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారం పడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజా రోహణం, ధ్వజావరోహణం ఉండవు. సెప్టెంబర్ 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26వతేదీ చక్రస్నానం, ధ్వజావరో హణం ఉంటాయి. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.ఎటువంటి సిఫార్సులేఖలు స్వీకరించరు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి నూతన పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సారథ్యంలో దేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం

≫ సహా పలు కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.దిశ యాప్ ప్రతి మహిళా డౌన్‌లోడ్ చేసుకునే రీతిలో చర్యలు తీసుకోవాల న్నారు, మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో నిలద్రొక్కుకునేందుకు మనం చేపడుతున్న కార్యక్రమాలపై అందరికి అవగాహన ఉండాల న్నారు.తనను తమ ఇంటి బిడ్డగా గుర్తించి ఆదరిస్తున్న ప్రతి అక్కకు చెల్లికి,అమ్మకు.,అవ్వలకు తాను రుణపడి వుంటానన్నారు.ఎటువంటి సమయంలో జగనన్న తమకు తోడుగా ఉంటారనే విశ్వసనీయత వారందరిలో ఉందన్నారు.ఇందుకు అనుగుణంగానే తాను స్పందిస్తానన్నారు.సీఎం జగన్‌కు రాఖీ సందర్భంగా ఆయనకు వివిధ ప్రాంతాల్లో సీఎం జగన్‌కు మహిళా మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టారు.విజయవాడ సీఎం జగన్ జగ్గంపేట వెళుతున్న తరుణంలో ఆయనకు వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ,విజయవాడ మేయర్ భాగ్య లక్ష్మి, జగ్గంపేట వద్ద హోంమంత్రి తానేటి వనితలు రాఖీలు కట్టారు, పలువురు మహిళా నేతలు., ఐఏఎస్ అధికారిణిలు,స్థానిక సంస్థ ప్రతినిధులు సీఎం జగన్‌కు రాఖీలు కట్టారు.మంత్రి ఆర్కే రోజా,మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మలు సీఎం జగన్ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లతో మరికొందరు పోలీసుల దోస్తీ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సైబరాబాద్ సైబర్ క్రైం ఎస్ఐగా వున్న రాజేంద్ర నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ నుంచి 1.750 గ్రాముల మాదకద్రవ్యాన్ని కాజేసి దా నిని బహిరంగ మార్కెట్లో విక్రయించేందుకు యత్నించి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)కు పట్టుబడడం సంచలనం రేపడం తెలిసిందే. రాజేంద్ర తరహా లో మరికొందరు పోలీసు అధికారులు డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లతో దోస్తీ చేస్తూ మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో వారికి సహకరిస్తూ దండిగా సంపాదిస్తున్నారని టి.నాబ్ అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై టి.నాబ్ అధికారులు భిన్న కోణాల్లో విచారించసాగారు. దీంతో పాటు మాదకద్రవ్యాలతో పట్టుబడ్డ ఎస్ఐ రాజేంద్ర బృంద ంలో వున్న కానిస్టేబుళ్ల వ్యవహారశైలిపైనా టి.నాబ్ అధికారులు ఆరా తీయసాగారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎస్ఐ రాజేంద్ర బృందంలో ఒకరిద్దరు జవాన్లకు డ్రగ్స్ స్మగ్లర్లతో సంబంధాలున్నాయని టి.నాబ్ అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి సెల్‌ఫోన్ కాల్ డేటాను పరిశీలించసాగారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందాలు ఈనాటిది కాదు. రెండు దశాబ్దాలుగా మాదకద్రవ్యాల క్రయ విక్రయాలు హైదరాబాద్‌లో జరుగుతుండడం తెలిసిందే. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక మంది విదేశీ, స్వదేశీ నేరగాళ్లు ఇందులో పట్టుబడ్డా మొదటి నుంచి ఈ వ్యాపరంలో రింగ్ లీడర్లుగా, కింగ్ పిన్‌లుగా వుంటున్నది మాత్రం నైజీరియన్లే కావడం గమనార్హం.

# రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ

≫ విజయసాయిరెడ్డి తెలిపారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామనిచెప్పిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో కేవలం 34వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, జీతాలకోసం నెలకు రూ.1100 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్టు తెలిపారు.

**గ్యాస్ ధర తగ్గింపును స్వాగతిస్తున్న వైఎస్సార్సీపి**

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.200 తగ్గిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున ఊరట కల్గిస్తుందని పేదల సంక్షేమం కోరుతూ తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్సీ స్వాగతిస్తోందని అన్నారు. సిలిండర్ ధర తగ్గడం ద్వారా మిగిలిన ఆ ధనం వేరే అవసరాలకు వినియోగపడుతుందన్నారు.

**ఆందోళన కలిగించే స్థాయిలో సైబర్‌నేరాలు:**

దేశంలో సైబర్‌నేరాలు ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతున్నాయని ప్రజలు పెద్దఎత్తున సైబర్ మోసాలకు గురవుతున్నారని అన్నారు. మోసాలకు గురై కష్టపడి సంపాదించుకున్న సొమ్ము పోగొట్టుకుంటున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం రాష్ట్ర ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలతో కలిసి సైబర్ నేరగాళ్లను పట్టుకుని జైల్లో పెట్టాలని అన్నారు. అన్ని సెక్యూరిటీ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలూ కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే సైబర్‌నేరాలను అరికట్టవచ్చన్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో సైబర్‌నేరాలు షాక్‌కు గురిచేస్తున్నాయని గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సైబర్ నేరాలు 200 శాతంపైబడి పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. 2022 జనవరి 1 నుంచి జూన్ 30 వరకు ఢిల్లీ పోలీసులు 7,500 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుకుంటే అదే ఆరు నెలల కాలానికి ఈ సంవత్సరం ఏకంగా 24,000 ఫిర్యాదుల అందుకున్నారని చెప్పారు.

# ముందుచూపుతోనే 'మహాశక్తి'

≫దృష్టితో ఇచ్చిన కార్యక్రమం అని అన్నారు. భవిష్యత్ అవసరాలను గుర్తించి కార్యక్రమాలు తెచ్చేపార్టీ అన్నారు. 1986లోనే ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కలిస్తూ చట్టం చేశారని గుర్తుచేశారు.. మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. ఆడపిల్ల పుడితే బాలికా సంరక్షణ పథకం కింద నాడు పుట్టగానే రూ.5వేలు డిపాజిట్ చేశామన్నారు. దీంతో ఆడపిల్లలకు ఎంతో మేలు జరిగిందన్నారు. రాజకీయాల్లో మహిళల పాత్ర ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల కోసం టిడిపి పోరాడుతోందని తెలిపారు. మహిళ మగవారితో సమానంగా పోటీ పడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో 33శాతం రిజర్వేషన్లు పెట్టామని, దీంతో మహిళలు ఎంతో లబ్దిపొందారన్నారు. వరకట్నం అనే సమస్య పోయిందన్నారు. ఒకప్రభుత్వ పాలసీ ద్వారా ఆడబిడ్డల జీవితాలు మార్చామని, అదే టిడిపి ముందుచూపు అని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్ల విధానం తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వమే అని అన్నారు. మహిళల ఆర్థికస్వాతంత్ర్యం కోసం డ్వాక్రా సంఘాలు పెట్టామన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడే బడికి వెళ్లే ఆడపిల్లలకు సైకిళ్లు ఇచ్చామన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు కట్టించిన పార్టీ టిడిపి అన్నారు.. దీపం పథకంద్వారా గ్యాస్ కనెక్షన్లు, మహిళల కోసం 10 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించామని తెలిపారు. సామూహిక సీమంతాలు పెట్టిన పార్టీ టిడిపి అని, ఒక అన్నగా నాడు సీమంతాలు పెట్టామన్నారు. అదేవిధంగా 'పెళ్లికానుక'ను ఆడబిడ్డకు అందించా మన్నారు. తల్లికివందనం పేరిట పిల్లలతో తల్లికాళ్లు కడిగించామని మన సంస్కృతి సంప్రదాయాల కోసం ఇవన్నీ చేశామని చంద్రబాబు తెలిపారు. మహిళలు అందరూ పైకి రావాలని తాము వీటిని నిర్వహించా మన్నారు. ఇపుడు మహాశక్తి పథకంలో 'తల్లికి వందనం' కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు ఇస్తామన్నారు.. పిల్లల భవిష్యత్, జానాభా నిర్వహణకోసం ఈపథకానికి రూపకల్పన చేసినట్టు తెలిపారు. భూమి, డబ్బు కాదు.. మనిషి అనేవాళ్లు ఆస్తిగా ఉండాలన్నారు. అదే నా ఆలోచన అన్నారు. ఆడబిడ్డ నిధి కింద ఒక్కో మహిళకు రూ.1500 నెలకు ఇస్తామన్నారు. పి4 విధానంలో పేదల జీవితాలు మార్చవచ్చన్నారు.. నాడు పి3 విధానంతోఅనేక మార్పులు వచ్చాయన్నారు.ఇపుడు ఆ స్ఫూర్తితోనే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్ విధానం ప్రకటించామన్నారు. దీంతోపేదల జీవితాల్లో పెనుమార్పులు తీసుకురావచ్చన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించామని, అవసరం అయితే ఇంకోటి అదనంగా ఉచితంగా ఇద్దామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ నిచ్చినట్టు తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం ఇస్తే తాను ఆత్మస్థైర్యం ఇచ్చానన్నారు. దీంతోనే మహిళలు అద్భుతాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గట్టిసంకల్పంతో అనుకుంటే ఏదైనా పనిఅవుతుందని, తెలుగుదేశం గెలవాలి అని గట్టి సంకల్పం చేయండని కోరారు. మహిళల జీవితాలు మార్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. తెలుగు ఆడబిడ్డలను శక్తివంతమైన మహిళలుగా మార్చటమే నా లక్ష్యమని మీ ఆశీర్వాదం ఇవ్వండని కోరుతూ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# సూపర్ మూన్

≫కాలంపాటు చంద్రుడు బ్లూమూన్‌గా వుండడాన్ని శాస్త్రవేత్తలు సూపర్ మూన్‌గా పిలుస్తుంటారు. నిండు పున్నమి రోజున 25 శాతం సూపర్ మూన్‌లు వుంటాయి. కానీ ఇందులో మూడు శాతం నిండు పున్నమిలే బ్లూ మూన్స్‌గా వుంటాయి. ఇందులో ఒకటి లేదా రెండు శాతమే బ్లూ మూన్‌తో పాటు సూపర్ మూన్‌లు వుంటాయి. బుధవారం నాటి బ్లూ మూన్ కం సూపర్ మూన్ ఇలాంటిదేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. బుధవారం నాడు ఆవిష్కృతమైన బ్లూ మూన్ కం సూపర్ మూన్ 14 ఏళ్ల తరువాత అంటే 2037 జనవరి, మార్చి నెలల్లో పౌర్ణమి వేళ మళ్లీ సంభవించనున్నాయి. కాగా బ్లూమూన్ రోజున చంద్రుడు ఎక్కువ ప్రకాశవంతంగా కనిపించినా కొంతమేర నీలంరంగు మినహా మిగతా విషయంలో పెద్దగా తేడా వుండదని శాస్త్రవేత్తలు అంటున్నారు. సగటున రెండున్నర సంవత్సరాలకు ఒకసారి ఆకాశంలో బ్లూ మూన్ ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బ్లూ మూన్ రోజున సాధారం కంటే చంద్రుడు 14 శాతం పెద్దదిగా 30 శాతం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తాడని ఇదంతా ఖగోళంలోఏర్పడే మామూలు పరిణామాలేనని వారంటున్నారు.

# ల్యాండర్ ఫోటో తీసిన రోవర్

≫ప్రమాదాన్ని తప్పించాయి. అంతేకాకుండా అత్యంత విలువైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించి విక్రమ్ ల్యాండర్ ద్వారా శాస్త్రవేత్తలకు సమాచారం పంపించి శభాష్ అనిపించుకుంది. చంద్రయాన్-3 ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టింది. ఆ ప్రాంతంలో కాలుమోపిన తొలి ఉపగ్రహం ఇదే. జూలై 14న శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన ఈ చంద్రయాన్ 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం చేసి చందమామ దక్షిణ ధ్రువాన్ని చేరుకుంది. అనంతరం నాలుగు గంటల వ్యవధిలో ఆరు చక్రాలతో ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ నుంచి బయటకు వచ్చి నెమ్మదిగా జాబిల్లి ఉపరితలానికి చేరుకుంది. అటుఇటూ తిరుగుతూ చంద్రుడిపై పరిశోధనలు ప్రారంభించింది. అక్కడి మట్టి స్వభావం, వాతావరణం, ఖనిజాలు వంటి విలువైన సమాచారాన్ని వెంటవెంటనే శాస్త్రవేత్తలకు అందించింది. ఇదిలావుంటే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి అప్పుడే వారంరోజులు పూర్తయింది. ఇందుకుగాను మరో వారంరోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ మిగిలిన రోజుల్లో విక్రమ్, ప్రజ్ఞాన్‌లు కలిసి మరింత పరిశోధనలు చేస్తారన్నది ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా మారింది. వారంరోజుల తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై సూర్య కిరణాలు ప్రసరించే అవకాశం లేదు. అప్పటికి ఇక మూన్‌డే అంటే మన కాలాన్ని బట్టి 14 రోజులు ముగిసిపోతుంది.

## వారం - వర్జ్యం

**31-8-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ
పూర్ణిమ ఉ.07-38
త.పాడ్యమి తె.05-12; శతభిషం రా.07-58
వర్జ్యం తె.01-56 ల 03-25
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వివాదాలు సమసిపోతాయి.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** స్వల్ప ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. స్వల్ప ధన లాభం పొందుతారు.

**వృశ్చికం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**కుంభం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మీనం:** ప్రతికూలతలుంటాయి. ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ధన లాభం.

\- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 986213
2nd Prize Rs.7000/- 16115
3rd Prize Rs.3500/-
04875 21819 29290 30513 34621
38988 42898 56895 84195 89628
4th Prize Rs.200/-
0188 1577 2373 2625 2810 6746 7625
9035 9357 9772
5th Prize Rs.100/-
0667 1384 1473 1476 2697 4364 6667
7432 8929 9684
6th Prize Rs.50/-
0008 1415 2739 4201 6064 7495 9232
0048 1538 2975 4347 6346 7674 9266
0084 1543 2979 4536 6399 7710 9397
0425 1609 3056 4613 6400 7834 9422
0447 1672 3059 4657 6439 8245 9701
0596 1828 3193 4746 6469 8280 9783
0630 1845 3249 4992 6512 8336 9846
0739 1965 3338 5026 6639 8354 9849
0745 2014 3371 5074 6861 8576 9967
0797 2111 3381 5220 6896 8690 9969
0933 2217 3490 5254 7070 8693
0943 2218 3533 5548 7189 8808
1046 2243 3537 5588 7295 8924
1047 2476 3687 5983 7309 9191
1157 2538 3888 6012 7316 9229

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 629600
2nd Prize Rs.7000/- 87255
3rd Prize Rs.3500/-
04708 07600 10749 18675 31737
41262 60958 85014 87709 95329
4th Prize Rs.200/-
0372 0645 1707 2889 3368 4043 5845
6676 6981 9943
5th Prize Rs.100/-
1179 2451 3633 4548 7095 8018 8410
8435 8765 9394
6th Prize Rs.50/-
0094 1275 2960 5255 6595 7886 9362
0105 1323 3178 5579 6677 7969 9404
0187 1443 3443 5594 6714 8081 9424
0219 1450 3786 5628 6827 8199 9432
0281 1552 3899 5773 6939 8438 9684
0406 1814 3930 5994 6987 8459 9746
0416 1972 3965 6230 7031 8462 9795
0434 2019 4214 6249 7042 8480 9847
0484 2042 4312 6257 7370 8645 9901
0704 2113 4350 6276 7380 8934 9987
0793 2203 4443 6277 7400 8965
0805 2214 4482 6283 7419 9025
0944 2377 4741 6308 7683 9159
1039 2402 4821 6401 7752 9186
1144 2542 5167 6503 7883 9280

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 795150
2nd Prize Rs.7000/- 93851
3rd Prize Rs.3500/-
00180 04625 10354 30778 32358
57653 60449 82215 87931 92728
4th Prize Rs.200/-
2623 2825 4753 4878 4968 5297 6028
7171 7985 8205
5th Prize Rs.100/-
1469 1905 2188 2520 2909 3252 6040
6684 7884 9014
6th Prize Rs.50/-
0198 1838 4005 4850 6689 8408 9436
0348 1898 4044 4940 6833 8411 9454
0602 2236 4047 4986 6850 8435 9486
0616 2402 4258 4990 6862 8546 9641
0805 2453 4260 5071 6878 8553 9658
0941 2546 4326 5074 6881 8661 9786
0959 2575 4328 5230 6995 8685 9792
0978 2602 4413 5320 7039 8785 9809
1266 2697 4429 5612 7071 8846 9821
1268 2841 4497 5667 7137 8849 9874
1279 3186 4586 5713 7192 8926
1444 3366 4605 5819 7254 8974
1522 3417 4656 5821 7385 9030
1573 3925 4732 5970 7907 9259
1616 3991 4778 6230 8047 9412

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 779409
2nd Prize Rs.7000/- 48304
3rd Prize Rs.3500/-
07014 42612 43161 46598 49557
61528 64299 66679 77444 95285
4th Prize Rs.200/-
0793 1604 2203 2956 3157 5452 5610
6520 6979 7094
5th Prize Rs.100/-
3155 4031 4630 5112 5133 8347 8568
8640 8668 9270
6th Prize Rs.50/-
0067 1555 3009 4003 4976 6895 8755
0181 1740 3058 4105 5175 7079 8935
0193 1760 3063 4118 5295 7183 9033
0267 1903 3093 4277 5325 7201 9435
0328 2004 3313 4284 5327 7397 9611
0350 2337 3518 4302 5357 7589 9650
0362 2628 3554 4316 5805 7846 9701
0655 2675 3584 4321 6035 7886 9799
0862 2693 3685 4379 6083 8127 9852
1068 2718 3767 4708 6111 8199 9907
1098 2768 3828 4766 6127 8253
1110 2785 3855 4788 6482 8273
1313 2869 3919 4849 6493 8551
1394 2889 3920 4866 6571 8694
1512 3002 3943 4923 6699 8697

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 376817
2nd Prize Rs.7000/- 55625
3rd Prize Rs.3500/-
10122 35857 51583 57318 62495
64202 68976 71897 75834 90593
4th Prize Rs.200/-
2318 4611 5064 5171 6032 6573 8543
9511 9573 9596
5th Prize Rs.100/-
0630 0974 4880 4911 5751 6307 6687
7236 8923 9288
6th Prize Rs.50/-
0022 1672 2823 4294 5923 7204 9101
0087 1774 2875 4361 5943 7544 9325
0244 1877 3138 4484 5999 7790 9327
0339 1905 3278 4644 6037 7868 9378
0380 2028 3395 4764 6192 8243 9492
0407 2139 3461 4788 6251 8257 9612
0694 2292 3560 5038 6609 8264 9639
0778 2327 3734 5045 6717 8507 9689
0819 2330 3907 5397 6735 8524 9798
0838 2374 4046 5404 6835 8555 9902
1139 2512 4096 5532 6847 8645
1348 2563 4127 5628 6925 8754
1423 2595 4172 5721 6958 8867
1434 2616 4198 5757 6971 8896
1652 2680 4230 5812 7022 9067

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 417581
2nd Prize Rs.7000/- 84202
3rd Prize Rs.3500/-
02850 03963 14058 16409 36074
53956 60097 70246 73918 92088
4th Prize Rs.200/-
1274 1837 2423 4256 4422 6736 6854
7280 8451 9115
5th Prize Rs.100/-
1111 3642 4246 4787 4996 6531 7842
8581 9412 9857
6th Prize Rs.50/-
0049 2109 3695 4939 5961 7290 8974
0300 2365 3714 5024 5976 7433 9013
0301 2486 3874 5234 5986 7791 9105
0677 2508 4032 5236 5987 7838 9198
0835 2638 4035 5376 6119 8066 9233
0976 2776 4102 5439 6235 8169 9310
1153 2788 4127 5548 6290 8230 9465
1171 2966 4309 5611 6307 8259 9515
1208 2997 4424 5711 6441 8284 9833
1583 3143 4474 5738 6588 8301 9942
1753 3333 4622 5769 6655 8316
1848 3343 4823 5789 7067 8613
1976 3517 4851 5854 7119 8666
2010 3589 4880 5922 7130 8735
2071 3672 4900 5924 7230 8902

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 311431
2nd Prize Rs.7000/- 14282
3rd Prize Rs.3500/-
01689 15265 21995 48195 52388
59179 77401 80492 87331 97924
4th Prize Rs.200/-
2269 3080 3349 4848 6343 7131 7884
8317 8449 9986
5th Prize Rs.100/-
0500 1278 2332 4395 4765 5301 7296
8254 9642 9885
6th Prize Rs.50/-
0111 1328 2358 3824 5447 6982 8908
0123 1457 2461 3930 5508 7104 9028
0163 1495 2562 4147 5534 7196 9074
0243 1597 2629 4334 5544 7202 9277
0650 1643 2945 4339 5573 7313 9725
0717 1736 3022 4469 5628 7419 9755
0720 1804 3099 4522 5651 7540 9827
0791 1806 3139 4712 5743 7769 9859
0805 1840 3176 4916 5779 7864 9877
0860 1945 3318 4959 5857 8019 9956
0886 2091 3491 4969 6050 8035
1023 2135 3562 5057 6252 8106
1064 2169 3610 5113 6309 8558
1161 2181 3705 5312 6515 8560
1305 2200 3781 5423 6866 8862

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 396212
2nd Prize Rs.7000/- 23765
3rd Prize Rs.3500/-
26786 30907 57172 68643 77733
79637 82470 84391 85082 95358
4th Prize Rs.200/-
1338 2846 3290 3700 4926 6079 6785
7095 7109 9303
5th Prize Rs.100/-
0208 0699 2156 2287 2512 4801 5821
8512 8611 9759
6th Prize Rs.50/-
0006 2031 3548 5049 6272 7304 8795
0255 2051 3655 5076 6350 7355 8833
0294 2052 3689 5131 6361 7518 8953
0337 2165 3692 5143 6381 7555 9115
0445 2222 3890 5267 6481 7614 9240
0681 2425 4027 5341 6646 7840 9357
0705 2477 4109 5404 6724 7851 9601
0820 2491 4240 5716 6749 7901 9696
1032 2554 4326 5723 6792 7961 9858
1360 2711 4382 5872 6870 8306 9949
1450 2742 4462 5943 7057 8402
1472 2896 4557 6126 7177 8407
1574 3087 4586 6145 7210 8539
1651 3110 4708 6203 7231 8659
1767 3157 5038 6265 7248 8758

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 724106
2nd Prize Rs.7000/- 35713
3rd Prize Rs.3500/-
06464 14191 20115 20214 37790
44399 49348 58451 60988 62878
4th Prize Rs.200/-
0764 0865 1256 1804 1831 3242 5421
6368 7890 9133
5th Prize Rs.100/-
0595 1002 1771 2313 3230 3795 4334
6980 7779 9010
6th Prize Rs.50/-
0193 2105 3182 4658 6089 6935 9008
0252 2191 3475 4734 6227 7066 9236
0416 2260 3522 4824 6236 7175 9281
0419 2284 3533 4826 6283 7363 9290
0523 2381 3564 4893 6289 7496 9316
0540 2451 3673 4900 6466 7562 9389
0566 2493 3880 5116 6486 7684 9536
0584 2511 3979 5159 6566 7846 9581
0872 2626 4095 5272 6592 7923 9917
1109 2787 4157 5415 6673 8139 9996
1192 2857 4195 5534 6709 8219
1245 2863 4208 5619 6765 8377
1444 2930 4325 5652 6824 8625
2008 3053 4375 5685 6834 8793
2087 3105 4411 5710 6858 8849

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 738438
2nd Prize Rs.7000/- 67509
3rd Prize Rs.3500/-
04431 18252 28978 32554 41145
49174 88799 90252 90644 95100
4th Prize Rs.200/-
2260 3316 3363 4342 6364 6744 7697
7922 8728 8912
5th Prize Rs.100/-
0845 4116 5027 5987 6058 7382 7443
7863 7930 9367
6th Prize Rs.50/-
0029 1368 3030 4326 6401 7528 9190
0045 1397 3082 4425 6404 7568 9391
0343 1469 3119 4514 6435 7856 9431
0530 1521 3359 4520 6556 7881 9446
0544 1576 3435 4757 6688 7889 9503
0604 1598 3469 4862 6725 7993 9622
0621 1627 3475 5008 6909 8290 9749
0702 1630 3516 5251 6969 8388 9859
0729 1708 3688 5253 7069 8401 9923
0857 2416 3778 5390 7074 8547 9955
0981 2443 3800 5863 7087 8590
1035 2511 3899 5934 7281 8630
1269 2595 4134 5941 7293 9007
1315 2820 4139 5967 7363 9033
1323 2859 4213 6282 7373 9053

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:30/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 475101
2nd Prize Rs.7000/- 86222
3rd Prize Rs.3500/-
18927 29114 31248 42517 53701
64318 64407 75641 86817 97313
4th Prize Rs.200/-
0690 1323 2386 2737 3181 3364 4621
5976 7073 8648
5th Prize Rs.100/-
0164 3267 3283 3527 6173 6644 7054
9688 9818 9892
6th Prize Rs.50/-
0051 1761 3386 5574 6754 7752 8948
0150 1898 3400 5876 6825 7753 9223
0356 1952 3617 5956 6837 7809 9370
0748 2000 4021 6134 6916 7842 9482
0759 2191 4309 6187 6922 8173 9624
0784 2342 4374 6243 7065 8384 9631
0830 2384 4711 6296 7080 8412 9634
1213 2696 4740 6324 7099 8441 9788
1215 2820 4955 6390 7213 8464 9799
1221 2950 5085 6400 7232 8507 9983
1246 3091 5208 6420 7409 8535
1428 3202 5219 6493 7432 8685
1454 3231 5238 6603 7457 8789
1472 3278 5284 6616 7563 8922
1504 3291 5326 6725 7640 8944

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 241765
2nd Prize Rs.7000/- 52991
3rd Prize Rs.3500/-
17615 28498 39104 39417 52352
74307 85331 85905 96180 96430
4th Prize Rs.200/-
0193 2721 3524 4249 5276 5556 7839
8217 9552 9787
5th Prize Rs.100/-
1298 2255 2466 2983 4549 6708 8423
8843 9532 9706
6th Prize Rs.50/-
0128 2010 3582 4764 6104 7359 9071
0178 2056 3594 4773 6170 7476 9368
0225 2194 3693 4826 6240 7556 9456
0284 2397 3698 4911 6338 7561 9492
0300 2622 3800 5001 6483 7604 9629
0328 2632 3835 5059 6500 7633 9645
0391 2747 3863 5270 6588 7804 9858
0573 2868 3893 5289 6658 7974 9954
0612 3122 3946 5335 6767 8464 9976
0854 3135 4297 5373 6866 8479 9981
0989 3190 4317 5452 6879 8728
1026 3264 4335 5466 7182 8837
1432 3308 4441 5487 7198 8889
1779 3372 4618 5764 7251 8992
1815 3580 4752 6025 7302 9031



బుధవారం ప్రమాణం చేసిన టిటిడి బోర్డు కొత్త సభ్యులు

# టిటిడి బోర్డు సభ్యులు ఆరుగురు ప్రమాణం

**తిరుమల,ఆగస్టు30ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షలమంది భక్తులు దేవదేవుని దర్శనానికి తిరుమలకు వస్తున్నారని, వారందరికీ మెరుగైన సేవలందించే భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతమని పలువురు ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన 53వ టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుల్లో బుధవారం ఉదయం శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్ధవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, కరికాల వలవన్ ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా దేవుని చెంత సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్, లోకనాథం, గోవిందరాజన్ శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు.

# భగవంతుని సేవకునిగా భక్తులకు సేవ చేస్తా

## టిటిడి బోర్డు కొత్త సభ్యుడు శిద్దా సుధీర్ కుమార్



బుధవారం టిటిడి బోర్డు కొత్త సభ్యుడిగా ప్రమాణం చేసిన శిద్దా సుధీర్ కుమార్. చిత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యులు

**తిరుమల,ఆగస్టు30ప్రభాతవార్తప్రతినిధి:** లక్షలాదిమంది భక్తులు గోవిందా అని విశ్వాసంతో కొలిచే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకుడిగా సేవచేసే భాగ్యం కలగడం అదృష్టమని, దేవుడిచ్చిన అవకాశాన్ని భక్తులకు సేవచేస్తూ సద్వినియోగంచేసుకుంటానని టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుడు శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్ తెలిపారు. టిటిడి53వ ధర్మకర్తలమండలి సభ్యుల్లో బుధవారం ఉదయం శిద్దా వీరవెంకట సుధీర్ కుమార్ దేవుని చెంత ప్రమాణస్వీకారం చేశారు. కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన ఆయన బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఈయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటం అందుకున్నారు.

# ఎస్ఐ ఉద్యోగాలకు అక్టోబర్ 14, 15న తుది పరీక్షలు

## ప్రకటించిన ఎపిఎస్ఎల్‌పి ఆర్బీ

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎస్ఐ ఉద్యోగాల తుది రాత పరీక్షల తేదీలను ఎపిఎస్ఎల్‌పిఆర్బీ ఖరారు చేసింది.ప్రస్తుతం ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి సంబంధించి పీఎంటీ/పీఈటీ పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్టోబరు 14,15 తేదిల్లో తుది పరీక్షలు నిర్వహించాలని ఎపి పోలీసు నియామక మండలి (ఎపిఎస్ ఎల్‌పిఆర్బీ) నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించి ఎపిఎస్ఎల్‌పిఆర్బీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షలు విజయవాడ, ఏలూరు, గుంటూరు, కర్నూలులో నిర్వహించనున్నటు ఏపీఎస్ఎల్‌పీఆర్బీ చైర్మన్ అతుల్ సింగ్ వెల్లడించారు.పీఎంటీ/పీఈటీ ఫలితాలు వెల్లడించిన తరువాటత తుది రాత పరీక్ష హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.ఎస్ఐ తుది రాత పరీక్షల్లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లు,డిస్క్రిప్టిట్ విధానంలోను, మరో రెండు పేపర్లు అబ్జెక్టివ్ రూపంలో ఉంటాయి, అక్టోబరు14న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు పేపర్ -1,, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు,ఈ రెండు పేపర్లు డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటాయి.అక్టోబరు 15న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరక పేపర్-3, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-4 పరీక్షలు నిర్వహిస్తారు.,ఈ రెండు పేపర్లు అబెజ్టివ్ విధానంలో ఉంటాయి.
రాష్ట్రంలో మొత్తం 411 ఉద్యోగాలకు గాను ఫిబ్రవరి 19న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. అందులో 57,923 మంది అర్హత సాధించారు. వీరిలో 56,130 మంది అభ్యర్దులు స్టేజ్-2 ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించారు.ఆగస్టు 25 నుంచి విశాఖ, ఏలూరు,గుంటూరు, కర్నూలు నాలుగు కేంద్రాల్లో దేహదారుడ్య(పీఎంటీ/పీఈటీ) పరీక్షలు జరుగుతున్నాయి.

Ref. B1/188/2023. Dt.. 29.08.2013

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం – సి**

**ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు**

(10ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద) (6/12 నియమం చూడండి)

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా**

క్రింది చూపిన విధముగా ప్రజాప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురవుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామంలోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏజెన్సీ గంగవరం మండలం, జియ్యంపాలెం గ్రామము నందు ఎ.4.44 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏజెన్సీ గంగవరం — **షెడ్యూలు:** — గ్రామం: జియ్యంపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నెం. / స.డి.నెం. | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ.సెంట్లు | భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | పట్టాదారుని పేరు | సరిహద్దులు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు / కట్టడములు వగైరా వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 7/2 | జి. పుంజ | 4.44 | 4.44 | కారం బాబూరావు దొర (తండ్రి) బాపన్న దొర | స.నెం 7/1, 7/3 | స.నెం 6 | స.నెం 10 | స.నెం 8 | - లేవు - |
| | మొత్తం: | | | 4.44 | | | | | | |

పనిగంటల సమయంలో 15 ఏదేని పనిరోజున పనిగంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి పట్టాలను తీసుకోవడానికి, భూమి క్రిందపొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారియొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తిఉన్న / ప్రభావిత వ్యక్తులందరి క్లయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులులోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- ఎస్. సరళవందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# సామాజిక సంక్షోభం విముక్తి పాలసీలు రావాలి

## రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డా॥పి.సాయినాథ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు30, ప్రభాతవార్త:** భారతదేశంలో ఎన్నో సంక్షోభాలను చూశామని ప్రస్తుతం ఉన్న సామాజిక సంక్షోభం నుంచి విముక్తి పాలసీలు రావాలని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ పాలగుమ్మి సాయినాథ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం ఆయన రచించిన ఆఖరి యోధులు (స్వాతంత్ర్య పోరాట పదాతి సైనికులు) అనే పుస్తకాన్ని యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఫ్యాకల్టీతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో సాయినాథ్ మాట్లాడారు. 75ఏళ్ళ స్వతంత్ర్య భారత్ నేడు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటుందన్నారు. అయితే ఈ అమృత్ మహోత్సవ్‌లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశ సేవలో ఉన్న వారు, ప్రస్తుతం జీవించి ఉన్న వారికి గుర్తింపు దక్కకపోవడం బాధాకరమన్నారు. వారి గురించి ఒక్క ఫోటోగానీ, వ్యాసంగానీ అమృత్ మహోత్సవ్ వెబ్‌లో లేకపోవడం విచారకరమన్నారు. ఆక్రమంలోనే ఆఖరి యోధులు పేరుతో లివింగ్ ఫ్రీడమ్ ఫైటర్స్ గురించి పుస్తకం రచించినట్లు పేర్కొన్నారు.
ఈ పుస్తకంలో దేశానికి సేవచేసిన రైతులు, కూలీలు, వంటమనుషులు, కార్పెంటర్స్, మహిళల పాత్రలను పొందుపర్చామ న్నారు. రైతుల సమస్యల మీద, వారి సంక్షేమం కోసం అధ్యన కమిటీని వేసి దేశానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. సాంకేతిక ప్రగతితో పాటు ప్రజల సమ్మిళిత, సంతులిత అభివృద్ధి మాత్రమే నిజమైన మానవ వికాసానికి ప్రతీక అన్నారు.
ప్రపంచ దేశాల చారిత్రక సత్యాలను భావితరాలకు తెలియచేయాల్సి ఆవశ్యకత ఉందన్నారు. సైద్ధాంతిక ఆరోపణలు, నూతన ప్రతిపాదనలు లేకుండా ఉన్నది ఉన్నట్లుగా భావితరాలకుచూపాలని సూచించారు. మీడియారంగం గ్రామీణ సమస్యల పరిష్కారంపై, రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తే అనుకున్న లక్ష్యాలు సాధించి సమాజ సంక్షోభం నుంచి విముక్తి కలిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎందుకంటే 2010లో వచ్చిన వ్యవసాయ సంక్షోభం నేడు రూపాంతరం చెందిందని వివరించారు. వ్యవసాయ రంగంలో వినూత్నసంస్కరణలు తీసుకొచ్చిన స్వామినాథన్ కమిటీ నివేధికలనుఅప్పటి యూపిఎ, నేటి ఎన్‌డిఏలు భూస్థాపితం చేశాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు 90శాతం కార్పోరేట్ కబంద హస్తాల్లో ఉన్నాయని వాపోయారు. దీంతో వ్యవసాయం చేసే రైతులు పెట్టుబడితోనే సగం అప్పులపాలైతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్‌చైర్మన్ ఎంవివైఎస్.నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం సంక్షోభంలో లేదని, రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నారన్నారు.
వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గ్రామీణ విశ్వవిద్యాలయం నుంచి గ్లోబల్ యూని వర్సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనలో వర్సిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడి విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.



రామన్ మెగసెసే అవార్డీ డా॥పాలగుమ్మి సాయినాథ్ నుంచి పుస్తకాన్ని అందుకుంటున్న హిస్టరీ ఫ్యాకల్టీ డా॥ముక్కంటి

# వెంకన్నకు మొక్కులు తీర్చుకున్నాం

## దేవుని సేవలో నటుడు బ్రహ్మానందం

**తిరుమల, ఆగస్టు30 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని ఆశీస్సులతో తన కుమారుడి పెళ్లి బాగా జరిగిందని, స్వామివారికి మొక్కులుతీర్చుకునేందుకు కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చామని సినీనటుడు బ్రహ్మానందం తెలిపారు. బ్రహ్మానందం కుటుంబంతో కలసి బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో ఆనందనిలయంలోని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన బ్రహ్మానందంను చూడటానికి భక్తులు ఆసక్తికనబరిచారు.





## భక్తులకు సంతృప్తికరంగా

# మూలవిరాట్టు దర్శనం

## అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు: ఛైర్మన్ భూమన

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 18వ తేదీ నుండి 26వరకు, తిరిగి అక్టోబర్ 15నుండి 23వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు దేవుని వాహనసేవలు, మూలవిరాట్టు దర్శనం కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సులేఖలు స్వీకరించబోమన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయనున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారని భూమన తెలిపారు. ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలకు సంబంధించి బుక్‌లెట్లను బుధవారం మధ్యాహ్నం తిరుమలలో వెంకన్న ఆలయం ముందు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒవీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 18వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహన సేవ జరుగుతుందని, అదేరోజు సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఛైర్మన్ వెల్లడించారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా సెప్టెంబర్ 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం ధ్వజావరోహణం నిర్వహిస్తామన్నారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి వాహనసేవలను దర్శించాలని ఆయన కోరారు.

# ఆపరేషన్ 'ఎలుగుబంటి' విఫలమేనా!?

## పట్టుబడుతుందా? దారితప్పిందా?

**తిరుమల,ఆగస్టు 30ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వాడా గోవిందా... వేంకటరమణా గోవింద అంటూ భక్తితో దేవునిపై విశ్వాసంతో కాలినడకన తిరుమలకు చేరుకునే భక్తులకు రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవ స్థానం అధికారులు చర్యలు తీసు కుంటున్నారు. ఇటీవల కాలినడక మార్గాల్లో చిరుతపులులు, ఎలుగు బంట్లు సంచారంతో భక్తులు బెంబేలెత్తిపోయారు. అంతేగాక ఏకంగా చిరుత నాలుగేళ్ల కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం, ఆరేళ్ళ లక్షిత బాలికపై దాడిచేసి దారుణంగా చంపిన ఘటన విదితమే. ఈ ఘటనలతో అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూ భక్తులను భయపెడుతున్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు పట్టివేతకు టిటిడి ,పోలీసు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చిరుత,బంటి చేపట్టారు. 300కుపైగా ట్రాఫ్ సిసికెమెరాలు, 15వరకు బోన్లు ఏర్పాటుచేసి కదలికలు గమనించారు. వరుసగా చిరుతపులులు నాలుగు వరకు బంధీ అయ్యాయి. దీంతో నడకమార్గంలో చిరుతల భయం లేదనే విషయాన్ని అటవీ శాఖ వెల్లడించింది. అయితే ఇప్పటికే ఎలుగుబంటి సంచారంపై సమాచారం ఉన్నా దాన్ని పట్టుకునేందుకు అటవీశాఖ ప్రత్యేక బోన్లు ఏర్పాటుచేసింది. కానీ ఎలుగుబంటి బోను వరకు రావడం, తప్పించుకుందని అటవీవర్గాల సమాచారం. మరీచిరుతలు బంధించిన అటవీశాఖ ఎలుగుబంటిని పట్టుకోవడంలో విఫలమయ్యారా?లేక ఎలుగుబంటి బోనుకు చిక్కడంలేదా అనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ బోనుల్లో బ్రెడ్‌ముక్కలు, వాటిపై తేనె,బెల్లం ఆహారంగా ఉంచు తున్నారు. బ్రెడ్.తేనె వాసనకు ఎలుగుబంట్లు ఎక్కడ వున్నా బోనుకు చిక్కుతాయని అటవీవర్గాలు భావిస్తున్నారు.



# రేపు డయల్ యువర్ టిటిడి ఇఒ

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన యాత్రికులు తమకు ఎదురైన ఇబ్బందులు, ఏదేని సమస్యలపై నేరుగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం సెప్టెంబర్ 1వతేదీ శుక్రవారం ఉదయం 9గంటలకు ప్రారంభమువుతుంది. భక్తులు తమ సమస్యలు, సూచనలు,సలహాలను 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి నేరుగా ఇఒతో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-09-23): అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL4951712. అమలాపురం; P5T2GOL4888877, 4888792, 4957987, 4992482, 4994651, 5005248, 5023311, 5034824, 5061349. అనంత్‌పూర్; P567GOL4987640, 4992886. చీరాల; P6R9GOL4936800, 4947769, 4985884, 4985736, 5007619. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4923957, 4953013, 4952924, 4952756, 4960939, 5034495, 5049925, 5050090, 5049373, 5049597, 5058877. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4888993, 4887654, 4950244. ఏలూరు; P566GOL4895159, 4976243, 5007225. గుడివాడ; P563GOL4952382, 4959038, 4958869, 4984521, 5023243, 5043012. (14-09-23): గుంటూర్; P443GOL4893767. జంగారెడ్డిగూడెం; PU29GOL4883375, 4894700, 4948112, 4959801, 4965944, 5006450, 5025393, 5031200, 5031444, 5063375. కాకినాడ; P469GOL4959830, 5064171, 5064859, 5064604. కంచర పాలెం జీఎల్; PI54GOL4883819, 4905972, 4984915, 4993816, 5008848, 5009006, 5032933. కొత్తపేట గుంటూర్; P73FGOL5063025. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL4952728, 4952490, 4957806, 4995469, 4995592, 4995918, 5044597, 5044425, 5044475, 5044550, 5044318, 5044138, 5044274, 5061581. మదనపల్లె; P6Q8GOL4911261. (15-09-23): కాసీబుగ్గ; P6X9GOL5013603, 5052097. మధురవాడ జీఎల్; PI93GOL4968967, 4969049, 4969121, 4968833, 4969321, 5013478. మార్కాపూర్; PW03GOL5035395, 5062814, 5062204, 5062429. ముర్రిపాలెం జీఎల్; PI94GOL4919241, 4982989. నరసారావుపేట; P6W7GOL4920922, 4921048, 4975853, 4982934. నెల్లూర్; P468GOL4904083, 4984320, 4995780, 4995720, 5024254, 5024337, 5045277, 5041949, 5040523. నెల్లూరు జీఎల్; P19IGOL4889652, 4918960, 4919186, 5028264, 5027848, 5028024, 5028388. కొత్త గాజువాక జీఎల్; PI53GOL4906785, 5007803, 5007265, 5031453, 5043006. పాత గాజువాక జీఎల్; PB47GOL4919643, 4930520, 4960959, 4957527, 4957435, 4975292, 5003429, 5005700. ఒంగోలె; P564GOL4911090, 4939688, 4966394, 4966772, 4976798, 4976941, 4984692, 5017476. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL4986366, 4986611, 4986792, 4996346, 4996518, 5004337, 5017975, 5018077, 5017889, 5052548, 5052417, 5062790, 5065417. తాడిపత్రి; P6F5GOL5050554. తణుకు; P6I4GOL4930939, 5017401, 5017552. తెనాలి; P5L0GOL5065758. తిరుపతి; P442GOL5066809, 5064498. తిరుపతి బైరాగి పట్టెద జీఎల్; PMB8GOL4929373, 4937045, 4979265, 4979413, 4988075, 5032324, 5043806, 5062325, 5062086. తిరుపతి లీలామహల్ జీఎల్; PNB1GOL5007891. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2GOL4987158, 4996862, 5044851. విజయవాడ; P409GOL5053163. విజయవాడ అడిషనల్; PA76GOL4921517, 4929473, 4929575. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL4965693, 5063767, 5063724. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6GOL4883230, 4928149, 4953216, 4953644, 4952842, 4952555, 4959194, 4959098, 5035442, 5034646, 5064087, 5064226. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL4922881, 4922705, 4922363. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5GOL5064945. వైఝాగ్ P408GOL4913644, 4967786, 4977466, 4984224, 4984146, 4984046, 5014248, 5035954, 5048564. వైఝాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL4896055, 4896112, 4895894, 4936426, 4947011, 4970508, 4970401, 4970330, 4970135, 4986388, 4983315, 4983389, 4983993, 4984094, 4988114, 5006733, 5007880, 5007814, 5007608, 5022981, 5049280. విజయనగరం; P470GOL4884221, 4895691, 4912256, 4951310, 4948925, 4957168, 4986189, 4985937, 5005704, 5018797, 5014539, 5026764, 5043918, 5044081, 5049329, 5062315. (16-09-23): పెందుర్తి జీఎల్; PI92GOL4886561, 4896454, 4901784, 4913258, 4913382, 4921289, 4919634, 4931112, 4931554, 4935976, 4937146, 4936126, 4946791, 4956858, 4983086, 4991986, 5003488, 5025562, 5021919, 5022160, 5022975, 5031519, 5048863, 5061356. రైల్వే కోడూరు; PW04GOL4940342, 4939692, 4940260, 4939963, 4940153, 4940433, 4946844, 4952251, 5026851, 5048754, 5048729. రాజమండ్రి; P467GOL4906587, 4911360, 4976027, 4983722, 4983815, 4992938, 5004693, 5004578. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL4886569, 4910475, 5024526, 5034775, 5045172. రాయచోటి; P6Y3GOL4897491, 4903871, 4905163, 4911565, 4910371, 4949258, 4959489, 4969226, 4976172, 4992498, 5006754, 5023498, 5048881, 5048935, 5063137. శ్రీకాకుళం; P525GOL4930187, 4985640, 5007333, 5004681. శృంగవరపు కోట; P25WGOL4905380, 4905512, 4979629, 4986478, 5061058. సూళ్లూరుపేట; PT47GOL4948486, 4958727, 5030949, 5049413, 5050475, 5050558.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడవుతాడు.

- రవీంద్రనాథ్ ఠాగూర్

# పెచ్చుమీరుతున్న మృగాళ్ల అకృత్యాలు


మహిళలు నడిరేయి నిర్భయంగా తిరిగి రాగలిగినప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు పరిగణించాలని మహాత్ముడు పదే పదే వ్యాఖ్యానించేవారు. దానిని పరిగణనలోకి తీసుకుంటే పవిత్ర భారతావనికి ఇంకా స్వాతంత్ర్యం రానట్లేనని మనందరం భావించాలి. అఖండ భారతావనిలో కీచకపర్వానికి అంతులేకుండాపోతున్నది. అర్ధరాత్రేకాదు పట్టపగలు, సాయంత్రం ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడుపడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ అందులోనూ జనంమధ్యలో కూడా ఆడపిల్లలకు రక్షణ లేదనేది తెలియందికాదు. అలాని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కఠినంగా శిక్షస్తామని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఈ కీచకపర్వాలు ఆగడంలేదు. నిన్న హైదరాబాద్ నగరంలో ఓ మహిళ సామూహిక అత్యాచారానికి గురైన విషయం వెలుగు చూసింది. కూతురిపై అలిగి వెళ్లిన మహిళపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేయడంతోపాటు ముఖంపై బండరాయితో గుర్తుపట్టలేని విధంగా కొట్టి ప్రాణం తీశారు. ఇంట్లో నుంచి వెళ్లిన మూడు రోజుల తర్వాత నిర్మాణంలో ఉన్న ఒక భవనంలో ఆమెకుళ్లిన శవం గుర్తుపట్టలేని స్థితిలో కన్పించింది. ఓ చిన్న విషయంలో తల్లీకూతుర్ల మధ్య వివాదం రావడంతో తల్లి కోపంగా ఇంటినుంచి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో కూతురు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సమయంలో నిన్న మంగళవారం ఉదయం పోలీసులు మృతదేహాన్ని కనుగొన్నారు. గంజాయి మత్తుకు బానిసలైనవారేవరో ఈ దారుణానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. గతవారంలో జరిగిన మరొక సామూహిక అత్యాచారం కేసులో పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. హైదరాబాద్ లాల్‌బజార్‌కు చెందిన ఒక మైనర్ బాలికను తల్లిదండ్రులు చనిపోవడంతో ఆలనాపాలనా చూసేవారులేకపోవడంతో ఆ బాలికను, ఆమె ఇద్దరు సోదరులను వారం రోజుల కిందట మీర్‌పేట్ పరిధిలోని నందనవనంలో ఉన్నవారి సమీప బంధువుల ఇంటికి తీసుకొచ్చారు. బాలిక దిల్‌సుఖ్‌నగర్‌లో ఒక వస్త్రదుకాణంలో పనికి కుదిరింది. గంజాయికి అలవాటుపడిన నిందితుడు కోరిక తీర్చాలంటూ బాలికను వేధించేవాడు. ఆ బాలిక తీవ్రంగా మందలించడంతో కక్ష పెంచుకున్న ఆ కిరాతకుడు తన ఆరుగురు మిత్రులతో కలిసి ఈ నెల 21వ తేదీన పట్టపగలు బాలిక ఉంటున్న నివాసానికి చేరుకున్నారు. ఇంట్లో పెద్దలు ఎవరూ లేని సమయం చూసి నిందితులందరూ ఒక్కసారిగా కత్తులతో లోపలికి చొరబడ్డారు. బాలిక సోదరులను కత్తులతో భయపెట్టి బాలికను మరొక గదిలోకి తీసుకువెళ్లి ఒకరి తర్వాత ఒకరు అత్యంత కిరాతకంగా అత్యాచారం చేశారు. కొద్దిసేపటికి తేరుకున్న ఆ బాలిక సోదరుడికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి అందులో ఆరుగురిని అరెస్టుచేయగా మరొకరు పరారీలో ఉన్నాడు. దీనిపై రాష్ట్ర గవర్నర్ తీవ్రంగా స్పందించారు. నలభైఎనిమిది గంటల్లో ఈ సంఘటనపై నివేదిక అందించాలని ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపిని గవర్నర్ ఆదేశించారు. అంతకుముందు హైదరాబాద్‌లో ఒక బాలికపై ఆరుగురు కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఉదంతం తీవ్ర సంచలనం రేపింది. ఆ కేసు ఇంకాదర్యాప్తు దశలోనే ఉంది. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయ కేసు అనంతరం పటిష్టమైన చట్టం తీసుకురావడంతో ఈ నేరాలకు కొంతమేరకైనా ఫుల్‌స్టాప్ పడుతుందని ఆశించారు. ఆ తర్వాత ఒకటికాదు, రెండుకాదు వేల సంఖ్యలో ఇలాంటి నేరాలు జరుగుతున్నాయి. జాతీయ నేరవిభాగాల గణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత 2020లో ఇరవైఎనిమిదివేలకు పైగా కేసులు చోటు చేసుకున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో సామూహిక అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న ఈ అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో మరొకపక్క ఎంతో కృషి జరుగుతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు అనేక చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు చేపడుతున్నాయి. అయినా ఇప్పటికీ సమాజంలో లక్షలాది మంది మహిళలు, బాలికలు రకరకాల హింసలకు గురవుతున్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో షీటీమ్స్ లాంటివి పెట్టి కొన్ని ఫలితాలు సాధించినా తెలుగు రాష్ట్రాల్లో ఈ వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. అటుపెద్దలకు చెప్పుకోలేక, ఇటు ఆ వేధింపులు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ విషసంస్కృతి పెరుగుతుందనేందుకు ఈ సంఘటనలు అద్దంపడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందినా, విద్యావిధానంలో ఎన్నో మార్పులు వస్తున్నా, ఈ విషసంస్కృతికూడా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదక ద్రవ్యాలమత్తులో జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో ఇలాంటి నేరాలకు ఒడిగడుతున్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత అటు పాలకులపైనే కాదు సమాజంపై కూడా ఉంది. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపుచెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు. కానీ మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### ఎన్టీఆర్ స్మారక నాణెం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శతజయంతి సంవత్సరం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణెం విడుదల చేయడం తెలుగు వారందరికీ గర్వకారణం. ఎన్టీఆర్ తెలుగు చలనచిత్ర రంగంలో రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగువారి గుండెల్లో పూజ్యనీయులయ్యారు. ఆయన రాజకీయ పార్టీని స్థాపించి తక్కువ కాలంలోనే తిరుగులేని విజయం సాధించి ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. రాజకీయం అధికారం కోసం కాదు ప్రజాసేవకోసమే అంటూ పరితపించిన గొప్ప నాయకులు ఎన్టీఆర్. రూ.2 కిలో బియ్యం పేదలకు పక్కాఇళ్లు, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతులకు విద్యుత్ రాయితీ, మండలాల వ్యవస్థ తీసుకురావడం మొదలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశనం చేసి మహోన్నతులు ఎన్టీఆర్. ఆయన తెలుగుభాష ఉన్నతికి ఎనలేని సేవలందించారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

### ఏమిటా విమర్శలు?

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రికెసిఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేయడం తప్పన్నట్టుగా కాంగ్రెస్, బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. కెసిఆర్ పిరికివాడంటూ విమర్శిస్తున్నారు. బిజెపికి చెందిన నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్‌గాంధీ రెండు స్థానాల నుంచి పోటీ చేశారు. వీరికన్న ముందుఎన్టీఆర్ ఏకంగా మూడుస్థానాల నుంచి పోటీ చేశారు. ఇలా ఇంకా ఎంతో మంది నాయకులు రెండు లేదా అంతకన్న ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేశారు. అందుకు వారికేవో కారణాలు ఉండి ఉంటాయి. అలాగే కెసిఆర్‌కి కూడా ఓ కారణం ఉండి ఉంటుంది. సిట్టింగ్ స్థానంలో గెలవలేననే అనుమానంతో మరో చోటుకి పారిపోయాడని కెసిఆర్‌ను ప్రతిపక్షాలు విమర్శించడం అర్థరహితం.

-మిథునం, హైదరాబాద్

### విధుల నుంచి తొలగించాలి

ఓటర్ల జాబితా తనిఖీల్లో పలువురు వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువలను అధికారులు కాపాడాలి.

-కె.నారాయణస్వామి, నల్గొండ జిల్లా

### అతని కంటె ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు. ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయారు. చిరంజీవి తమ్ముడు పవన్ కళ్యాణ్ తన పార్టీజనసేనను అతికష్టం మీద ఒక చోట గెలిపించుకుని తాను పోటీ చేసిన రెండు చోట్లా అతి దారుణంగా ఓడిపోయారు. అయితే ఏంటి? 2024 ఎన్నికలలో తన తడాకా చూపిస్తానంటూ బయలుదేరుతున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నారు. జగన్‌ను ఎలాగైనా ఓడించడమే తన లక్ష్యమంటున్నారు పవన్ కళ్యాణ్, తాను అనుకున్నది సాధించగలిగితే పవర్ పొలిటిషియన్ అవుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### హాస్టళ్లలో కూలీలు

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసిసంక్షేమ హాస్టళ్లలో పని చేసే వంట మనిషి, వాచ్‌మెన్, స్వీపర్, ఉద్యోగుల నెలనెల జీతాలు తీసుకొని ఇంటి వద్ద ఉంటూ హాస్టళ్లలో వారికి బదులుగా మరొకరిని కూలీలను నియమించడం జరిగింది. వారికి వచ్చే నెలజీతం నుండి కూలీలకు నెలకు ఐదువేల రూపాయల వరకు ఇవ్వడం జరుగుతుంది. నెలకు ఒకసారి వచ్చి రిజిష్టర్‌లో సంతకాలుపెడుతున్నారు. అనారోగ్య సమస్యలు అనిచెప్పి పని చేయకుండా దర్జాగా తిరుగుతున్నారు. కనుక హాస్టళ్లలో ఉద్యోగులు తప్పకుండా ఉండి ఎవరి విధులు వారే నిర్వహించాలి. పనిచేయని ఉద్యోగులను డిస్‌మిస్‌చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో ఉద్యోగులు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదు. పనిచేయడం లేదు. ప్రభుత్వ ధనం వృథా చేస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

### మాతృభాషలకు ప్రోత్సాహం

సిబిఎస్ఈ అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రంనిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020 కూడా బలంగా చెబుతుంది.

-జి.అశోక్‌కుమార్, కరీంనగర్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యాచకరహిత భారత్ సాధ్యమా?

**ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనా స్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్ పబ్లిక్ ప్రదేశాల్లో రాసి పెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచకవృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి.**

నేదునూరి కనకయ్య

సమాజంలో ఆదుక్కోవడం (భిక్షాటన)సాంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో భిక్షాటన కొనసాగుతూనే ఉంది. ఆనాడు ధర్మం కోసం ప్రజారక్షణ కోసం ఉండేది. కానీ నేడు భిక్షమెత్తే విధానాలు మారిపోయాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు 'నోటుకు ఓటు' నినాదంతో భిక్షమెత్తుకోవడం కొత్త రూపురేఖలు మార్చుకుంది. హైదరాబాద్‌లో యాచక వృత్తి సర్వే 1956లో హైదరాబాద్ నగరాన్ని ఉమ్మడి ఎపి రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచకవృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచక రహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం భిక్షాటనపై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే జరిపింది. 1956లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో యాచకవృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక, సామాజిక, ఆర్థిక ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేతసర్వే చేసింది. 1956లో భిక్షాటన వృత్తిలో ఉన్నవారి సంఖ్య ఐదువేల మంది ఉండగా 2016 నాటికి ఇరవైఐదువేలకు పెరిగింది. గత60 యేళ్ల హైదరాబాద్ మహానగర మున్సిపాలిటీ పరిధిలో భిక్షగాళ్ల సంఖ్యలో పెరుగుదల 400శాతం ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృద్ధి రేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్‌లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం, వృద్ధాప్యం, పేదరికం, నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి పట్టణాలకు వలస వచ్చి వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థికఒత్తిడి, అప్పుల బాధలు తట్టుకోలేని వారు హైదరాబాద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని ఐఐఇ తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్‌హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్‌లో యాచక వృత్తిపై ఆధారపడిన వారు 10466 వరకు ఉన్నారు. వారి వార్షికాదాయం రూ.15కోట్ల వరకు ఉంటుందని వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం, నివాసం, తాగుడు, డ్రగ్స్, సినిమా మొదలైన వాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. భిక్షాటన వృత్తిలో ఉన్న 82 శాతం సమాజంలో బలహీన, వెనుకబడిన వర్గాల నుండి వచ్చినవారే అధిక సంఖ్యలో ఉన్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దేశం గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ దేశంలో భిక్షాటన ఒక వృత్తిగా కొనసాగుతుంది. భిక్షాటన నిషేధిత చట్టాలు కాగితాలకే పరిమితం కావడం వల్ల భిక్షాటన వృత్తి సామాజిక సమస్యగా పరిణమించింది. భిక్షాటన ఒక మాఫియాగా కొనసాగుతున్నట్లు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు రుజువు చేశాయి. దేశంలో భిక్షాటన పేరుమీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తుమందుఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని, వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేని వారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు. వర్ధమాన పేద దేశాలతోపాటు అభివృద్ధి చెందిన దేశాల్లో యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాలు ఉండి తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేనివారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959లో బాంబే భిక్షాటన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది. దేశంలో చట్టపరమైన నిషేధంఅమలు కాకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమవుతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కలప్రకారం నాలుగు లక్షల మందికిపైగా



యాచకులు ఉన్నారు. వీరిలో పురుషులు 2.21 లక్షలు మహిళలు, 1.91 లక్షలు ఉన్నారని తేలింది. పశ్చిమబెంగాల్‌లో 81వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలోఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసిపిల్లలను ఎత్తుకెళ్లి వారిని వికలాంగులనుచేసి దేవాలయాలు, మసీదులు చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. కొన్ని కేసులు కూడా నమోదైనాయి. పట్టణాల్లో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యథేచ్ఛగావిక్రయిస్తున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారంచేస్తున్నారు. యాచక మాఫియా నకిలీ ట్రాన్స్‌జండర్‌లతో హైదరాబాద్‌లోని ట్రాఫిక్ కూడళ్లలో భిక్షమెత్తించిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో ఉన్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో ఉన్న పురపాలక సంఘాలు భిక్షాటనలో ఉన్నవారికి నివాసం, ఉచిత వైద్యం, ఆహారం, ప్రాణరక్షణ మందులు, ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది. భిక్షగాళ్ల పునరావాస సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం స్మైల్ పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో 20వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు. హిజ్రాల పట్ల సమాజంలో ఉన్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రదమైన జీవితానికి భరోసా, భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాచక వృత్తి నిషేధిత చట్టాలు అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే కానీ ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత వైఖరి అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరేకార్యక్రమాల కొరకు నిధులను మళ్లించిన సంఘటనలు చోటుచేసుకోవడం శోచనీయం. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరులో భిక్షగాళ్ల ఎక్కువ ఉన్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న 101 మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగళూరులో 720 మంది భిక్షాటనలో ఉన్నట్లు లీగల్ సర్వీసెస్ ఆథారిటీ గుర్తించింది. భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు 1098 టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులో కూడా భిక్షాటనవృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. భిక్షాటన వృత్తి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలలో పేదరిక నిర్మూలన ఒకటి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలు చేసి హరిజన గిరిజన, మహిళా, మైనార్టీ వర్గాల సంక్షేమానికి పాటుపడాలి. మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం యాచకులకు వర్తింపచేసి వారికి ఉపాధిఅవకాశాలు కల్పించి పేదరికం నుండి వారికి విముక్తి కల్పించాలి. పట్టణాల్లో, మెట్రోనగరాల్లో యాచకవృత్తిలో ఉన్న వారిని గుర్తించి వారిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనలు దోహదపడే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలలో శిక్షణఇవ్వాలి. యాచకవృత్తిలో ఉన్నబాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాలలకు ఇంటర్మీడియేట్ వరకు విద్యాహక్కు ప్రకారం ఉచిత విద్య అందించాలి. యాచకుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి దోహదపడే వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టే వారికి వృత్తి విద్యను అందించి వారిలో ఉపాధి అవకాశాలు పెంపొందించాలి. ప్రభుత్వం, అధికారులు మున్సిపాలిటీ పరిధిలో నగరాలలో మెట్రో నగరాల్లో పోలీసు అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతానికి యాచకవృత్తి నిషేధం పునరావాసం కోసం ఒక నోడల్ అధికారిని నియమించి యాచకులు బెడదను అరికట్టాలి. యాచకులకు షెల్టర్లనెలకొల్పి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. మురికివాడల్లో నివసించే యాచకుల కొరకు ప్రభుత్వం ఉచిత నివాసం, వైద్యసౌకర్యం, రేషన్ సౌకర్యం కల్పించి వారికి నెలకు సరిపోయే ఆహార వస్తువులు బియ్యంపప్పు ధాన్యాలు సరఫరా చేయాలి. ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనస్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌పబ్లిక్ ప్రదేశాల్లో రాసి పెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచక వృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి. ●

# మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు!

కామిడి సతీష్‌రెడ్డి

ఎన్నికల సీజన్ వచ్చేసింది. ఆయాపార్టీల నాయకులు, యువత ఇప్పటికీ మద్యం జోష్‌లో ఊగుతూ ఉన్నారు. ఉమ్మడి వరంగల్‌జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ ఉన్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు, ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు, మద్యంమత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నారో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో రాత్రి పూట తాగి సీసాలు పగులగొట్టి, మలమూత్ర విసర్జన చేస్తూ అటు పాఠశాలల వాతావరణం కలుషితం చేస్తున్నారు. గది, కిటికీ అద్దాలు పగులగొట్టడం వస్తువులను దొంగలించడం కూడా చేస్తున్నారు. బాగా తాగి పరిమితి ఎక్కువై తూలుతున్నారు. వాకింగ్ ట్రాక్‌ల వద్ద, చెరువుల కట్టల మీద తాగడమే కాక సీసాలు పగులకొట్టి ఆ సీసా ముక్కలను చెరువులలో వేయడం, కట్టమీద వేదజల్లడం వల్ల వాకర్స్ ఇబ్బందిపడుతున్నారు. మద్యానికి బానిసైన కొంత మంది నిత్యం మద్యం దుకాణాల వద్ద కనిపిస్తు న్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూం అందుబాటులో ఉన్నా చాలావరకు వినియోగించుకోవడం లేదు. మందుకొను గోలు చేసి మద్యం దుకాణాల పక్కన, రహదారుల పక్కన తమకు అనువుగా ఉన్న స్థలాలను ఎంచుకొని ఆరుబయటేబాగా తాగేస్తున్నారు. పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం, మద్యంమత్తులో వాగ్వాదం పెరిగి ఒకరికొకరు గొడవపడడం, నానాహంగామా చేయడం సర్వసాధారణంగా మారింది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు, స్థానికంగా నివాసముండేవారు ఇబ్బందులుపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంత మంది దుకాణాల వద్ద అంతర్గత రహదారుల పక్కన చెట్ల కొమ్మలు, పొదల మధ్య, కెనాల్ ప్రాంతాల్లో కాస్త స్థలంచూసుకొని మద్యం తాగుతున్నారు. అధికారుల తనిఖీలు అంతగా కనిపించకపోవడంతో ఈ తతంగం యథేచ్ఛగా సాగిపోతోంది. అడిగేవారు లేకపోవడంతో మందుబాబులు మరింతగా రెచ్చిపోతున్నారు. పలుచోట్ల వెంచర్లుగా మారిన ప్రాంతాలు చదునుగా ఉండడంతో సాయంత్రమైందంటే అక్కడకు చేరి తాగుతున్నారు. ఆ మత్తులో కొంతమంది సరిగా నడవలేక ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. అదే సమయంలో తమ వాళ్లు ఎక్కడున్నారో, ఎప్పుడొస్తారో తెలియక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. పోలీసు అధికారుల తనిఖీలులేకపోవడం, పెట్రోలింగ్ వాహనాలు మద్యంషాపుల ముందు హారన్ కొట్టకుండా వెళ్లడం, సంబంధిత అధికారులకు నెలనెలవారిమామూళ్లు ముట్టడం వల్ల వారు దరిదాపుల్లోకి రావడం లేదనే ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలోని మద్యంషాపుల వద్ద ఉంది. అధికారులు స్పందించి మద్యంషాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. ●

# సమస్యల పరిష్కారంలో కాలయాపనేల?

మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తుండే వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిలా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వాల పనితీరుకు అద్దంపట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాబోయే నాలుగు నెలల్లో మన రాష్ట్ర ప్రభుత్వ గడువు, 10 నెలల్లో కేంద్ర ప్రభుత్వ గడువు తీరిపోయి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ అపరిష్కృత సమస్యల సాధనకు ఇదే చివరి సమయమని ఉద్యోగులు భావిస్తున్నారు. ఈ తరుణంలోనేఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన బాట పడుతున్నారు. ఆ మేరకు ఉమ్మడి ఐక్య ఉద్యమ కార్యక్రమాన్ని తీసుకొని దశలవారీగా ముందుకు వెళుతున్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్య, ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ యుఎస్‌పిసి పోరాట కార్యక్రమాలు చేస్తున్నది. సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు మాత్రం పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వాల పన్నులు, సెస్సుల బాదుడుకు తోడుగా పెండింగ్‌లో ఉన్న ఏ ఒక్క సమస్య కూడా నేటికీ పరిష్కారం కాకపోగా, ఒకటో తారీఖునే వచ్చే వేతనాలు నెల చివరి వరకు రాకపోవడంతో అది ఒక డిమాండ్‌గా చేయాల్సిన దుర్భర పరిస్థితులు దాపురించాయని ఆందోళన చెందుతున్నారు. ప్రతినెల మొదటి తేదీన వేతనాలు పడేలా ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న హక్కు గత కొన్నేళ్లుగా ఏనాడు, ఏ నెలలో పొందిన దాఖలాలు లేవు. ఉద్యోగులకు వేతనాలే ప్రధాన ఆదాయ వనరు. కావున ఆ పూచీకత్తుతో ఇంటికో, వాహనానికో, వ్యక్తిగత రుణమో, పిల్లల చదువుల కోసమో చేసిన అప్పుల, ఇఎమ్‌ఐలు చెల్లించకపోవడంతో బ్యాంకులో సిబిల్ స్కోర్ పడిపోతుంది. బయట అప్పు అడగలేక ఆత్మన్యూనతతో ఉద్యోగ, ఉపాధ్యాయులు కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా! తెలంగాణ ధనిక రాష్ట్రమని, మిగులు బడ్జెట్, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ ప్రచార గొప్పలే కానీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. ఇది వాస్తవం కాదా! ట్రెజరీల్లో ఆమోదం పొందిన వివిధ రకాల బిల్లులు నెలల తరబడి పెండింగులో ఉన్నాయి. అంతేకాదు ఉద్యోగుల జీవితకాలం పొదుపు చేసుకున్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ క్లైములు, పెన్షనర్ బెనిఫిట్స్, పిఆర్సీ బకాయిలు తదితర బిల్లులు రావడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి పిఆర్‌సి గడువు 30 జూన్ 2023తో ముగిసినా, పూర్తి స్థాయిలో ఆ ఒప్పందాలు అమలు జరగలేదు. గత పిఆర్సీలోనే 22 నెలల ఆర్థిక ప్రయోజనాలు నష్టపోయిన తీరు, మిగిలిన బకాయిలు రాని అనుభవంతోనైనా వెంటనే మధ్యంతర భృతి సాధించుకోవడంతోపాటు పీఆర్సీ కమిటీ వేసేలా ఒత్తిడి తేవాల్సి ఉంది. అధికారంలో ఎవరు ఉన్నా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిస్తున్న తీరు ఈ మధ్య ఎక్కువ అవుతుందని సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన



చెందుతూ, ఉద్యోగ సంఘాల నాయకులపై గుర్రుగా ఉన్నారు. గత కాలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల నిస్వార్థ సేవ, పోరాటాలు, త్యాగాల వల్ల సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా సంఘాల నాయకులు ఉదాసీన వైఖరి మూలంగా కోల్పోవలసి వస్తుందంటూ ఆవేదన చెందుతున్నారు. సంఘ నాయకులుగా, ఎమ్మెల్సీలుగా బాధ్యతల్లో ఉన్నవారు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన వాళ్లు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పణంగా పెట్టడం చూస్తుంటే బాధగా ఉందని పెన్షనర్లు, అనుభవజ్ఞులు నిర్ఘాంతపోతున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పాలన కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలకు పాల్పడినప్పుడు ఉమ్మడి ఉద్యమం చేసి సమ్మెకు పిలుపు నిచ్చి న్యాయమైన హక్కులను సాధించుకున్నారు. సమస్యలను పరిష్కరించుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీకాలంలో వారు అదేవిధంగా వ్యవహరిస్తే అదే తీరుగా ఉమ్మడి ఐక్యకార్యాచరణతో హక్కులను సాధించుకున్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని, మరువలేనిదని నాడు పలికిన ఉద్యమ నాయకులే నేడు పాలకులైన వేళ కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను చూస్తుంటిమి కదా అని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఒక్కతాటిపైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణతో సాగాల్సిన సమయంలో మీనమేషాలు లెక్కిస్తూ ఉదాసీనంగా ఉన్నారు. ఒకవైపు ప్రజాసేవ పేరుతో ఐదేళ్లు పాలకులైన వారికి పెన్షన్లు, మరోవైపు 30 సంవత్సరాల పైబడి ఉద్యోగ సేవలు అందించిన వారికి నో పెన్షన్ ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వమంటే? రేపో మాపో పిఆర్సీ, ఐఆర్ ప్రకటన అనే లీకులు ఇస్తూ కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా? రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి. పిఆర్సీ కమిటీ వేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేయడంలో ద్వంద్వ నీతిని వీడాలి. ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి. గత ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి. బదలీలు, పదోన్నతులు, హెల్త్‌కార్డులు, ఇలా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న వేళ ఇన్నాళ్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన సేవల మూలంగా ప్రభుత్వాలని పేరు ప్రతిష్టలు, అవార్డులు వచ్చాయని మాటలు చెప్పడమే కాకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని సమస్యలు పరిష్కరించేలా వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి. అవి కార్యరూపం దాల్చాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రజల నుండి వేరు చేసేలా దేశంలోనే ఎక్కువగా జీతాలు ఇస్తున్నామనే ప్రచారం ప్రభుత్వాలకు ఏమాత్రం మంచిదికాదు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎమ్మెల్సీలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలి. పాలకులు బేషజాలకు పోకుండా వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ధర్నాలు, ర్యాలీలకు పోకుండా చర్చల ద్వారా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కనీస బాధ్యతను పాలకులకు మరువరాదు. ఫ్రెండ్లీ గవర్నమెంటే కదా మరి ఎందుకు ఇంకా ఆలస్యం. ●

## పిఎస్ఎల్వి సి-57 రాకెట్ ద్వారా
# ఆదిత్య ఎల్1 ఉపగ్రహం ప్రయోగం


షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్వి సి-57

నేడు శాస్త్రవేత్తల కీలక సమావేశాలు

శనివారం మధ్యాహ్నమే ప్రయోగం

సూర్య పరిశోధనల లక్ష్యంగా ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఒక వైపు చంద్రయాన్ ప్రయోగ విజయాన్ని ఆస్వాదిస్తూనే మరో వైపు ఆదిత్య ఎల్1 ప్రయోగానికి సిద్ధమైంది. సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 11.50 గంటలకు పిఎస్ఎల్వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను ప్రయోగిస్తున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 59వ ప్రయోగం. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ ఆదిత్య ఎల్1ను మోసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. 1500 కిలోల బరువు ఉన్న సూర్య పరిశోధనల కోసం ఇస్రో రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్ షీల్డ్ మధ్య అమర్చారు. ఉపగ్రహం బరువు కొంచెం ఎక్కువగా ఉన్న కారణంగా ఈ రాకెట్‌ను ఎక్స్ ఎల్ తరహాలో రూపొందించారు. సాధారణ పిఎస్ఎల్విలలాగే రాకెట్ క్రింది భాగంలో ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు ఉంటాయి. అయితే వీటి పొడవు కొంత ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ఎక్స్ఎల్ తరహాలో రూపొందించిన రాకెట్ పొడవు పెరుగుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికి పిఎస్ఎల్వి రాకెట్లలో రెండు తప్ప మిగతావన్నీ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యకు చేర్చి ఉన్నారు. ఈ సిరీస్‌లో ప్రతిష్టాత్మకమైన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే రాకెట్ 59వది. గురువారం ఎంఆర్ఆర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ప్రయోగ ఏర్పాట్లు పర్య వేక్షిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి ముందే షార్‌ను చేరుకొని ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని వీక్షించనున్నారు.


పిఎస్ఎల్వి సి-57 రాకెట్ శీర్షభాగంలో అమర్చిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం

# తమిళనాడుకోసం రోజుకు ఐదువేల క్యూసెక్కుల కావేరి జలాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** కావేరి జలవనరుల యాజమాన్య అథారిటీ కర్ణాటక రాష్ట్రప్రభుత్వానికి తాజా ఉత్తర్వులు జారీచేసింద.ఇ తమిళనాడులో ఉన్న పంటల సాగుకోసం తక్షణమే ఐదు వేల క్యూబిక్ అడుగుల జలాలను విడుదలచేయాలని ఆదేశించింది. అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న బిల్లిగుండులు రిజర్వాయరునుంచి వచ్చే 15 రోజులపాటు ఈనీటిని విడుదలచేయాలని సెప్టెంబరు 12వ తేదీవరకూ ఈ జలాలు తమిళనాడుకు ఎంతో అవసరమని తేల్చింది. న్యూఢిల్లీలో జరిగిన కావేరి జలవనరుల బోర్డు సమావేశం రెండు గంటలపాట ుసాగింది. తమిళనాడు మినహా ఈ సమావేశంలో జలవనరులశాఖ అదనపు కార్యదర్శి సందీప్‌సక్సేనా ఇతర రాష్ట్రాలప్రతినిధులు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. సుదీర్ఘ చర్చల తర్వాత తమిళనాడు తమకు 24 వేల క్యూసెక్కుల కావేరి జలాలు అవసరమిన కర్ణాటక కేవలం మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామంటున్నదని వాదనలు వినిపించిన సంగతి తెలిసిందేజ. దీనిపై తాజాగా జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో తమిళనాడుకు రోజుకు ఐదువేల క్యూసెక్కుల జలాలను విడుదలచేయాని ఉత్తర్వులు జారీచేసింది. వర్షపాతం తక్కువగా నమోదుకావడం, భారీ వర్షాలు కూడా లేకపోవడం, కర్ణాటకలో ఉన్న రిజర్వాయర్లలో ఉన్న నీటిని సరఫరా చేయాలని సూచించారు. కర్ణాటక పరిధిలో ఉన్న నాలుగు డ్యామ్‌లలో ఉన్న కావేరి జలాలు ఎంతమేర నీటిని సరఫరాచేయగలవనేఇ అందచనావేయనున్నట్లు తెలిపారు. అయితే జలవనరుల శాఖనిర్వహిస్తున్న డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తుందని చెప్పారు. కావేరి బోర్డు రోజుకు 7200 క్యూసెక్కులు విడబుదలచేయాలని తమిళనాడుకు వచ్చే పదిరోజులపాటు ఈనీరు ఎంతో అవసరమని సూచించింది. అయితే కర్ణాటక మాత్రం నీటిని విడుదలచేయకుండా తన రిజర్వాయర్లలోస్టోరేజిని పెంచుకుంది. సాగునీటికి జలాల వినియోగం వల్ల తమిళనాడు రిజర్వాయర్లలో జలాలు అడుగంటుతున్నాయి. కర్ణాటక తాము మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామని వాదిస్తే కావేరి బోర్డు ఈప్రతిపాదనను తిరస్కరించింది.


# సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో భారత సంతతి మాజీ మంత్రి



**సింగపూర్, ఆగస్టు 30:** భారతీయ సంతతికి చెందిన సింగపూర్ వాసి తార్మాన్ షణుక్మగరత్నం సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో ముందున్నారు.సెప్టెంబరు ఒకటవ తేదీ జరిగే ఎన్నికల్లో ఇద్దరు చైనా సంతతికి చెందిన వాణిజ్యవేత్తలతో పాటు ఇపుడు తమిళసంతతికి చెందిన ప్రముఖుడు కూడా సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో నిలిచారు. 66 ఏళ్ల తార్మన్‌తోపాటు 75 ఏళ్ల ఎన్జీ కాక్‌సాంగ్ , మరో 75 ఏళ్ల ప్రతినిధి తాన్‌కిన్ లియాన్‌లు పోటీలో ఉన్నారు. పభుత్వ అధీనంలోని ఇన్వెస్ట్‌మెంట్‌కంపెకనీ చీఫ్‌ఎన్జీ కాక్‌సాంగ్ పనిచేసారు. ముగ్గురు వ్యక్తులమధ్యనే ఈపోటీ ఉంటున్నది. వారి ఎన్నికల ధరావతులు సింగపూర్ డాలర్ల రూపంలో 40,500 చొప్పున డిపాజిట్‌చేసారు. ఈ ముగ్గురు కూడా డిపాజిట్లు కోల్పోని విధంగా అర్హత సాధించుకోగలుగుతారని అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుత అధికారంలోని పీపుల్స్ యాక్షన్‌పార్టీ ప్రభుత్వంలో తార్మన్ సీనియర్ మంత్రిగా కూడా పనిచేస్తున్నారు. అధ్యక్ష రేసులోకి వచ్చేందుకే తార్మన్ రాజకీయ,ప్రభుత్వ పదవులన్నింటికీ గత జులైలోనే రాజీనామా చేసారు. ఆ తర్వాతనే అధ్యక్షపదవికి పోటీకి వస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తు మొత్తం సవాళ్లతో కూడున్నదని ఈ పోటీలో తనకున్న అనుభవం, సామర్థ్యాలను అన్నింటినీజోడించి పనిచేస్తానని తార్మన్ చెప్పారు. జాతీయ,అంతర్జాతీయంగా కొన్ని దశాబ్దాల అనుభవం తనకు ఉన్నదని తార్మన్ చెప్పారు.

తనకు అవకాశం వస్తే సింగ పూర్‌ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలందిం చేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్థికవేత్తగాను, ప్రజాప్రతినిధిగాను, ఆర్థికరంగంలోని మానిటరీ అధికార సంస్థకు గాను ఆయన పనిచేసారు. 2001 రాజకీయాల్లోకి చేరేముందు కూడా ఆయన ఈ ప్రముఖసంస్థల్లో పనిచేసారు. డిప్యూటి ప్రధాన మంత్రిగా 2011 నుంచి 2019 వరకూ పనిచేసారు. అంతేకాకుండా విద్యాశాఖ, ఆర్థిక మంత్రిగా కూడా పనిచేసారు. ఎన్జీ తనను తాను అభ్యర్థిగా చైనా భాషలోను, మాలై, తమిళ భాషల్లో పరిచయం చేసుకున్నారు.సింగపూర్ అధ్యక్షపదవికి ప్రాధాన్యత ఎంతో ఉంది. రాజకీయేతర పదవి అయినప్పటికీ అధ్యక్షుడు కొన్ని కీలకవ్యవహారాల్లో ముఖ్యనిర్ణాయకవేత్తగా ఉంటారు. కీలక ప్రభుత్వ నియామకాల్లోను, జాతీయ ఆస్తుల పరిరక్షక ప్రతినిధిగాను వ్యవహరిస్తుంటారు.

# కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌కు ఊరట
## సస్పెన్షన్ ఎత్తివేయాలని సభాహక్కుల కమిటీ నివేదిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పార్లమెంటు హక్కుల కమిటీ లోక్‌సభా పక్ష కాంగ్రెస్ నేత ఎంపి ఆధిర్‌రంజన్‌చౌదరిపై విధించినసస్పెన్షన్‌ను ఎత్తివేయాలని తీర్మానించింది. లోక్‌సభలో కాంగ్రెస్ సభా పక్షనేతగా వ్యవహరిస్తున్న చౌదరిని వర్షాకాల సమావేశాల్లో స్పీకర్ సస్పెన్షన్ వేటువేసారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై ప్రవేశపెట్టిన అవిశ్వాన తీర్మానంపై జరిగిన చర్చలో ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని ఆయన్ను సస్పెండ్‌చేస్తూ ప్రకటించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈ తీర్మానంప్రవేశపెట్టారు. ఆధిర్‌రంజన్ చౌదరి సభా సాంప్రదాయాలను పటించలేదని, సభా హక్కులను ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదించారు. దీనిపై స్పీకర్ ఆధిర్‌పై సస్పెన్షన్‌వేటు వేస్తూనే సభా హక్కుల కమిటీకి నివేదించారు. కమిటీ నివేదిక అందేంతవరకూ ఆధిర్‌రంజన్‌పై సస్పెన్షన్ కొనసాగుతుందని లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. బిజెపి ఎంపి సునీల్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఉన్న సభా హక్కుల కమిటీ ఈమేరకు సస్పెన్షన్ ఎత్తివేయాలని తీర్మానించింది. కమిటీలోని ఇతర బిజెపి సభ్యులు కూడా తీర్మానాన్ని సమర్థించారు. ఆధిర్ రంజన్‌చౌదరి ప్యానెల్‌ముందు హాజరయి తన వివరణ ఇచ్చారు. తాను ఎవ్వరిని కించపరిచే ఉద్దేశ్యంతో ఆ వ్యాఖ్యలుచేయలేదన్నారు. మోడీజీ మణిపూర్ అంశంపై నీరవ్‌గా ఉన్నారని అన్నానే. నిరవ్ అంటే మౌనంగా ఉన్నారని అర్థమని, తన ఉద్దేశ్యం మోడీని కించపరచాలని కాదని ఆయనకు లేనిది ఆయన దర్బారీలకు తనను సస్పెండ్‌చేయాలని ఎంతో ఉత్సా హంగా ఉందని పేర్కొన్నారు. ఆధిర్‌రంజన్ సస్పెన్షన్ అప్రజాస్వామికమని పేర్కొంటూ కాంగ్రెస్ ఉభయసభల్లోనే కాకుండా బయట కూడా పెద్ద ఎత్తున నిరసన ప్రకటించింది.

## చైనా మ్యాప్ వివాదం..
# మోడీ చెప్పేవి అబద్ధాలని యేళ్లుగా చెప్తున్నా: రాహుల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా విడుదల చేసిన మ్యాప్‌పై ప్రధాని మోడీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. చైనా దురాక్రమణ విషయంలో మోడీ చెప్పే మాటలు అబద్ధమని పునరుద్ఘాటించారు. 'లడఖ్‌లో అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించలేదని ప్రధాని మోడీ చెబుతున్నారు. కానీ ఆ మాటలు అబద్ధమని నేను కొన్నేళ్లుగా మొత్తుకుంటున్నాను. చైనా దురాక్రమణ గురించి లఢఖ్ ప్రజలందరికీ తెలుసు. ఈ మ్యాప్ అంశం చాలా తీవ్రమైంది. వారు మన భూభాగాన్ని లాగేసుకున్నారు. ప్రధాని మోడీ దీనిపై ప్రకటన చేయాలి' అని రాహుల్ డిమాండ్ చేశారు. అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా రూపొందించిన మ్యాప్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇది సరిహద్దుల వివాదాలను మరింత రగల్చడమేనని అభిప్రాయపడింది. చైనా ఆధారాల్లేకుండా మ్యాప్‌నురూపొందించిందని స్పష్టంచేసింది. అసంబద్ధమైన వాదనల ద్వారా ఇతరుల భూభాగాలను తమవని చెప్పుకోజాలరు అని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. భారత్ కొన్నిరోజుల జి-20 శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో ఈ మ్యాప్‌ను విడుదల చేయడం విశేషం.

# ఒబిసిలకు గుజరాత్ స్థానిక సంస్థల్లో 27% రిజర్వేషన్



**అహ్మాదాబాద్, ఆగస్టు 30:** స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపరంగా ఒబిసి కులాలకు 27శాతం కేటాయిస్తున్నట్లు గుజరాత్‌ప్రభుత్వంప్రకటించింది. ఇతర వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన ఔత్సాహిక అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గుజరాత్ ప్రభుత్వంప్రకటించింది. పంచాయతీలు ఇతర సంస్థలు పేసా చట్టంపరిదిలోయధావిధిగా పదిశాతం రిజర్వేషన్లు అందుకుంటారు. గిరిజన జనాభా అధికంగా ఉన్న గ్రామీణప్రాంతాల్లో ఈ రిజర్వేషన్ అమలవుతుంది. గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేష్‌పటేల్ ప్రభుత్వ ప్రతినిధిగా రిజర్వేషన్ల వివరాలనుప్రకటించారు. 27శాతం ప్రకటించకముందు ఒబిసి కులాలకు పదిశాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలయ్యేది. ఒబిసి రిజర్వేషన్లప్రక్రియ ఖరారుచేసేందుకు అధికారికంగా ఎలాంటి కమిషన్ ఏర్పాటుకాకపోవడంతో ఒబిసిల్లో నిరసన ఆగ్రహం అసహనం పెరిగింది.

అలాగే ఝవేరి కమిషన్‌నివేదికను కూడా ప్రభుత్వం అమలుచేయలేదు. దీనివల్లనే వేలాదిగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలు గుజరాత్‌లో వాయిదాపడుతూ వచ్చాయి. ఈ రిజర్వేషన్లప్రకటనతో ఇపుడు ఎన్నికలకు మార్గం ఏర్పడుతోంది. రెండు జిల్లా పంచాయత్‌లు, 17 తాలూకా పంచాయత్‌లు 74 నగరపాలికలు, ఆరువేల గ్రామపంచాయతీల ఎన్నికలు ఇప్పటివరకూ పెండింగ్‌లోఉన్నాయని వాటన్నింటికీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం బుధవారం ఈ కీలక నిర్ణయానికి ఆమోదం తెలిపింది. ఈ రిజర్వేషన్ల అమలువల్ల ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అమలవుతున్న రిజర్వేషన్లకు ఎలాంటి విఘాతం కలుగదని అన్నారు. అలాగేఎస్సీ,ఎస్టీ జనాభా అత్యధికంగా ఉన్న గ్రామాల్లో అంటే వారి జనాభా 50శాతం కంటే ఎక్కువ ఉంటే ఒబిసిలకు ఎలాంటిరిజర్వేషన్ రాదు. ఇలాంటి జిల్లాలు తొమ్మిది ఉన్నాయి. 51 తాలూకాలు కూడా ఉన్నట్లు తేలింది.

# ఆరు నెలల్లోనే రెట్టింపయిన పర్యాటకుల సంఖ్య
## దేశ పర్యాటక స్థలాలపై విదేశీయులకు పెరుగుతున్న ఆసక్తి




**న్యూఢిల్లీ,ఆగస్టు 30:** విదేశీ పర్యాటకుల రాక భారత్‌కు ఈ ఏడాదిలో గణనీయంగాపెరిగింది. గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది 106శాతం వృద్ధి నమోదయినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్యకాలంలోనే ఈ విదేశీయుల రాక పెరిగినట్లు గుర్తించారు. పర్యాటకరంగం వృద్ధికోసం భారత్ శాయశక్తులా కృషిచేస్తోంది. దేశీయంగాను, విదేశీ పర్యాటకుల సంఖ్యను మరింతగా పెంచుకోవాలనిచూస్తోంది. కొవిడ 19 మహమ్మారి కాలంలో పర్యాటకరంగం కుదేలయిన సంగతి తెలిసిందే. ఈఆరునెలల కాలంలోనే భారత్‌కు 43.80లక్షలమంది పర్యాటకులు వచ్చారు. అదుఏ గత ఏడాది తొలి ఆరునెలల్లో 21.24 లక్షలమంది మాత్రమే రాగా ఈసంఖ్య ఈ ఏడాది రెట్టింపయింది. దేశీయ పర్యాటక రంగంలో 2021లో 677 మిలియన్లమంది ఉన్నారు. ఈసారి 1731 మిలియన్లమంది వచ్చినట్లు తేలింది. జమ్ముకాశ్మీర్‌పరంగా ఈ ఏడాది1.9 కోట్లమంది సందర్శకులుగా వచ్చారు. ఇక వారణాసిలోనికాశీవిశ్వనాథుని దేవాలయానికి భారీసంఖ్యలో వచ్చారు. మొదటిదశ కాశీ కారిడార్ పనులను ప్రారంభించారు. ఐదులక్షలచదరపు అడుగుల విస్తీర్ణంలో కారిడార్ తొలి విడత ప్రాజెక్టుపూర్తయింది. ఇప్పటివరకూ ఈఏడాది 2.29కోట్లమంది సందర్శకులు వచ్చినట్లు వెల్లడిఅయింది. అయితే కాశీవిశ్వనాథ్‌కారిడార్ నిర్మాణం ప్రారభించినతర్వాత ఇప్పటివరకూ 10కోట్లమంది భక్తులు వచ్చారని అందరూ విదేశీ పర్యాటకులే ఎక్కువమంది ఉన్నారని సిఇఒ సునీల్‌వర్మ తెలిపారు.

# ఎన్నికల హామీ 'గృహలక్ష్మి' అమలు.. కర్ణాటకలో 1.1 కోట్ల మందికి లబ్ధి



**మైసూరు, ఆగస్టు 30:** కర్ణాటకలో అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగానే ప్రతి కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళకు రూ.2వేల రూపాయలు నెలసరి సాయం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. గృహలక్ష్మి పథకం కింద ఈ నెలవారీ ఆర్థికసాయం పథకాన్ని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీలు పాల్గొని ప్రారంభించారు. ఈ పథకం వల్ల కర్ణాటకలోని 1.1 కోట్లమంది మహిళలకు లబ్ధిచేకూరుతుందని సిఎం సిద్ధరామయ్య ఈసందర్భంగాప్రకటించారు. ఈకార్యక్రమంలో ఢిల్లీ పెద్దలు, సిఎంతోపాటు డిప్యూటిసిఎం డికె శివకుమార్‌కూడా పాల్గొన్నారు. మైసూరులోని మహారాజా కళాశాల మైదానంలో వేలాదిమంది హాజరయిన ఈకార్యక్రమంలో గృహలక్ష్మిపథకంప్రారంభించారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ఐదు హామీల్లో ఇప్పటికే మూడు అమలుచేసామని, శక్తి, గృహజ్యోతి, అన్నభాగ్య పథకాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, గృహలక్ష్మిని నాగులోపథకం కింద అమలుచేస్తున్నట్లుసిఎం సిద్ధరామయ్య వెల్లడించారు. గృహలక్ష్మి పథకానికిగాను రాష్ట్రప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 17,500 కోట్లు కేటాయించింది. ఇక ఐదో హామీ గా యువనిధిని కూడాప్రకటిస్తామని, ఇందుకోసం ఈపథకంలో డిగ్రీ నిరుద్యోగులకు మూడువేలు, డిప్లొమా హోల్డర్లకు 1500 నెలసరి ఆర్థికసాయం అందిస్తామన్నారు. ఒక విద్యాసంవత్సరంలో పరీక్షలు పూర్తిచేసి ఉద్యోగం లభించని విద్యార్థులకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఆరునెలలు పూర్తి అయినా ఉపాధిలేని వారికే ఈపథకం అందుతుందని కర్ణాటక ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ స్కీం అమలుచేస్తే ఎన్నికల్లో ప్రకటించిన ఐదు హామీలను కర్ణాటక కాంగ్రెస్ నెరవేర్చినట్లవుతుంది.

# రష్యా నుంచి కాలు బయటపెట్టనున్న పుతిన్..
## అరెస్టు వారెంట్ తర్వాత తొలిసారి!



**మాస్కో, ఆగస్టు 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎట్టకేలకు విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ యేడాది అక్టోబరులో ఆయన చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. బీజింగ్‌లో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు ఆయన హాజరుకానున్నట్లు తెలిసింది. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై ఐసిసి అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేయనున్న తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. ఈ యేడాది అక్టోబరులో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పుతిన్‌ను ఆహ్వానించారు. ఇందుకు రష్యా అధ్యక్షుడు అంగీకరించినట్లు కూడా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇప్పటికే పుతిన్ చైనా పర్యటన కోసం క్రెమ్లిన్ షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. గత యేడాదికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులో నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లోని పిల్లలను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై ఈ యేడాది మార్చిలో అంత ర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేసింది. అంటే ఐసిసిలో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కన్పిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో అప్పటి నుంచి ఆయన రష్యా అంతర్జాతీయ సరిహద్దులు దాటలేదు. అరెస్టు ముప్పు నేపథ్యంలో ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరుకాలేదు. ఇక సెప్టెంబరులో భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే జి-20 దేశాధినేతల సమావేశానికి హాజరుకాబోనని ఇప్పటికే వెల్లడించారు. ఐసిసి నిబంధనలను భారత్ అమలు చేయాల్సిన అవసరం లేనప్పటికీ, పుతిన్ ఆ సదస్సుకు వచ్చేందుకు విముఖత చూపించారు. అలాంటిది ఇప్పుడు అక్టోబరులో చైనా వెళ్లేందుకు సిద్ధమవడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన నాటి నుంచి పుతిన్ అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియెట్ యూనియన్ దేశాలు, ఇరాన్ మినహా ఇప్పటి వరకు మరే దేశానికి ఆయన వెళ్లలేదు. ఇక కీవ్‌పై యుద్ధానికి కొద్ది రోజుల ముందు గతేడాది ఫిబ్రవరిలో పుతిన్ చైనాలో పర్యటించారు.

### ఫ్యాక్టరీ విషవాయువు పీల్చి ఐదుగురు మృతి

**మోరేనా(ఎంపి), ఆగస్టు 30:** మధ్యప్రదేశ్‌లోని మోరేనా జిల్లాలో విషవాయువు పీల్చడం వల్ల ఐదుగురు కార్మికులు చనిపోయారు. ఒకఫ్యాక్టరీలోని ట్యాంకునుంచి ఈ వాయువు వెలువడిందని, బుధవారం ఉదయం 11 గంటలకు ఈసంఘటన చోటుచేసుకన్నట్లు తేలింది. ఇద్దరు కార్మికులు ఈ ట్యాంకుపైకి ఎక్కి తనిఖీ చేసేందుకుప్రయత్నించారని, వారికి విషవాయువు సోకడం వల్ల మృతి చెందినట్లు మోరేనా ఎస్డీఎం భూపేంద్రసింగ్‌కు ష్వాహ్ తెలిపారు. అలాగే ఫ్యాక్టరీ లోనే ఉన్న మరో ముగ్గురు కార్మికులు కూడా ఈ విషవాయువు పీల్చడం వల్ల మృతిచెందారని తేలింది. వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించామని, అప్పటికే వారు చనిపోయినట్లు సివిల్‌స్జన్‌గజేంద్రసింగ్ తోమర్ చెప్పారని ఎస్డీఎం తెలిపారు. ఈసంఘటనకు సంబంధించి పూర్తి విచారణకు ఆదేశించామని, దర్యాప్తుకోసం కేసు నమోదుచేస్తున్నట్లు కూడా తెలిపారు.



# బైడెన్‌కు మతి భ్రమించింది.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు!

**వాషింగ్టన్, ఆగస్టు 30:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు పూర్తిగా మతి భ్రమించిందని ట్రంప్ విమర్శించారు. మీడియా కథనాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్‌కు మతి భ్రమించిందని, ఆయన చర్యల కారణంగా భవిష్యత్తులో మూడో ప్రపంచ యుద్ధం సంభవించినా ఆశ్చర్యం లేదంటూ వ్యాఖ్యానించారు. 'దేశానికి రక్షణ కవచంలా ఉండే సరిహద్దుల విషయంలో బైడెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల వద్ద ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం వల్ల దేశం ప్రమాదంలో పడే అవకాశాలున్నాయి. అంతేకాకుండా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డిఎజె), ఎఫ్‌బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) అంశంలోనూ, అదేవిధంగా ఆయుధాల సమీకరణలో బైడెన్ చర్యలు దేశ భవిష్యత్తుకు హాని కలిగిస్తాయి. బైడెన్ అనాలోచిత నిర్ణయాలు, చర్యలు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చు. ఆయన మానసిక పరిస్థితి ద్వారా విపత్తు సంభవించవచ్చు' అంటూ బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గత కొన్నాళ్లుగా ట్రంప్‌ను హ్యాష్ మనీ, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులు చుట్టుముట్టిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి 20 నిమిషాలు జైలు శిక్ష కూడా అనుభవించారు. పోలీసు రికార్డుల కోసం ఆయన ఫోటో కూడా తీశారు. అనంతరం పూచికత్తుపై విడుదలయ్యారు. అమెరికా చరిత్రలోనే మగ్‌షాట్ తీయించుకొన్న తొలి మాజీ అధ్యక్షుడిగా ఆయన నిలిచారు.

## శిక్ష నిలిపివేసినా ఇమ్రాన్‌కు దక్కని ఊరట..
# మరో కేసులో జైలుకే వచ్చి విచారించిన జడ్జి



**ఇస్లామాబాద్, ఆగస్టు 30:** తోషాఖానా అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను అక్కడి హైకోర్టు నిలిపివేసిన విషయం విదితమే. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని భావించినప్పటికీ మాజీ ప్రధానికి మాత్రం ఊరట లభించలేదు. అధికారిక రహస్యాలను బహిరంగ పరిచారన్న ఆరోపణలపై నమోదైన మరో కేసుకు సం బంధించి జైల్లోనే విచారణ జరిపిన ప్రత్యేక న్యాయమూర్తి ఇమ్రాన్‌కు సెప్టెం బరు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. దీంతో ఇమ్రాన్ జైలుకే పరిమి తమయ్యారు. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైల్లో ఉన్నారు. తోషాఖానా కేసులో హైకోర్టు శిక్షను నిలిపివేయడం మరో కేసులో ఆయన విచారణ ఎదుర్కోవాల్సి రావడంతో ఇమ్రాన్‌ను బయటకు తరలిస్తే భద్రతా సమస్యలు ఏర్పడతాయని అంతర్గత వ్యవహారాల శాఖ ఆం దోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సైఫర్ కేసుపై జైల్లోనే విచారణ జరపాలని పాక్ న్యాయశాఖ నిర్ణయించింది. దీంతో న్యాయమూర్తి అబ్దుల్ హసన్నత్ జుల్క ర్నియన్ అటక్ జైలుకే వచ్చి విచారణ జరిపారు. అనంతరం ఇమ్రాన్‌కు సెప్టెం బరు 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. మరోవైపు తోషాఖానా అవినీతి కేసులో ఆయనకు జిల్లాకోర్టు ఈ నెల 5న విధించిన మూడేళ్ల జైలు శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు సస్పెండ్ చేసింది. రూ.లక్ష పూచీకత్తుపై ఖాన్‌ను విడుదలచేయాలని ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ అధినేత కు ఉపశమనం దొరికిందని పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ భావిం చినప్పటికీ, వారి ఆశలు

# పుణేలో ఘోర అగ్నిప్రమాదం: నలుగురు కుటుంబసభ్యులు మృతి

**పుణె, ఆగస్టు 30:** ఎలక్ట్రిక్ హార్డ్‌వేర్ షాపులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ విషాద సంఘటన మహారాష్ట్రలోని పుణె జిల్లాలోని పింప్రి చించ్‌వాడ్ పట్టణంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పంప్రి చించ్వాడ్‌లోని చిఖ్లీ ప్రాంతంలోని పూర్ణా నగర్‌లోని పూజా హైట్స్ భవనంలో ఉన్న దుకాణంలో ఉదయం 5:30 గంటలకు ఈ సంఘటన జరిగింది. దీంతో భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న హార్డ్‌వేర్ షాప్ మెజ్జనైన్‌పై నిద్రిస్తున్న ఇద్దరు మైనర్లు సహా నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మంటలను ఆర్పి మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని చిమ్నారం చౌదరి (48), నమ్రతా చిమ్నారం చౌదరి (40), భవేష్ చౌదరి (15), సచిన్ చౌదరి (13)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా ఈ ప్రమాదం షార్ట్-సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

31 గురువారం, ఆగస్టు 2023






# అడిషనల్ డిజిపి కి సత్కారం.

**అమలాపురం,ఆగస్టు30,ప్రభాతవార్త.**

డా బాబూ జగజ్జీవన్ రామ్ ఉద్యోగుల సంఘ సభ్యులు ఢిల్లీ అడిషనల్ డిజిపి యన్.శ్రీదర్ రావు ను సత్కరించారు.వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడికి శ్రీరాములు, కార్యదర్శి తెన్నేటి రాజబాబు, అంబేద్కర్ కొనసీమ జిల్లా అధ్యక్షుడు మడికి సత్యనారాయణ,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పి.జె.బిల్లీ, సుదర్శనరావు,వాడపల్లి,యన్. శ్రీనివాసరావుమొదలగు వారు పాల్గోన్నారు.



# ముఖ్యమంత్రి కి పెన్ను బహుకరించిన ఒమ్మి రఘురామ్

**జగ్గంపేట ఆగస్టు 30**

**ప్రభాతవార్త**



మండలం లోని ఇర్రిపాక గ్రామం లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహ వేడుకలో భాగంగా బుధవారం విచ్చేసిన జగన్ కు గ్రామము విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు జగ్గంపేట నియోజక వర్గ సీనియర్ నాయ కులు, పార్టీ విధేయుడు ఒమ్మి రఘురామ్ తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి దేవస్థానం వారి పెన్ను ను బహుకరించారు. జగన్మోహన్ రెడ్డి ని సాదరంగా ఇంటిలోని చంటి బాబు దంపతులు తోడ్కొని వెళుతున్న క్రమంలో అంత హడావిడిలో కూడా భారీకేడ్స్ కు అవతల ఉన్న ఒమ్మి రఘురామ్ ను చూసి జగన్ ఆగి పేరు పెట్టి ఆప్యాయంగా బాగున్నవా!రఘన్న అని పలకరించారు . ఈ సమయంలో రఘురామ్ జగన్ కు కలం అందించగా తీసుకొని తన వ్యక్తి గత కార్యదర్శి కె యన్ ఆర్ కి అందించారు. తిరుగు ప్రయాణంలో మరల ఒమ్మి రఘురామ్ తో మాట్లాడి నిబద్దత గల పార్టీ నాయకుడు ఒమ్మి రఘురామ్ మీద ఉన్న ప్రేమను జగన్ వ్యక్త పరచడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు అందరూ రఘురామ్ మీద జగన్ కు ఉన్న నమ్మకాన్ని, ప్రేమను గురించి మాట్లాడుతూ రఘురామ్ ని అభినందించారు.

# శ్రావణ పౌర్ణమి పూజలు

**అమలాపురం,ఆగస్టు30,ప్రభాతవార్త**


స్థానిక విద్యుత్తు నగర్ లో గల శ్రీ ఆదిశేష నిలయము నందు రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని పంజా వెంకట స్వామి,పంజా పుష్ప సంధ్యశ్రీ దంపతులచే శ్రీ విద్యారణ్యప్రోక్త బీజమంత్ర సంపుటిత శ్రీసూక్త సహిత శ్రీ మహాలక్ష్మీ సామూహిక సాధన శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో జరిగింది. అమ్మవారికి వివిద రకముల పళ్ళు,పదార్ధములతో మహా నివేదన చేశారు.భక్తులు ఒకరికొకరు రక్షాధారణతో దీక్ష తీసుకున్నారు.కార్యక్రమంలో చిక్కం జయలక్ష్మి, జంగా పార్వతి, కవురు అనసూయ,శ్రీమంతుల వీరవేణి అక్షయపాత్ర సభ్యులు పాల్గొన్నారు.



# బాధితునికి ఆర్ధిక సాయం.

**అమలాపురం,ఆగస్టు30,ప్రభాతవార్త.**

బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ విశాఖపట్నంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడికి అమలాపురం వైఎస్సార్ సిపి నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు బుధవారం రూ.25 వేలు ఆర్ధిక సాయం అందించారు. అమలాపురం రూరల్ మండలం కామనగరువు కు చెందిన దోనిపాటి సందీప్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు.విషయాన్ని బాధితుని కుటుంబ సభ్యులు రమణారావు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి ఈ ఆర్ధిక సాయాన్ని సందీప్ కుటుంబ సభ్యులకు గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో అందజేశారు.గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్,కుంచే అర్జున్,నేరేడుమిల్లి శ్రీను,పరమట రాజేష్,దోనిపాటి రాంబాబు, పోలినాటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాటిలైట్ గ్రామ సచివాలయం ప్రారంభం...

**అమలాపురం రూరల్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):**

స్థానికుల అలుపెరగని పోరాటానికి ఎట్టకేలకు ఫలితం దక్కింది. అమలాపురం రూరల్ మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామంలో శాటిలైట్ గ్రామ సచివాలయం పేరిట ఇకనుండి సచివాలయం కొనసాగనుంది. ఈ గ్రామ సచివాలయాన్ని బుధవారం జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, గ్రామ సర్పంచ్ రేలంగి దుర్గారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్రావులు ప్రారంభించారు. శాటిలైట్ గ్రామ సచివాలయం ద్వారా అందించే సేవలను గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి, కార్యదర్శి రెడ్డి శిరీష, పద్మినీ కుమార్, ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు



# వార్త కథనానికి అపూర్వ స్పందన...

**ఆలమూరుఆగష్టు 30,(ప్రభాత వార్త):**

ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు ఛిద్రమ ఈంది . పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండుకుని, చెరువులను తాలి పిస్తున్నాయి. మండలంలో నర్సిపూడి గ్రామ పంచాయితీ పరిధిలో కొత్తూరు సెంటర్ వెళ్లే ప్రధాన రహదారి హస్తవ్యస్తంగా మారింది. గత కొన్నేళ్ల నుంచి రోడ్డు గంతలతోనే దర్శన మిస్తొంది. చిన్నపాటి వర్షాని కి నీరంతా చేరి,ఈ రోడ్లలో ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్నా మని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్ళలోతు నీరు నిలువ ఉంటోందని వాపోతున్నారు. దింతో ఈ మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రధాన రహదారి నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్లే మార్గం కూడా ఈ రహదారి పాదచారులు వాహనదారులతో రొద్దిగా ఉంటుంది.వార్త కథనానికి గ్రామ సర్పంచ్



కండిబోట్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్ చల్ల సుబ్రహ్మణ్యం ఏంపిటిసి మేడిశెట్టి సుబ్రహ్మణ్యం, పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ స్పందించి వెంటనే సొంత ఖర్చులతో గ్రావెల్ పోసి గొయ్యిని పుడ్పించారు.గ్రామ ప్రజలు, ప్రయాణికులు వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

# యువగళం పాదయాత్రలో లోకేష్ ను కలసిన జాలెం సుబ్బారావు.

**మామిడికుదురు.ఆగస్టు30 ప్రభాతవార్త.**



తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాద యాత్రలో లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసినట్లు పి. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా మామిడికుదురు మండలంలోని నగరం గ్రామంలో స్థానిక విలేఖరులతో సుబ్బారావు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా ఎస్సీ నియోజకవర్గమైన చింతలపూడి లో నారా లోకేష్ బాబు చేస్తున్న పాదయాత్రలో రెండు రోజులపాటు తాను కూడా పాల్గొన్నానని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కొండేటి ఆనంద్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జె.బాలాజీ, కోళ్ల సురేష్ లతో పాటుగా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని రాష్ట్రంలో నిర్వీర్యమైన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటుగా కార్పొరేషన్ నిధులు, ఎస్సీ సంక్షేమ పథకాల పునరుద్ధరణకు కృషి చేయ్యాల్సిందిగానూ, విదేశీ విద్యా విధానానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టేందుకు కృషి చేయాలని నారా లోకేష్ బాబును కోరినట్లు జాలెం తెలిపారు.నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తోందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బ్రహ్మాండమైన విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు.

# పవన్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు.

**మామిడికుదురు.ఆగస్టు30 ప్రభాతవార్త.**

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజును బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా అమలాపురం పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జి డిఎంఆర్ శేఖర్ ఆధ్వర్యంలో ఆదుర్రు బౌద్ధస్థూపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మామిడికుదురు మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు,ఆదుర్రు సర్పంచ్ బళ్ళ శ్రీనివాస్, అమలాపురం మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు ఏడిద శ్రీను, ఎస్.ఆర్.ఆర్.భూపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కన్నబాబును కలసిన వేలంగి వై సి పి నాయలులు

**కాకినాడ కలక్టరేట్ ఆగష్టు 30 (ప్రభాత వార్త)**

మూడోసారి ఏక గ్రీవంగా కాకినాడ జిల్లా వై సి పి ఆద్యక్షులుగా ఎన్నికైన కురసాల కన్నబాబును వేలంగి వై సి పి నాయకులు మర్యాద పూర్వకముగా కలసి పుష్ప మాలను వేసి శుభాకాంక్షలు తెలియచేశారు ఆనంతరం వేలంగిలో జరిగే అభివృద్ధి కార్య క్రమాలు గురించి చర్చించారు వై సి పి నాయకులు గుణ, సాన శ్రీను, జవ్వాధి రాంబాబు, పిల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు



# సిఎం కు రాఖీ కట్టిన కలెక్టర్ మాధవీలత.

**రాజమహేంద్రవరం ఆగస్టు 30,**

**ప్రభాతవార్త**




జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కుమార్తె పెళ్ళి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పుష్ప గుచ్చం అందచేశారు. రాఖీ పూర్ణిమ పండుగ పురస్కరించుకుని సిఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి కలెక్టర్ మాధవీలత రాఖీ కట్టిన సందర్భం చోటు చేసుకుంది.

# ఎమ్మెల్యే జ్యోతుల కుమార్తె వివాహానికి సిఎం జగన్

## -ఇర్రిపాకలో వధూవరులను ఆశీర్వదించిన జగన్

**జగ్గంపేట ఆగస్టు 30 ప్రభాతవార్త**

కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే స్వగృహం ఇర్రిపాకకు సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు దంపతులు ముఖ్యమంత్రి జగన్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వైయస్ జగన్ నూతన వధూవరులను ఆశీర్వదించి కొద్దిసేపు ముచ్చటించారు. సిఎం జగన్ కి మహిళా సోదరులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.అధికారికంగా బుధవారం ఉదయం 11:20కి రావలసి ఉండగా 12 గంటలకు ఇర్రిపాక చేరుకున్నారు.ఆయన వెంట రాష్ట్ర మంత్రులు తానేటి వనిత,పెనిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ , కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే లు జక్కంపూడి రాజా,పెండెం దొరబాబు,పర్వత ప్రసాద్, ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబు, జగ్గంపేట వైసిపి నాయకులు , అధికారులు , కార్యకర్తలు , తదితరులు ఉన్నారు.



# వైద్య రంగంలోకి బిటిఐఇఐ

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా**

**బ్యూరో, ప్రభాతవార్త**



యునైటెడ్ కింగ్డమ్ స్కాట్లాండ్ దేశానికి చెందిన బిటిఐఇఐ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో ఆసుపత్రులను నిర్మించేందుకు సన్నాహాలను సిద్ధం చేస్తుంది. ఇంతకాలం స్కాట్లాండ్ దేశంలో రియల్ ఎస్టేట్, వేర్ హౌసింగ్ వంటి రంగాల్లో రాణించిన బిటిఐఇఐ కాకినాడ జిల్లాలో ఆసుపత్రిల నిర్మాణ రంగంలోకి ప్రవేశించింది. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం కాకినాడ జీఆర్టి గ్రాండ్ హోటల్లో వెల్లడించారు. ఈ సందర్భంగా బీటీఐఇఐ డైరెక్టర్ నీల్ లాల్ మాట్లాడుతూ తమ పూర్వీకులు దేశంలోని పంజాబ్ రాష్ట్రంనకు చెందిన వారని స్కాట్ స్కాట్లాండ్లో తాను స్థిరపడినట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలో ఆసుపత్రులు నిర్మించాలని తలచామన్నారు. కాకినాడ పరిసరాల్లో మూడు ప్రదేశాలను ఎంపిక చేస్తామని వాటిలో ఒకచోట ఈ ఆసుపత్రులు సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. అనంతరం దీనికి సంబంధించిన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సమావేశంలో ప్రతినిధులు పంతం సందీప్, రాజా రత్నకుమార్ కర్రి, పూజ తదితరులు పాల్గొన్నారు.

# అవధులు దాటిన అభిమానం..

## గ్రామ దేవత ఆలయాన్ని ఫ్లెక్సీలతో నింపేసిన వైసిపి శ్రేణులు..

**అంబాజీపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త..**

తమకు ఇష్టమైన నాయకుడిపై అభిమానాన్ని చాటు కోవడంలో తప్పులేదు.ఆ అభిమానం ఇతరులకు ఇబ్బంది కలకుండా చూసుకోవడమే ఆ అభిమానులు పాటించాల్సిన కనీస నియమం. వైసీపీ నాయకుల అవధులు దాటిన అభిమానంపై పుల్లేటికుర్రు గ్రామంలో చర్చనీయాంశమైయింది. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన గొల్లపల్లి డేవిడ్ రాజు అమలాపురంలో సోమవారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి కొత్తపేట నుండి జిల్లా కేంద్రం అమలాపురం నకు ఊరేగింపుగా వెళుతున్న సమయంలో డేవిడ్ రాజుకు ఆయన అభిమానులు, వైసిపి శ్రేణులు పుల్లేటికుర్రులో స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఖాళీ ప్రదేశాల లోనూ, స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగని ప్రదేశాల్లోనూ ఏర్పాటు చేయాల్సిన ఫ్లెక్సీలను పుల్లేటికుర్రు గ్రామపంచాయతీ కార్యాలయం చెంతనే ఉన్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బూరుగులమ్మ అమ్మవారి ఆలయాన్ని కప్పేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయానికి సమాంతరంగా నిలువెత్తు ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంతో అక్కడ అమ్మవారి ఆలయం ఉన్నట్లు స్థానికులకు తప్ప స్థానికేతరులకు తెలిసే పరిస్థితి లేదు. అముడా చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం జరిగి మూడు రోజులు అవుతున్నా అమ్మవారి ఆలయాన్ని కప్పేసిన ఫ్లెక్సీలు తొలగించలేదని పలువురు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు.తమ తమ అభిమాన నాయకులపై అభిమానాన్ని చూపించేందుకు అన్ని పార్టీల వారు పోటీ పడతారని, ఆ సమయంలో కొన్ని విధి విధానాలు పాటిస్తే మంచిదని పలువురు అనుకుంటున్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

### నియోజవర్గ పరిశీలకులు వేణుగోపాల రాయుడు..

**అంబాజీపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త..**

తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పి.గన్నవరం నియోజవర్గ ఎన్నికల పరిశీలకులు యర్రా వేణుగోపాలరాయుడు సూచించారు. అంబాజీపేట వెంకటరాజు ఫ్లోర్, ఆయిల్ మిల్ ఆవరణలో నియోజకవర్గ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిల ముఖ్య నాయకుల సమావేశం నియోజవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాదూర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల రాయుడు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తున్న టిడిపి పథకాలను సెప్టెంబర్ 01నుంచి అక్టోబర్ 15 వరకు 45 రోజులపాటు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నియోజవర్గంలోని 212 బూత్ లలో 12 మంది క్లస్టర్లు, 40 మంది యూనిట్ ఇన్చార్జిలు ఉన్నారన్నారు. నియోజవర్గంలోని ప్రతి బూత్ లెవెల్లో ఆయా ఓటర్లను కలుసుకొని భవిష్యత్ గ్యారెంటీ పథకాలను వివరించి, భవిష్యత్తు గ్యారంటీ యాప్లో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ హరీష్ మాధుర్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్, పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబులు క్లస్టర్ ఇన్చార్జిలకు పలు సూచనలు చేశారు. అంతకుముందు భవిష్యత్తు గ్యారెంటీ యాప్ ట్రైనింగ్ ఇన్చార్జి ప్రభాత్ క్లస్టర్ ఇంచార్జ్ లకు యాప్ నమోదుపై శిక్షణ ఇచ్చారు. తొలుత టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబాజీపేటకు చెందిన నాగాబత్తుల సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగాబత్తుల వెంకట సుబ్బారావు, శాంతకుమారి దంపతులు ఆర్థిక సహాయంతో సమకూర్చిన వీల్ చైర్ను స్థానిక మెట్ల కాలనీకి చెందిన దివ్యాంగబాలుడికి పార్టీ నాయకుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతులూరి శీనురాజు, గూడాల ఫణి, చిన్నం బాల విజయరావు, మందపాటి కిరణ్ కుమార్, గణపతి వీరరాఘవులు, చిట్టూరి శ్రీనివాస్, మద్దాల సుబ్బారావు, మొల్లేటి శ్రీనివాస్, పెదపూడి శ్రీను, వక్కలంక బుల్లియ్య, మట్టపర్తి భారతి, మందపాటి అనిత, గుమ్మడి నాగమణి, ఉండ్రు శేషారత్నం, బొండాడ నాగమణి,క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు,బూత్ కమిటీ కన్వీనర్లు, నియోజవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓం శాంతి కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు.

### మంత్రి,కలెక్టర్,ఎస్పీ,,ఎమ్మెల్యే లకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీస్.

**అమలాపురం,ఆగస్టు30,ప్రభాతవార్త.**



అమలాపురంలోని ఓంశాంతి నిలయంలో బ్రహ్మకుమారీస్ ఇంచార్జి బి.కె.శ్రీదేవి నేతృత్వంలో రాఖీ వేడుకలు ప్రారంభం అయ్యాయి. బుధవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర రవాణాశాఖమంత్రి పినిపే విశ్వ రూప్ నకు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ శ్రీధర్, టీటీడీ బోర్డు మెంబర్,ఎంఎల్ఏ పొన్నాడ సతీష్ తదితర ప్రముఖులకి బ్రహ్మ కుమారీలు అంతా కలసి రాఖీలు కట్టి జ్ఞాపి కలను అందిం చారు. గురు వారం కూడా రాఖీ వేడుకలు ఈ ప్రాంగణంలో కొనసాగుతాయని ఈ సందర్భంగా పట్టణ ప్రజలు అందరూ విచ్చేసి రక్షాబంధన్ కట్టించుకోవాలని బి.కె.శ్రీదేవి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బి.కె.స్వరూప తదితరులు. పాల్గొన్నారు.

## జనసేన సర్వమత ప్రార్థనలు

**అమలాపురం,ఆగస్టు30,ప్రభాతవార్త**

సెప్టెంబర్ 2వ తేదీన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జనసేన నాయకులు డిఎంఆర్ శేఖర్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.డిఎంఆర్ నిర్వహిస్తున్న 7 రోజుల సేవా వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు పవన్ కళ్యాణ్ పేరు మీద, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అయినవిల్లి వినాయకుని ఆలయంలోపూజలు, అమలాపురం మన్నా చర్చి,అమలపురం చిన్న మాసీదులలో ప్రార్థనలు,ఆదుర్రు బౌద్ధ క్షేత్రంలో బౌద్ధ మత ప్రార్దనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డిఎంఆర్ శేఖర్ దంపతులు,మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల నాగసతిష్,మున్సిపల్ ప్రతి పక్ష నేత యేడిద శ్రీను,లింగోలు పండు, ఇసుకపట్ల రఘుబాబు,కంచిపల్లి అబ్బులు,ఆకుల సూర్యనారాయణ మూర్తి,కొప్పుల నాగమానస,బట్టు పండు, వాకపల్లి వెంకటేశ్వర రావు, పోలిశెట్టి బాబులు, కంకిపాటి గోపి, నిమ్మకాయల రాజేశ్,సాయి, పాలూరి నారాయణ స్వామి,డిఎస్ ఎన్ కుమార్,నల్లా చిన్ని,వీరమహిలలు తిక్కా సరస్వతి, చేట్ల మంగతాయారు, వానపల్లి దేవి,కర్రి లక్ష్మి దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**మామిడికుదురు.ఆగస్టు30 ప్రభాతవార్త.**

సెప్టెంబర్ ఒకటో తేదీ అనగా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 2 గంటల వరకు 33% లైన్ మరమ్మత్తుల నిమిత్తం, సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం మండలంలో గల కొన్ని గ్రామాలకు అనగా పెదపట్నం,నగరం,మామిడికుదురు,అప్పనపల్లి,పాశర్లపూడి లంక, పెదపట్నం లంక, బి.దొడ్డవరం, పాశర్లపూడి,పాశర్లపూడి బాడవ, మొగలికుదురు గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపివేయబడుతుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవి కుమార్ తెలిపారు. కావున మండల ప్రజలు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## గైట్ డిగ్రీ కళాశాలలో ఘనంగా భాషా దినోత్సవం

**రాజానగరం ఆగస్టు 30 (ప్రభాత వార్త)**

గైట్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ డాక్టర్ కె పల్లి మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.ఎన్.డి వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష విలువలను, ప్రాధాన్యతలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా గిడుగు రామ్మూర్తి పంతులు జీవిత విశేషాలను వివరించారు.ప్రవచన శిఖామణి,ఆంధ్రప్రదేశ్ దేవాదాయ సాంస్కృతిక శాఖ ఆగమ శాస్త్ర సలహాదారు దొర్బల ప్రభాకర్ శర్మ సాంస్కృతిక మూలాలను వివరించారు సాంస్కృతి భాషలో విద్యార్థులకు వినోదం కలిగేలా నృత్యంతో ఉపన్యాసించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.చంద్రయ్య,ఏబీఎస్ విభాగాధిపతి ఏ మాధవి,తెలుగు లెక్చరర్ ఏ శైలజ ప్రతి విద్యార్థి,విద్యార్థినీలు పాల్గొన్నారు



## ప్రైమ్2.0డిజిటల్,దస్తావేజు ప్రక్రియను నిలుపుదల చేయాలి-లేఖర్లవిన్నపం

**కోరుకొండ ఆగస్టు 30 (ప్రభాతవార్త)**


రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 డిజిటల్ దస్తావేజు ప్రక్రియ రిజిస్ట్రేషన్ విధానం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని కోరుతూ కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని లేఖర్లు బుధవారం కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్ విధానంతో ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లుతుందని, దస్తవేజు లేఖర్లు, స్టాంపు వెండర్ల వ్యవస్థపూర్తిగాక నుమరుగయ్యే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ వృత్తిపై రాష్ట్రంలో కొన్ని లక్షల కుటుంబాలు ఆధారపడి బ్రతుకుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నూతనంగా ప్రవేశపెట్టే 2.0 డిజిటల్ దస్తావేజులో స్టాంపు కూడా లేకపోవడంతో ఏది ఒరిజినల్ దస్తావేజు, ఏది డూప్లికేట్ దస్తావేజు అనేది తెలియకపలు ఇబ్బందులపడేఅవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈవిషయాలన్నింటిపై ప్రభుత్వం పునః పరిశీలన చేసి నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని లేఖర్లు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయలు కాపు సంఘం ప్రారంభోత్సవనికి ముఖ్య అతిథిగా బండారు శ్రీనివాస్

**ఆలమూరు ఆగస్టు 30, (ప్రభాత వార్త):**

డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు నందు కాపు కళ్యాణ మండప ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బండారు శ్రీనివాస్ కమిటీ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణానికి సహకారంగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వారికి మరియు చల్లా నానాజీ, రామానుజుల శేషయ్య వారికి చల్లా కుటుంబీకులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసారు . ఆలమూరు గ్రామములో ఇంత సుందరమైన నిర్మాణం చేపట్టడం అభినందనీయం అన్నారు . భావితరాల అభివృద్ధి కొరకు అందరూ కలసి కట్టుగా ఐక్యత తో కలిసి కృషి చేయాలని తెలియచేశారు.రానున్న రోజుల్లో

శ్రీ కృష్ణ దేరాయలు కాపు సంఘం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని బండారు శ్రీనివాస్ తెలిపారు, ఈ కార్యక్రమంలో సిరిగినీడి పట్టాభి, చల్ల వెంకటేశ్వరరావు, ఎలుగుబంట్లు కనకయ్య, పసుపులేటి సాయిబాబా, పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమం టిడిపితోనే సాధ్యం

### -మల్లేపల్లి లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళా చైతన్య యాత్ర

**గండేపల్లి ఆగస్టు 30 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మహాశక్తి చైతన్య రథయాత్ర కమిటీ డాక్టర్ పాలూరి బోసు బాబు, దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500/- లు, తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలు అందరికి సంవత్సరానికి రూ 15000/- లు, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితం, జిల్లా పరిధిలో బస్సు ప్రయాణం ఉచితం తదితర సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ప్రవేశపెడుతుంది అని, కాబట్టి వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని గా జ్యోతుల నెహ్రూ ను ఎమ్మెల్యేగా చేసుకోవాలనిప్రచారం నిర్వహించారు. సైకో పోవాలి - సైకిల్ రావాలి అని నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, క్లస్టర్ ఇన్చార్జిలు అడబాల భాస్కరరావు, సుంకవిల్లి రాజు, పోసిన ప్రసాద్, దిడ్డి శ్రీను, కాటేపల్లి భద్రరావు, చింతపల్లి భద్రరావు, తెలగ రెడ్డి ప్రకాష్, కొల్లు త్రిమూర్తులు, తెలగ రెడ్డి వీరభద్రరావు,అధిక సంఖ్యలో మహిళలు తెలుగుదేశం పార్టీ అభిమానులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మారధాన్ విజేత ఎస్ఐ భానుప్రకాష్

**అమలాపురం టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త.**



ఇటీవల హైదరాబాదు లో జరిగిన ఎన్ఎండిసి, హైదరాబాద్ రన్నర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మారధాన్ పోటీల్లో సిసిఎస్ ఎస్ఐ, అమలాపురం టౌన్ పోలిస్ స్టేషన్ క్రైమ్ ఎస్ఐ జక్కంశెట్టి భానుప్రకాష్ విజేతగా నిలిచారు. ఈ పోటీల్లో భాను ప్రకాష్ 42.195 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 4 గంటల 34 నిమిషాల్లో పూర్తి చేశారు. మారధాన్ పోటీల్లో విజేత గా నిలిచిన ఎస్ఐ భాను ప్రకాష్ ని తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.

## ఏ పి ఓ అప్పల కొండను పరామర్శించిన ఎంపీడీవో లు

**గోకవరం.ఆగస్టు 30 ప్రభాత వార్త**

గోకవరం.ఇటీవల రాజమండ్రి లాలాచెరువు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అత్రేయ పురం ఏ పి ఎం కుమారుడు అల్లాడి శ్యాంసన్ మృతి చెందాడు ఆ బాధలో ఉన్న ఆత్రేయ పురం వెలుగు ఎ పి ఎమ్ బత్తిన అప్పల కొండ కుమారుడు ను పరామర్శించిన ఎంపిడివోలు కె రత్న కుమారి, నాతి బుజ్జి లు. రంప ఎర్రం పాలెం లో ఏ పి ఓ స్వగృహం వద్ద ఈరోజు కడియం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే రత్నకుమారి, ఆత్రేయ పురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి లు పరామర్శించారు. అనంతరం ఆ ధైర్య పడవద్దని మేమంతా నీకు అండగా ఉన్నామని ఆమెను ఎంపీడీవో లు కె రత్న కుమారి, నాతి బుజ్జి లు ఓదార్చారు. అదేవిధంగా కోరుకొండ కడియం ఆత్రేయపురం మండలాలకు సంబంధించిన వెలుగు సిబ్బంది యానిమేటర్లు రంప ఎర్రంపాలెం లోని ఏపీవో అప్పలకొండ ఇంటికి చేరుకుని ఎ పి ఓ అప్పల కొండ ను ఓదార్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్ భార్య ముత్యాల కుమారి ఏ పీ ఓ అప్పలకొండ పరామర్శించారు. కోరుకొండ మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలోని పాస్టర్లు ఏ పీ ఓ అప్పల కొండ ను పరామర్శించి ఓదార్చారు పాస్టర్ ఆధ్వర్యంలో ఉషా కుమార్ లాజరస్ ఆధ్వర్యంలోనే పాస్టర్లు ఏ పీ ఓ అప్పల కొండను పరామర్శించి ఓదార్చారు వారిలో ఉన్నారు. గ్రామ సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్ ఆధ్వర్యంలోని మాజీ సర్పంచ్ మరియు రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి ఉంగరాల రాము గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సత్యం పెద్దబ్బులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నారా ప్రసాద్ తదితరులు ఏపీవో అప్పలకొండ పరామర్శించి తమ సంతాపన్న తెలిపారు.



## క్రీడాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం..

### హెచ్ఎం సాయిరామ్..

**అంబాజీపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త..**

క్రీడాభివృద్ధికి దాతల సహకారం ఎంత అవసరమని, దాతల సమకూర్చిన క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకొని, క్రీడలలో ముందుకు వెళ్లాలని హెచ్ఎం కడలి సాయిరాం విద్యార్థులకు సూచించారు.అంబాజీపేట కొర్లపాటివారిపాలెంకు చెందిన కొర్లపాటి రాజగోపాల్ (గోపి) సమకూర్చిన రూ.11వేలు విలువచేసే వాలీబాల్స్, బాస్కెట్బాల్స్,నెట్స్ టెన్నికాయిట్ , బాల్ బ్యాడ్మింటన్ బ్యాట్స్, నెట్ బాల్స్ తదితర క్రీడా సామాగ్రిని స్థానిక జెడ్పీ హైస్కూలుకు బుధవారంబహుకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దాతలు ఇస్తున్నప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడలు ఎంతోఅవసరమన్నారు. అనంతరం రాజ్ గోపాల్ సమకూర్చిన క్రీడా పరికరాలను హెచ్ఎంసాయిరామ్, పీడీ కుంపట్ల ఆదిలక్ష్మిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, వి.సత్యనారాయణ, ఎస్.వి.ఆర్.ఎస్.శర్మ,ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, పూర్వ విద్యార్థులు కొర్లపాటి వెంకటేశ్వరరావు, వీరా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సుడీ-వాలంటీర్ మృతి

**కోరుకొండ ఆగస్టు 30 (ప్రభాతవార్త)**



కోరుకొండ మండల ప్రధాన కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గోకవరం ఆర్టీసీ డిపోకు చెందిన %ఘ్రా20 % 0081 నెంబర్ గల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో అజాగ్రత్తగా నడుపుతూ కోరుకొండ గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కాశీ సూర్య సుబ్రహ్మణ్య అచ్యుత సంతోష్ కుమార్ (36) నా ఢీకొని రెండు కాళ్లపై నుండి వెళ్లడంతో సంతోష్ కుమార్ మృతి చెందాడని స్థానిక ఎస్సై శారద సతీష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి, కోరుకొండగ్రామసచివాలయం2 లో వాలంటీర్ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ బుధవారం ఉదయం గాదరాడ పోలేరమ్మ గుడికి పౌరోహిత్యం నిర్వహించుటకు ఇంటి నుండి బయలుదేరి వెళుతుండగా కోరుకొండ బస్టాండ్ సమీపంలో సంతోష్ కుమార్ ని బస్సు గుద్దడంతో అతను కిందకు పడుకోగా రెండు కాళ్లపై నుంచి బస్సు టైర్లు ఎక్కడంతో వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారని తెలిపారు. దానిపై కోరుకొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కోరుకొండ బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో రాఖీ పండుగ

**కోరుకొండ ఆగస్టు 30 (ప్రభాతవార్త)**

కోరుకొండ బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాఖీపండుగ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని సంస్థ సభ్యులు తొలుతగా గ్రామ సర్పంచ్ జాజులరాము,పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కట్టా శారద సతీష్, సిబ్బందికి, అలాగేబ్యాంకు సిబ్బందికి,స్కూలు సిబ్బందికి, స్థానిక వైద్యాధికారి పి రవిచంద్ర కి, సిబ్బందికిరాఖీలు కట్టి వారి ప్రేమాభిమానాలు తెలియజేశారు.ఈ రాఖీ కట్టించుకొన్నవారిలో ఉన్న ఒక బలహీనతలను వదిలి మంచి గుణాలు తీసుకోవాలనిదృఢసంకల్పంతో ఎవరనుకున్న సంకల్పం వారు నెరవేర్చుకోవాలని తెలిపారు.అందరూఐక్యతతో కలిసిఉండాలనికోరుకుంటు బ్రహ్మకుమారి సంస్థ స్వీట్లుపంచారు.ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు వరలక్ష్మి అక్కయ్య, రాజు అన్నయ్య పాల్గొన్నారు.



## కంప్యూటర్ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి

## - దస్తావేజు లేఖర్ల అధ్యక్షులు రామ్మోహన రెడ్డి

**రావులపాలెం, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ప్రైమ్ 2.0 కంప్యూటర్ ఆన్ లైన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని రావులపాలెం దస్తావేజు లేఖల సంఘ అధ్యక్షులు కొవ్వూరి కొవ్వూరి రామమోహన్ రెడ్డి డిమాండ్ చేసారు. బుధవారం రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘ నాయకుల పిలుపు మేరకు స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రామమోహన రెడ్డి మాట్లాడుతూ కొన్ని తరాల నుండి వస్తున్న భూమి దస్తావేజు రిజిస్ట్రేషన్లు, దస్తావేజు స్టాంపులు నిలుపుదల చేయడం, ఇప్పుడున్న స్టాంపు దస్తావేజు స్వరూపాన్ని మార్చి ప్రైమ్ 2.0 కంప్యూటర్ ఆన్ లైన్ పేరుతో నాశిరకం పేపర్ పై మెయిల్ ప్రింటింగ్ తో రిజిస్ట్రేషన్ పత్రం ఇవ్వడం వంటి ప్రభుత్వ విధానాలకు నిరసన తెలిపారు, ప్రభుత్వం పునరాలోచించుకావాలని, దస్తావేజు లేఖర్ల లైసెన్స్ లను పునరుద్ధరించాలని, దస్తావేజు స్టాంపులు ముద్రణ చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, స్టాంపు దస్తావేజులు యధావిధిగా కొనసాగించాలని కోరుతూ స్థానిక సబ్ రిజిస్ట్రార్ కు, ఆడిట్ జిల్లా రిజిస్ట్రారుకు, రావులపాలెం తహసీల్దార్ మృత్యుంజయరావు లకు వినతి పత్రం సమర్పించారు. ఈ విధానం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని, నాణ్యమైన పేపర్లపై కాక సాధారణ పేపర్లపై ప్రింటింగ్ తో భద్రత కష్టమని, డిజిటల్ దస్తావేజుతో కక్షి దారులు, సాక్షుల సంతకాలు, రిజిష్టర్ అధికారి, లేఖరి సంతకం లేకుండా ఉంటాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటుగా దస్తావేజు లేఖర్లు సహాయకులు స్టాంప్ వెండర్లు పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ద్వారంపూడి అప్పారెడ్డి, ఉపాధ్యక్షుడు యలమర్తి సుబ్బారావు, పెంటపాటి రమేష్ బాబు, పోతాప్రగడ శ్రీరామ్ కుమార్, పులగుర్త రామారావు,కర్రి శ్రీనివాసరెడ్డి, మాచిరాజు సాయి, గుత్తుల రామకృష్ణ, మానేపల్లి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి స్కే పోటీల్లో సత్య మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల ప్రతిభ

**రావులపాలెం, ఆగస్టు 30, ( ప్రభాతవార్త) :**

రాష్ట్రస్థాయి స్కే పోటీల్లో రావులపాలెం సత్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పలు బహుమతులు సాధించినట్లు జిల్లా సెక్రటరీ సత్యశ్రీ తెలిపారు. ఈనెల 13వ తేదీ ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్కే స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో నిర్వహించిన ఈ పోటీల్లో పి.శామ్యూల్, పి. గ్రేస్, కె. మధు హాసిని, కె.కె.సంజయ్, పి. యోధ, కె. అభిరామ్ రెడ్డి గోల్డ్ మెడల్స్, పి.ఐస్సీ శర్వాన్, కె. ఎస్. జేషన్ని సిల్వర్ మెడల్స్, పి.తారక్ శ్రీ నాగిరెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విద్యార్థులను, కోచ్ వీటి సంధ్యారాణిని అభినందించారు. ఈ మార్షల్ ఆర్ట్స్ శిక్షణ పొందడం వల్ల ఆత్మస్థైర్యం, దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు .అలాగే ఈ శిక్షణ మహిళల ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని విద్యార్థులను అభినందించారు.



## సెంట్రల్ జైలు రిమాండ్ ఖైదీ మృతి

**రాజమండ్రి బ్యూరో ఆగస్టు 30 (ప్రభాతవార్త):**

రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న గంగయ్య (29) అనే ముద్దాయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడని సెంట్రల్ జైల్ సూపరింటెంట్ రాహుల్ తెలిపారు. ఏజెన్సీ ఏరియా అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు అనే ఆరోపణతో 26 డిసెంబర్ 2022 వ సంవత్సరంలో స్థానిక సెంట్రల్ జైలుకు రిమాండ్ ఖైదీగా వచ్చాడన్నారు. ఈనెల 27న అతనికి జ్వరం, వాంతులు కడుపునొప్పితో బాధపడుతుండటంతో జైలు ఆసుపత్రి సిబ్బంది చికిత్స నిమిత్తం రాజమండ్రి జీజీహెచ్ తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ గంగయ్య మృతి చెందినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కేసును స్థానిక త్రీ టౌన్ సిఐ మధుబాబు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

# సీఎం జగన్ సమక్షంలో వైకాపా గూటికి రాయపరెడ్డి చిన్నా

- రాజానగరంలో జనసేనకు భారీ షాక్
- చిన్నా మా సొంత మనిషి.. ఆయన రాకతో పార్టీకి మరింత బలం : జక్కంపూడి గణేష్
- జగన్ సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలోకి చేరా : రాయపు రెడ్డి

**రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు30, (ప్రభాతవార్త) :**

రాజానగరం నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో జనసేన టికెట్ పై పోటీ చేసిన రాయపరెడ్డి చిన్నా బుధవారం జగ్గంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. రాయపరెడ్డి చిన్నా పార్టీ మారడంతో ఆ నియోజకవర్గంలో జనసేనకు పెద్ద షాక్ తగిలినట్లయింది. చిన్నాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ స్వయంగా సీఎం జగన్ వద్దకు తీసుకుని వెళ్లి పార్టీ కండువా వేయించారు. సందర్భంగా రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్లో ప్రాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ రాయపరెడ్డి చిన్నాను తమ సొంత మనిషిగా భావిస్తున్నామని,గత 30 ఏళ్లుగా తమ తండ్రి జక్కంపూడి రామ్మోహన్ రావుకు వెన్నంటి ఉండి పనిచేశారన్నారు. ఆయన మరణం అనంతరం కూడా తమతో కలిసి పయనించడమే కాకుండా, స్థానిక కంబాల చెరువు వద్ద జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారన్నారు. గత ఎన్నికల ముందు కొన్ని అనివార్య కారణాలతో జనసేన పార్టీలో చేరి ఆ పార్టీ టికెట్ పై పోటీ చేశారని, చిన్నాకు నియోజకవర్గం లో అన్ని మండలాల్లో మంచి క్యాడర్ ఉందన్నారు. సొంత సొమ్ములు ఖర్చు చేసి ఎంతోమందికి సహకారం అందించారని, అటువంటి నాయకుడు ఇప్పుడు తమ పార్టీలో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరింత భారీ మెజారిటీతో జక్కంపూడి రాజా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు . %$10:22 జూఎ, 30/08/2023ఏ ఋ‌ఊ‌శీఞ్లు ఋ‌భర్ ప్రశీఋ‌ఙ‌తీశీ%: రాయపరెడ్డి చిన్నా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితుడనై వైకాపాలోకి చేరడం జరిగిందన్నారు. ఎన్నికల తర్వాత పార్టీలోకి చేరాలని ఆహ్వానం అందిందని,వచ్చే ఎన్నికల్లో జక్కంపూడి రాజా అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో దాట్ల పృధ్వీరాజ్, కోరుకొండ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉల్లి గణ తదితరులు పాల్గొన్నారు.



## దస్తావేజు లేఖర్ల సంఘం పెన్డౌన్.

**కడియం (ప్రభాతవార్త )ఆగస్టు 30:**

కడియం దస్తావేజు లేఖర్ల సంఘం రెండు రోజులు పాటు జరిగే పెన్ డౌన్ కార్యక్రమం కడియం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేఖర్ల వ్యవస్థ బ్రిటీష్ వారు1867 సంవత్సరంలో ఏర్పటు చేశారని, నేటి వరకు కొనసాగుతుందని కానీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 వల్ల దస్తావేజు లేఖర్ల వ్యవస్థ, దస్తావేజు స్వరూపము సర్వ నాశనం అయిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 296 సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో దాదాపు మూడు లక్షల మంది లేఖర్లు, వారి సహాయకులు, స్టాంపు వెండర్లు, డిటిపి ఆపరేటర్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ప్రైమ్ 2.0 వ్యవస్థ వల్ల పూర్వం బ్రిటిష్ కాలం నాటి దస్తావేజు పోయి తెల్ల కాగితంపై దస్తావేజులు వస్తాయి అన్నారు. ప్రైమ్ 2.0 వ్యవస్థ వల్ల భూమిని అమ్ముకునే రైతుకు భూమిని కొనుక్కునే చిన్న రైతుకు ఈమెయిల్ ఐడి, ఆధార్ కార్డులకు ఓటీపీలు తప్పనిసరిగా ఉండాలనే నిబంధనలు ఉన్నాయని, చిన్న చిన్న రైతులకు పల్లెటూరులో ఇటువంటి నిబంధన వల్ల రిజిస్ట్రేషన్ ఆగిపోయి, వారికి మరింత కష్టాలు పెట్టే వ్యవస్థగా మారిందని కడియం దస్తావేజు లేఖర్ల సంఘం ఆవేదన వ్యక్తం చేశారు.




## వక్ఫ్ భూములకు వేలంపాటపై రగడ.. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా....

**అమలాపురం రూరల్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):**

అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామంలో గల 42.47 ఎకరాల వక్ఫ్ భూములకు బుధవారం నిర్వహించిన వేలంపాటపై రగడ మొదలైంది. గత ఎన్నో దశాబ్దాల నుండి తమ ఆధీనంలో ఉన్న భూములను ఇప్పుడు ఎలా స్వాధీనం చేసుకుంటారంటూ బాధితులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఆ భూములపై పూర్తి హక్కులు తమకే ఉన్నందున వదిలే ప్రసక్తే లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. అయినప్పటికీ ఆ భూములకు వేలంపాట నిర్వహించేందుకు వక్ఫ్ బోర్డ్ కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు వేలంపాట మొదలుపెట్టారు. దాంతో ఆగ్రహించిన రైతులు ఆ వేలం పాటను అడ్డుకున్నారు. ఈ వివాదం కాస్త ముదరడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అయినా సరే బాధితులు తగ్గలేదు. చేసేదేమీ లేక సెప్టెంబర్ 14వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి ప్రకటించారు. దాంతో బాధిత రైతులు శాంతించి వెనుదిరిగారు.



## ఘనంగా రాఖీ పూర్ణిమ...

**గండేపల్లి ఆగస్టు 30 (ప్రభాతవార్త):**

రాఖీ పూర్ణిమ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి సోదరి పద్మ రాఖీ కట్టి శుభాకాంక్షలు అందజేశారు.ఆదిత్య అధినేత మాజీ ఎమ్మెల్సీ అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ఇంట రాఖీ పూర్ణిమ పర్వదినం సందర్భంగా సంబరాలు అంబరాన్ని తాకే విధంగా సాగాయి. శేషారెడ్డి సోదరీమణులు వారి కుటుంబ సభ్యులు పిల్లలు అందరూ ఒకే చోట కలిసి సందడి సందడి గా రాఖీ పూర్ణిమ పండగనుజరుపుకున్నారు.ఒకరికొకరు బహుమతులను ఇచ్చి పుచ్చుకున్నారు.



## యువజనోత్సవాల్లో ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ

**గండేపల్లి ఆగస్టు 30 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కళాశాల కు చెందిన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా యువజన సంక్షేమ శాఖ కాకినాడ జిల్లా వారు నిర్వహించిన వివిధ విభాగాలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతి కైవసం చేసుకున్నారు అని ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్ ఎస్.తెలిపారు. కాకినాడ సత్ కళావాహిని లో నిర్వహించిన యువజనోత్సవాలు కథా రచన విభాగంలో జి.దృవీత్ ప్రథమ బహుమతి,కె.లక్ష్మీ ప్రసన్న తృతీయ బహుమతి, ఫోటోగ్రఫీ లో వి.కళ్యాణ్ ద్వితీయ బహుమతి,వక్తృత్వం మరియు ఈ-గవర్నెన్స్ లో హస్త కళల విభాగంలో సుపర్ణ నిధి ద్వితీయ బహుమతి, వ్యాసరచన కె.ఆదిలక్ష్మి,ద్వితీయ, కె.లక్ష్మీ ప్రసన్న తృతీయ బహుమతులు గెలుపొందారు అని తెలిపారు. విజేతలకు యువజన సంక్షేమ శాఖ వారు జ్ఞాపిక ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించి నట్లు తెలియజేసారు. ఈసందర్భంగాఆదిత్యవిద్యాసంస్థలవైస్ చైర్మన్ డా.ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డా.ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్ ఉపాధ్యాయ సిబ్బంది సాంస్కృతిక విభాగం కో.ఆర్డినేటర్ ప్రొ. టి.నీలిమ కు విజేతలకు అభినందనలు తెలిపారు.



# అడిగిందే తడవు.. ఆపన్న హస్తం!

- గొప్ప మనసుతో స్పందించి సాయం అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- అర్జీ ఇచ్చిన మూడు గంటల్లోనే కిడ్నీ పేషెంట్ అయిన మహిళ చేతికి ఉద్యోగ నియామక పత్రం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 30 (ప్రభాతవార్త):**

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, తొత్తరమూడి గ్రామానికి చెందిన గన్నవరపు రూప్సీరాణి కిడ్నీ పేషెంట్. 32 ఏళ్ల రూప్సీరాణికి పెళ్లయి.. ఇద్దరు మగపిల్లలు కూడా ఉన్నారు. భర్త కూలి పనితో వచ్చే అంతంత మాత్రం ఆదాయమే కుటుంబానికి ఆధారం. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదు. బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొనేందుకు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగ్గంపేట మండలం, ఇర్రిపాక గ్రామ హెలిప్యాడ్ వద్ద రూప్సీరాణి.. ముఖ్యమంత్రి గారిని కలిసి తమ దీన పరిస్థితిని వివరించింది. ఎలాగైనా ఆదుకోవాలని.. ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని విజ్ఞప్తి చేయగా.. అర్థంచేసుకుని తప్పకుండా ఆదుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో మాట్లాడి రూప్సీరాణికి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగం ఇప్పించాలని సూచించారు. దీంతో కలెక్టర్ కృతికా శుక్లా కార్యక్రమం ముగిసిన వెంటనే క్యాంపుకార్యాలయానికి రూప్సీరాణి తీసుకెళ్లి ఆమె విద్యార్హతలు డిగ్రీ, దీంతోటే పాటు పీజీ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్ (పీజీడీసీఏ)ను పరిశీలించి.. వికాస సంస్థ సమన్వయంతో రూ. 14 వేల ప్రారంభ వేతనంతో ఇంటి నుంచి పనిచేసేలా కోజెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్లో ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రాన్ని అందించారు. దీంతోపాటు ఉచిత వైద్య పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్తను ఆదేశించారు. అడిగిందే తడవు తమ కుటుంబానికి ఆపన్నహస్తం అందించి తమ జీవితాల్లో వెలుగులు నింపిన


గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి రూప్సీరాణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## మార్కెట్లో సరికొత్త రాఖీలు

ఏటా రాఖీ పండగొస్తుందనగానే.. కొన్ని వారాల ముందు నుంచే మార్కెట్లో విభిన్న రాఖీలు దర్శనమిస్తుంటాయి. అయితే ఒకప్పుడు రాఖీ అంటే మణికట్టు నిండుగా ఉన్న డిజైన్‌ని ఎంచుకోవడానికే ఆసక్తి చూపేవారు. కానీ ప్రతి అంశంలోనూ వైవిధ్యానికి ప్రాధాన్యమిచ్చే ఈ కాలపు అమ్మాయిల రాఖీల విషయంలోనూ వెరైటీగా ఉండాలనే ఆలోచిస్తున్నారు. అందుకు



అనుగుణంగానే ఏటికేడు సరికొత్త రాఖీలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇక పర్యావరణ హితాన్ని కోరుకునే వాళ్ల కోసం ఎకో-ఫ్రెండ్లీ రాఖీలు సైతం మార్కెట్లో కొలువుదీరాయి.




ఈ క్రమంలో వెదురు, ఆవు పేడ, చెక్క.. వంటి వస్తువులు ఉపయోగించి విభిన్న ఆకృతులు, డిజైన్లలో రూపుదిద్దుకున్న రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. ఇక కాస్త ఓపిక ఉన్న గృహిణులైతే.. ఇంట్లో మిగిలిపోయిన రంగు రంగుల కట్‌పీసెస్, కుందన్లు, రాళ్లు, ప్లాస్టిక్ పూలు, రంగురంగుల దారాలతో అల్లిన అందమైన రాఖీలు తయారుచేసి తాము



ఉపయోగించుకోవడం, మార్కెట్లో విక్రయించడం పరిపాటే! ఇలా పెద్దవారికే కాదు.. చిన్న పిల్లల మనసు దోచుకునే బొమ్మల రాఖీలు, చాక్లెట్ రాఖీలు సైతం మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇవన్నీ వద్దు.. మాకంటూ ప్రత్యేకంగా



కావాలనుకుంటే.. వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, అభిరుచుల మేరకు, ఫొటోఫ్రేమ్, పేర్లతోనూ స్పెషల్‌గా రాఖీలు



తయారుచేయించుకోవచ్చు. మరి, ఈ ఏడాది రాఖీ పండక్కి సరికొత్తగా ముస్తాబై మన ముందుకొచ్చిన అలాంటి కొన్ని



రాఖీల్ని ఇక్కడ చూసేయండి. ❑

## సోదర ప్రేమకు ప్రతిరూపం రాఖీ



మన భారతదేశం పండగలకి పుట్టినిల్లు అని చెప్పాలి. మన భారతదేశంలో ఉన్నన్ని పండుగలు మరి ఏ దేశంలోను లేవనే చెప్పాలి. మన సనాతన భారతీయ సంస్కృతి ఎప్పుడు నిత్య నూతనంగా, విజ్ఞానదాయకంగా ఉంటుంది. పండగ చిన్నదైనా, పెద్దదైన కుటుంబ సభ్యులంతా కలిసిమెలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉరకలు వేస్తూ ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. అసలు ఈ పండుగలే మనకి చక్కని ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి.

మనకున్న పండుగలలో రక్షాబంధన్ అంటే రాఖీపూర్ణిమ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. అసలు ఈ పండుగ అంటే చాలు ఒకలాంటి ఉత్సామం ఉరకలు వేస్తుంది. ఆగస్టు నెల వచ్చిందంటే చాలు ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఉన్న సోదర సోదరీమణులంతా ఎంతో ఆనందోత్సామాలతో గోదారమ్మ, కృష్ణమ్మల అలల సవ్వడిలా, ప్రకృతిమాత నుంచి వీచే పిల్లగాలుల వింజమరల్లా, తళుకు బెళుకులీనే నక్షత్రాల్లా మెరిసిపోతూ చిరునవ్వుల దరహాసాలు చిందిస్తూ సోదర సోదరీమణులంతా రాఖీ పండగ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటారు. రక్తసంబంధం ఉన్నా లేకున్నా అక్కా తమ్ముళ్లుగా, అన్నా చెల్లెళ్లుగా బంధాలని పంచి పెంచే పండుగ ఈ రాఖీపూర్ణిమ. ఇది కులమతాలకతీతంగా చేసుకునే ఏకైక పండుగ. నువ్వే నాకు శ్రీరామరక్ష అంటూ ఎల్లలు ఎరుగని నీ అనురాగం ఆప్యాయత మమకారం వాత్సల్యంతో నేను కలకాలం చల్లగా ఉండాలని కోరుకుంటూ ప్రతి సోదరీ తన సోదరుడి రక్తసంబంధాన్ని రక్షాబంధనంతో ముడి వేస్తుంది.

ఈ రాఖీ పండుగ ఈనాటిది కాదు. పురాణ ఇతిహాసాల కాలం నుంచి ఆచారంగా, సంప్రదాయరకంగా ఆచరిస్తున్నారు. పురాణాలు ఏమంటున్నాయో చూద్దాం. పూర్వం రాక్షసులకు, దేవతలకు మధ్య 12 సంవత్సరాల పాటు యుద్ధం జరిగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిరాశతో కుటుంబంతో వెళ్లి అమరావతిలో తల దాచుకున్నాడు. రాజు బాధను చూసిన సచీదేవి తరణోపాయం ఆలోచించ సాగింది. ఈలోపు రాక్షసుడు అమరావతిని దిగ్భందం చేస్తున్నాడని తెలుసుకొని రాజుని ప్రోత్సహించింది యుద్ధంలో తప్పక విజయం సాధిస్తాడని. అదే రోజు శ్రావణ పూర్ణిమ కావడంతో సచీదేవి పార్వతి పరమేశ్వరులకు, లక్ష్మీనారాయణడిని పూజించి ఆశీస్సులు అందుకొని ఒక రక్షణ దేవేంద్రుని చేతికి కట్టింది. ఇది గమనించిన దేవాది దేవతలందరూ కలిసి తాము పూజించిన రక్షను తీసుకొని వెళ్లి ఇంద్రునికి కట్టి సమరానికి పంపుతారు. వీరందరి శుభాశీస్సులతో సమరంలో గెలిచిన ఇంద్రుడు మరల త్రిలోకాధిపత్యాన్ని పొందుతాడు. సచీదేవి ప్రారంభించిన ఈ రక్షాబంధనం ఈ రోజు రాఖీ పండుగగా వినతికెక్కింది.

ఇతిహాసాల ప్రకారం మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేర అతనితో పాటు పాతాళంలోకి వెళ్లిపోతాడు. దాంతో శ్రీ మహాలక్ష్మి రక్షాబంధన్ తీసుకుని వెళ్లి బలి చక్రవర్తికి కట్టి తన భర్తని వైకుంఠానికి తీసుకువెళుతుంది. అందుకే రక్షాబంధన్‌కి అంతటి ప్రాధాన్యత ఉంది. ఈ పండుగని వినాయకుల వారి తనయులు కూడా జరుపుకున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఒకసారి మానసాదేవి






బాధ కలిగిన ఆడపిల్లలకి అండగా ఉండేది అన్నా తమ్ముళ్లే. ఈ శ్రావణ పూర్ణిమనే రాఖీ పూర్ణిమని, పూర్ణిమ అని, జంధ్యాల పూర్ణిమ అని, రికరీసాల్నో, సారధి పూర్ణిమ నారికేళ పూర్ణిమ, నార్లి పూర్ణిమ ఇలా



వినాయకుల వారికి రాఖీ కట్టింది. అది చూసి విఘ్నేశ్వరుని పుత్రులు శుభం, లాభం తమకు కూడా రాఖీ కట్టించుకునేందుకు ఓ చెల్లెలు కావాలని అడిగారు. అప్పుడు గణాధిపతి సంతోషి మాతను సృష్టించాడు. వెంటనే గణేశ తనయులిద్దరూ సోదరిచేత రాఖీ కట్టించుకున్నారు.

ఇలా ఈ రక్షాబంధన్ అనేది ఆత్మీయత-అనురాగాలకు ప్రతీక. ప్రేమ, మమతానురాగాలకి నిలువెత్తు నిదర్శనాలైన 'అమ్మ'లో 'అ' 'నాన్న'లో నా తీసుకుంటే అమ్మానాన్నలు కలిపి 'అన్నా' అయ్యాడు. కష్టమొచ్చినా,

వివిధ రాష్ట్రాల్లో అనేక రకాల పేర్లతో పిలుస్తారు. ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాలలో గజనీపూర్ణిమ పేరుతో ఈ రోజు గోధుమ నాట్లను వేస్తారు. ఇక మహారాష్ట్ర, కేరళలో అయితే నరాళి పూర్ణిమ పేరుతో సముద్ర దేవతకి పూజలు చేస్తారు. శ్రావణ పూర్ణిమ రోజు మరో మహత్తరమైన పండుగ కూడా ఇమిడి ఉంది. అదే జంధ్యాల పూర్ణిమ. ఈ రోజున పురుషులంతా కొత్త జంధ్యాలని వేసుకుంటారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ఈ రాఖీని రాజులు యుద్ధానికి వెళ్లే ముందు ఏదైనా కార్యం తలపెట్టేముందు రక్ష కట్టుకొని ఆ తర్వాత ఏదైనా కార్యాలను మొదలుపెట్టి విజయం సాధించేవారు. అందుకే ఈ రాఖీ పూర్ణిమ రోజున కట్టే రక్షలో అసామాన్యమైన శక్తి ఉంటుందనేది ప్రజల నమ్మకం, విశ్వాసం. కానీ ఏ రాష్ట్రంలో ఎలాంటి ఆదారాలు ఉన్నా దేశమంతా ఉల్లాసంగా. ఉత్సాహంగా ఆత్మీయతనురాల మధ్య జరుపుకొనే గొప్పపండుగ ఈ శ్రావణపూర్ణిమ. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం ఉదయాన్నే లేచి తలస్నానం చేసి రాఖీని పూజమందిరంలో పెట్టి పూజిస్తారు. ఏదైనా తీపి పదార్థాన్ని నివేదన చేస్తారు.

ఆపై సోదరులకు నుదుట తిలకం పెట్టాలి. శ్రావణ పూర్ణిమ రోజున మధ్యాహ్నా సమయంలో రాఖీ కడితే చాలామంచిది. మనం చేసే పనులకు కర్మ సాక్షి ఆ సూర్యనారాయణుడు. మధ్యాహ్నా సమయంలో సూర్యకిరణాలకే శక్తి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ తేజస్సు, శక్తి రాఖీలో కూడా నిగూఢమై ఉంటుంది. ఆ సమయంలో రాఖీ కడితే ఆ తేజస్సు అంతా కూడా మనలో ప్రవేశిస్తుంది. ఇలా రాఖీ కట్టిన వెంటనే చక్కని తీపి పదార్థాన్ని సోదరుకలు తినిపించాలి. ఆ తర్వాత హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారు. సోదరులు తమ సోదరి జీవితానికి ఎల్లవేళలా రక్షణగా ఉంటామని మాట ఇచ్చి వారికి మంచి బహుమతులు ఇస్తారు.

మనం రక్షాబంధనం కట్టేటప్పుడు 'యోన బద్దో బలి రాఖి దానవేంద్రవో మహాబలహా/తేనత్యమది బద్నామి రక్షే మా చల మా చల' అని మంత్రం జపిస్తూ రాఖీ కడితే అన్ని శుభాలు కలుగుతాయి. దీని అర్థం ఓ రక్షాబంధమా బలవంతుడు రాక్షస రాజు అయిన బలి చక్రవర్తిని బంధించావు. అదేవిధంగా రక్షని మా అన్నదమ్ములకు కడుతున్నాను. కాపాడుము అని అర్థం. ఇంతటి పవిత్రమైనటువంటి ప్రేమ. అనురాగాలకు సోదర సోదరీమణుల మధ్య ఉన్నటువంటి అవ్యాజమైనటువంటి ఆత్మీయతకు ప్రత్యేకమైన ఈ రక్షాబంధన్ పండుగ అందరికీ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలగజేయాలని కోరుకుంటూ.. సోదర సోదరీమణులందరికీ రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

## ముఖవర్చస్సుకు మీగడ



**మీగడ రుచిగా ఉండటమే కాదు, అందానికీ ఆరోగ్యానికీ కూడా మంచిది**

▸ మీగడ రాయడం వల్ల రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, మృతకణాలు తొలగి చర్మం ఆరోగ్యవంతంగా, మృదువుగా తయారవుతుంది.

▸ మీగడలో ఓట్స్ కానీ బ్రెడ్డు పొడి కానీ కలిపి కాళ్లూ చేతులకు రాసి చల్లటినీళ్లతో కడిగేస్తే మంచి ఫలితాల్నిస్తాయి. మోకాళ్లు, మోచేతులు, మెడ భాగాలు ఛాయ తక్కువగా, బరకగా ఉండటం మామూలే. మీగడ పట్టిస్తే ఆ భాగాలు యికూడా చక్కగా అవుతాయి.

▸ ఏ కాస్త ఎండ సోకినా ట్యాన్ అయిపోయామంటూ బాధపడతారు కాలేజీ పిల్లలు. అలా చర్మం నల్లబడినా, కమిలినా మీగడతో తగ్గించుకోవచ్చు. ▸ డ్రై స్కిన్ ఉన్న వారు వారానికి ఓసారి ముఖానికిమీగడ రాసి పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయండి. చర్మం తేజోవంతంగా మారుతుంది. ▸ మీగడ, శనగపిండి సమపాళ్లలో కలిపి ప్యాక్‌గా వేసుకుంటే ముఖం తేటగా ఉంటుంది. పసుపు కలిపి రాసినా అంతే ప్రయోజనం వారానికి రెండుసార్లు ఇలా చేస్తే ముఖం ప్రకాశవంతమౌతుంది. ▸ చర్మం ముడతలు పడట, కంటి కింది వలయాలు, జుట్టు రాలడం లాంటి వాటిని మీగడ నివారిస్తుంది. ❑

## బాదం పేడా



**కావలసినవి :** బాదం పప్పు- రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి- అరకప్పు చొప్పున, కుంకుమ పువ్వు-కొద్దిగా

**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి. పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసి కలియతిప్పుతూ దగ్గరపడేలా చేయాలి చల్లారాక.. చిన్న ఉండలుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదం పప్పు అలంకరిస్తే సరి. మధురమైన బాదం పేడా రెడీ. ❑

## ఎత్తుచూసి కొనండి

ఇష్టపడి కొనుకున్న పాద రక్షకులు వేసు కున్నప్పుడు మాత్రం పాదాల నొప్పులను భరించ లేకపోతోంది. ఈ సమస్యను అధిమించాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. మనసుకు నచ్చిన చెప్పులను ధరించి అందంగా



అడుగులేయొచ్చు. అవేంటంటే..

▸ ఎత్తు చెప్పుల్ని కొనే ముందు ఓ సారి వేసుకుని అటూ ఇటూ నడిచి చూడండి. సౌకర్యంగా ఉన్నాయనిపిస్తేనే తీసుకోండి. అలాగే ఫుట్‌వేర్‌ని ఎప్పుడూ సాయంత్రం వేళల్లో కొనడం వల్ల పాదానికి సరిగ్గా సరిపోతాయంటారు ఫ్యాషన్ నిపుణులు.

▸ పాదం, పరిమాణం ఆకారానికి తగ్గట్లుగా చెప్పుల ఎంపిక ఉండాలి. కొందరి పాదాలు చిన్నగా, మరికొందరివి పెద్దగా ఉంటాయి. అలానే కాలివేళ్లలోనూ తేడాలు కనిపిస్తాయి. సైజు ఒక్కటే అయినా.. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పదే. పొడవైన పాదం, వేళ్లూ ఉన్నవారు ముందువైపు మైసి ఉన్నట్లుగా అనిపించే బూట్లను ఎంపిక చేయకూడదు. ఇవి ఇరుగ్గా అనిపిస్తాయి. పాదం చిన్న ఉండే వారికి క్లోజ్డ్ బూట్లు నప్పుతాయి అందుకే కొనేటప్పుడే ఇవన్నీ గమనించుకోవాలి.

▸ ఎత్తు చెప్పులంటే ఆసక్తి ఉన్నవారు పాయింటెడ్, పెన్సిల్ హీల్స్ కన్నా, ప్లాట్‌ఫార్మ్స్ వంటి వాటిని ఎంచుకుంటే మంచిది. నడిచేటప్పుడు సౌకర్యంగా ఉంటుంది. ఇక, బయట కెళ్లేటప్పుడు ముందుగా పాదాలను మాయిశ్చరైజర్‌తో మర్దన చేసుకోవాలి. ఇలా చేస్తే ఎత్తు మడమలుండే చెప్పులు వేసుకున్నప్పుడు ఆ ఒత్తడితో వచ్చే అరికాళ్ల మంటలు తగ్గు తాయి. కొత్త చెప్పుల కారణంగా వచ్చే బొబ్బలు రావు.

▸ ఎత్తు మడమలుండే బూట్లు తీసుకోవాలంటే వాటిలోపలి వైపు మెత్తని కుషన్‌లాంటి అమరిక ఉండేలా ఎంపిక చేసుకోవాలి. అలా కాకుండా షూ లోపలి సోల్ పలుచగా ఉంటే నడిచేటప్పుడు పాదంపై ఒత్తిడి పడే ప్రమాదం ఉంది. ఇది తీవ్రమైన పాదాలనొప్పి దారి తీస్తుంది. అలాగే చెప్పులకు అటాచ్‌గా వెనుకవైపు ఉండే స్ట్రాప్ పాదానికి సౌకర్యంగా అనిపించేలా ఉంటే చాలు. చకచకా ముందుకి అడుగులేసేయొచ్చు. ❑

## గులాబీ వన్నె పెదాలిలా!

▸ కాలం ఏదైనా.. పెదాలు పగలడం, పొడిబారడం సహజం. అలాంటి సమస్యలున్నప్పుడు



తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. ▸ ఎప్పటికప్పుడు పెదాల మీద మృతకణాలను తొలగించు కోవాలి. అప్పుడే అవి తేమగా ఉంటాయి. దీనికోసం చెంచా పెట్రోలియం జెల్లీలో కాస్త చక్కెర కలిపి పెదాలకు రాసుకోవాలి. కాసేపయ్యాక గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకోవాలి. లేదంటే టూత్‌బ్రస్‌పై కొద్దిగా చక్కెర వేసిపెదాలపై రుద్దినా చాలు. ఇలా వారానికోసారి చేస్తే సరి. ▸ గుప్పెడు గులాబీరేకల్ని మెత్తగా చేసి.. దానికి కాస్త కొబ్బరి కోరు, బాదం నూనె చేర్చి.. పెదాలకు రాయండి. ఆపై మృదువు గా రుద్దండి. పావు గంటాగి చన్నీళ్లతో కడిగేయండి. ఇలా రోజు చేస్తుంటే వారం తిరిగే సరికి పెదాలనై నలుపు దనం పోతుంది.

▸. చెంచా పంచదారలో కాస్త నిమ్మ రసం, దాల్చినచెక్కపొడి కలిపి పెదాలకు పూత వేయండి. పావుగంటయ్యాక పాలతో తడుపుతూ, మృదువైన బ్రష్‌తో రుద్దుతూ కడగాలి. ఇలా తరచూ చేస్తుంటే మృతకణాలు తొలగి మృదువుగా మారతాయి.

▸. రెండు చెంచాల గులాబీ రేకల పొడిలో కొద్ది చాక్లెట్ పొడి, చక్కెర, కొబ్బరినూనె కలిపి పూతలా వేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటినీళ్లతో కడిగేసుకుంటే పెదాలు పగలకుండా ఉంటాయి. తాజాగా మారతాయి. ❑

## పరువు కంటే చికిత్స ముఖ్యం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మాకు ఒక్కతే అమ్మాయి కావడంతో అపురూపంగా పెంచాము. కాలు కింద పెట్టికుండా కంటికి రెప్పలా చూసుకున్నాము. మాది సాంప్రదాయ కుటుంబం కావడంతో ఎక్కువ పద్ధతిగా పెంచాము. ఎవరుబడితే వారితో కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నాము. ఇల్లు, స్కూలు, కాలేజీ తప్ప మరొక లోకం లేకుండా చదివిచాము. 10వ తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించింది. పొరుగు రాష్ట్రంలో పేరున్న ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ చేర్పించాము. అయితే ఏడాది తిరక్కుండానే ఆమె ప్రవర్తనలో చాల మార్పు వచ్చింది. చదువు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రారంభించింది. మొదటి ఏడాది రెం డు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యింది. అవి తరువాత పాసయినా, తరువాత సరిగా చదవలేకపోయింది. ఎప్పుడు హాస్టల్లో కూర్చుని పబ్జీ ఆడుకోవడం అలవాటు చేసుకున్నది. తన గదిలో ఉన్న వారితో కూడ మాటలు తగ్గించి వేసింది. సెలవులలో మా ఇంటికి వచ్చినా ఒంటరిగా తనగదిలోనే ఉండేది. మొదట్లో చదువుకోవడంకోసం గదిలో ఉంటున్నదని భావించాము. రాను రాను ఆమె ప్రవర్తనలో తేడాలను గమనించి ఆరా తీశాము. చదువుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం గూర్చి ప్రశ్నిస్తే వితండవాదంగా మాట్లాడింది. మాపై తిరగబడి మాట్లాడటంతో మందలించాము. దానితో రెచ్చిపోయింది. తీవ్ర స్థాయిలో గొడవ చేసింది. తన బతుకును తామే నాశనం చేశామని ఆరోపించింది. ఏదో ఒత్తిడిలో ఉందని భావించి ఇక వాదన మంచిది కాదని చాలించాము. నాలుగు రోజుల తరువాత కాలేజికి వెళ్లింది. వారం తరువాత ఒక రోజు తన గదిలో ఒంటరిగా కూర్చుని ఏడుస్తుంటే చూసిన స్నేహితురాలు విషయం వార్డెన్‌కు చెప్పింది. ఆమె పిలిపించి మాట్లాడితే పొంతన లేని మాటలు చెప్పింది. దీనితో ఆమెకు అనుమానం వచ్చి, మమ్మల్ని పిలిపించింది. మా అమ్మాయి మానసిక స్థితి బాగాలేదని సైకియాట్రిస్టుకు చూపమని సలహా ఇచ్చింది. వయసులో ఉన్న బిడ్డను సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్లడం ఇష్టంలేక ఇంటికి తీసుకొచ్చాము. పూజలు చేయించాము. పుణ్యక్షేత్రాలు తిప్పించాము. కొంత కుదుటపడిన తరువాత కాలేజికి పంపాము. పదిరోజుల తరువాత ఒక రోజు గదిలో కేకలు పెడుతుంటే సహ విద్యార్థులు భయపడి హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. ఆమె వెళ్లి చూసేటప్పటికి బ్లేడుతో ఎడమ చేయి మణికట్టు వద్ద గాట్లు పెట్టుకుని పెట్టుకుని ఏడుస్తున్నది. వెంటనే వారు ఆమెను బలవంతంగా సైకియాట్రిస్టు వద్దకు తీసుకుళ్ళారు. ఆయన ఆమె పరిస్థితి కొంత తీవ్రంగా ఉందని, వారం రోజులు ఆసుపత్రిలో ఉంచాలని చెప్పారు. ఆమెను ఆసుపత్రిలో ఉంచి మాకు ఫోన్ చేశారు. మేమువెళ్ళి అక్కడే ఉండి వారం తరువాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేసుకుని కాలేజికి తీసుకెళ్ళాము. అయితే వారు ఆ స్థితిలో ఆమెను కాలేజిలో పెట్టడం మంచిదికాదని ఇంటికి తీసుకెళ్ళమని సలహా ఇచ్చారు. కొద్ది రోజులు ఇంటిలో ఉంచుకుని తిరిగి కాలేజికి తీసెళ్ళాము. అయితే వారు హాస్టల్లో ఉంచుకోవడానికి సమ్మతించలేదు. ఆమె ఏదైనా అగాయిత్యం చేసుకుంటే తమకు చెడ్డపేరు వస్తుందని చెప్పారు. దీనితో విధిలేక కాలేజి సమీపంలో అద్దె ఇల్లు తీసుకుని ఆమెతోపాటు నేను కూడ అక్కడే ఉన్నాను. ఏడాదిగా సైకియాట్రిస్టు మందులు వాడుతున్నా ఆమెలో మార్పు రాలేదు. చదువు సరిగా సాగడం లేదు. ఇంటికి తీసుకుని వచ్చేస్తే నలుగురిలో పరువు పోతుంది. అక్కడే ఉంచితే ఖర్చు తప్ప ప్రయోజనం కనిపించడం లేదు. ఈ దశలో మాకు సరైన మార్గం చూపండి.

**- ఒక సోదరి చిత్తూరు.**

**జావాబు:** అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. మీ అమ్మాయి సమస్య వల్ల మీరు కూడ మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. మీరు తొలినుంచి పరువు మర్యాద అంటూ సమస్యను జడిలం చేసుకున్నారు. ఆమె ప్రవర్తనలో తేడా వచ్చినప్పుడే జాగ్రత్త పడి ఉంటే బాగుండేది. ఆమె డిప్రెషన్ లేదా సైకోసిస్‌తో బాధపడుతున్నదని భావించాలి. అయితే సైకియాట్రిస్టు పూర్తి పరీక్షలు చేస్తే కాని సరైన రుగ్మతను గుర్తించలేరు. ఒక సారి చికిత్స చేస్తున్న సైకియాట్రిస్టుతో అన్ని




విషయాలు మాట్లాడండి. అయితే మీ అవగాహన కోసం నా అభిప్రాయం రాస్తున్నాను. మీరు అమ్మాయికి ఒంటరిగా, అపురూపంగా పెంచామంటున్నారు. అలాగే ఇల్లు, కాలేజి తప్ప మరొక లోకం తెలియకుండా చదివించారు. దీనివల్ల ఆమెలో ఒత్తిడి పెరిగి ఉంటుంది. అది దీర్ఘకాలం కొనసాగడం వల్ల రుగ్మతలకు దారితీసి ఉంటుంది. అలాగే చదువు ధ్యాసలో పడి నిద్ర లేమికి గురయి ఉంటుందని భావిస్తున్నాను. నిద్రలేమి వల్ల కూడ రుగ్మతలు తలెత్తే అవకాశం ఉంది. బాల్యం, యవ్వనంలో నలుగురితో కలవకుండా ఒంటరి తనం అనుభవించడం వల్ల కూడ మానసిక, సమస్యలు తలెత్తుతాయని సర్వేలలో తేలింది. ఇప్పటికి మీ ఆలోచనాధోరణి మారలేదు. ఇంటికి తీసుకుని వస్తే నలుగురి మధ్య పరువు పోతుందని భావించడం మంచిదికాదు. మానసిక సమస్యలు వచ్చినంత మాత్రాన పరువు పోతుందనే భావన సరికాదు. ఆమె పరిస్థితిని బట్టి, డాక్టర్ సలహా ప్రకారం నిర్ణయం తీసుకొండి. ఏ మాత్రం శ్రద్ధ ఏకాగ్రత చూపలేని ఆమెను కాలేజికి పంపడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇంటికి తీసుకుని వచ్చి క్రమం తప్పకుండా మందులు వాడండి ఒక వేళ చదువు ఒక ఏడాది వృధా అయినా నష్టంలేదు. పరువు పేరుతో మరింత జఠిలం చేసుకోకండి. ❑

వ్యధ



# 'భగవంత్ కేసరి' గణేష్ సాంగ్ ప్రోమో..

ప్రీ-గణేష్ చతుర్ది వేడుకలు ప్రారంభమయ్యాయి.. భగవంత్ కేసరి మేకర్స్ గణేష్ సాంగ్ పాట ప్రోమోను విడుదల చేశారు. మాస్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, శ్రీలీల -బాబాయ్, అమ్మాయిగా కన్పించారు. అనిల్ రావిపూడి ప్రతిసినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది.. భతవంత్ కేసరిలో బాలకృష్ణ, శ్రీలీల బాబాయ్, అమ్మాయిగా కన్పించనున్నారు.. వీరిద్దరి అనుబంధం గణేష్ సాంగ్ ప్రోమో ద్వారా రివీల్ అయ్యింది.. బాలకృష్ణ, శ్రీలీల వారి మధ్య అందమైన కెమిస్ట్రీని చూడటం కనులపండువగా ఉంది.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. మాస్, తీన్మార్ నంబర్‌తో మ్యూజిక్ ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి..ఈ పాట సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలోకాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంలో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. దసరాకానుకగా అక్టోబర్ 19న ఈచిత్రం విడుదల కానుంది..




# గ్లోబల్ లెవల్‌లోనూ దూసుకెళ్తున్న ఐకాన్‌స్టార్

జాతీయ అవార్డు గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా అల్లు అర్జున్ చరిత్ర సృష్టించారు.. ప్రాంతీయ సరిహద్దులను దాటి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించారు.. గంగోత్రి నుంచి పుష్ప వరకు తనదైన నటనతోప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్నారు.. పుష్ప ది రైజ్ చిత్రంతో వరల్డ్‌వైడ్‌గా గుర్తింపు అందుకున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆయనకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అల్లు అర్జున్‌తో ఇన్‌స్టాగ్రామ్ చేసిన ఓస్పెషల్ వీడియో అదుర్స్ అన్పించేలా ఉంది. ఇన్‌స్టాగ్రామ్ టీం ఒక రోజు అంతా ఈ ఐకాన్‌స్టార్‌తోనే ఉంది.. ఫస్ట్‌టైం అమెరికాలోఉన్న ఇన్‌స్టాగ్రామ్ టీం స్వయంగా హైదరాబాద్ వచ్చి ఓరోజంతా అల్లు అర్జున్‌తో గడపటం విశేషం..



ఈ వీడియోలు బన్నీ దినచర్యను వీరు చూపించారు.. ఉదయం లేచినప్పటి నుంచి షూటింగ్ ముగిసేవారకూ తాను ఏయే పనులు చేస్తారో ఈ వీడియోలో వివరించారు.. సెట్స్‌లోకి తీసుకెళ్లే ముందు తన ఇంట్లోనూ అర్జున్ ఓ టూర్ వేసి చూపించారు.. ఇక రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతున్న పుష్ప2 షూటింగ్‌కు తీసుకెళ్లటంతో పాటు అక్కడ మూవీ కోసం వేసిన సెట్స్, తన కాస్ట్యూమ్స్, డైరెక్టర్ సుకుమార్, మూవీ షూటింగ్ .ఇలా ఈ వీడియోలో చూపించారు.. పుష్ప2 సెట్‌కు వెళ్లే ముందు అల్లు అర్జున్ ఉదయాన్నే కాస్త చిల్ అవుతారు.. అంటూ ఈ వీడియోను ఇన్‌స్టా పోస్ట్‌చేసింది.. అంతేకాదు ఈ వీడియోలో బన్నీ చేసిన కామెంట్స్‌ను కూడ క్యాప్షన్ రూపంలో చెప్పింది.. ఇండియాలో అభిమానులు చాలా భిన్నం.. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటిది కన్పించదు.. మీరు చూడాల్సిందే..దీనిని వర్ణించలేం.. అంటూ చెప్పటం అల్లు అర్జున్ గ్లోబల్ లెవల్‌లో ఏ రేంజ్‌లో దూసుకుపోతున్నరో అర్ధమవుతుంది.. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీ ఇది. ప్రపంచంలోని అతిపెద్ద స్టూడియోల్లో ఇదీ ఒకటి.. పుష్ప2 ది రూల్ షూటింగ్ ఇక్కడే జరుగుతుంది.. అని ఫిల్మ్‌సిటీ గురించి బన్నీ వివరించారు.. అభిమానులే తనకు మోటివేషన్ అని, వాళ్ల ప్రేమే తాను తన సరిహద్దులను చెరిపేస్తూ ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తోందని

# 'స్కంద' నుంచి మరో సాంగ్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద..విడుదలకు ముందే మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మారుతోంది.. మొదటి పాట ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్ అయితే, రెండోపాట మాస్ ఫోక్ నంబర్.. బుధవారం మేకర్స్ చిత్రంలోని మూడవ సింగిల్ .డుమ్మరే డుమ్మాసాంగ్‌ను విడుదల చేశారు.. తమన్ డిఫరెంట్



సిట్యువేషన్స్‌కు డిఫరెంట్ ట్రాక్‌లను స్కోర్ చేశారు.. ఇపుడు సెలబ్రేషన్స్, వైబల్‌తో డుమ్మరే డుమ్మా పాటను నింపారు.. ఇది పల్లె అందాన్ని కుటుంబ సభ్యుల మధ్య గొప్పబంధాన్ని చూపిస్తోంది.. ప్రతి భావోద్వేగాన్ని, ప్రతి సందర్భాన్ని జరుపుకోవటం ప్రాముఖ్యతనుప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ కూడ ఆకట్టుకునేటా ఉన్నాయి.. కల్యాణచక్రవర్తి త్రిపురనేని సాహిత్యం అందించారు. ఆర్మాన్ మాలిక్, అయ్యాన్ ప్రణతి ఆలపించారు.. రామ్, సాయిమంజ్రేకర్‌తోపాటు శ్రీకాంత్, గౌతమి కుటుంబ సభ్యులు కూడ సందడి చేశారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు ,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది

# దయచేసి విరాళాలు పంపొద్దు: రాఘవ లారెన్స్



రాఘవ లారెన్స్ అందరికీ పరిచయం ఉన్న నటుడు, దర్శకుడు..వరుస విజయాలతో సత్తా చాటుకున్నారు. తన సంపాదన కేవలం తనకు, తనవాళ్లకు మాత్రమే ఖర్చుచేయాలని కాకుండా సమాజంలో పేదల కోసం ఓ ట్రస్టు స్థాపించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు.. 60 మంది పిల్లలను పెంచటంతోపాటు వికలాంగులకు డ్యాన్స్ నేర్పించటం ,కరోనా సమయంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. గుండె ఆపరేషన్లు చేయించటం కూడ చేశారు.. ఈ క్రమంలో తన చారిటీకి ఎవరూ విరాళాలు ఇవ్వొద్దని ఆయన రిక్వెస్ట్‌చేశారు.. దీనికి సంబంధించి ఓ వీడియోను విడుదల చేశారు. నా ట్రస్టుకు ఎవరూ డబ్బులు పంపొద్దని, నా పిల్లల్ని నేనే చూసుకుంటానని అన్నారు. మేరకు ఆయన ట్వీట్ కూడ చేశారు. నాకు ఇచ్చే డబ్బులను మీకు దగ్గరలోని డబ్బుల్లేక కష్టపడే ట్రస్టులు చాలానే ఉన్నాయని,.అలాంటి వారికి సాయం చేయండి అని కోరారు.

# కార్తికేయ పెద్దహిట్ అందుకున్నాడు: శ్రీవిష్ణు

కార్తికేయ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈచిత్రానికి క్లాక్స్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం గత వారం విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతోంది.. ఈసందర్భంగా చిత్రం యూనిట్ బుధవారం విజయోత్సవ సభను నిర్వహించింది.. యువ హీరో శ్రీవిష్ణు, దర్శకుడు అజయ్ భూపతి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఇపుడు కొత్తకథలను




ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్తికేయ కొత్త ప్రాజెక్టులు చేస్తూనే ఉన్నారన్నారు.. ఈచిత్రంతో ఆయన పెద్ద హిట్ అందుకున్నారన్నారు. కార్యక్రమంలో కార్తికేయ, బివిఎస్ రవి, అజయ్ భూపతి, నేహాశెట్టి, తదితరులు మాట్లాడారు.

# ప్రియాంకా అరుళ్‌మోహన్ పోర్షన్ కంప్లీట్



నేషనల్ అవార్డు విన్నర్ ధనుష్ తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాధేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌మూవీ.. 2023లో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్ 1930-40ల నేపథ్యంలో తెరకెక్కుతుంది.. ధనుష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుణ్‌మోహన్ కథానాయికగా నటిస్తోంది. తాజాగా ఆమె పోర్షన్ షూటింగ్‌ను పూర్తిచేశారు. ఈసందర్భంగా వర్కింగ్ పోస్టర్‌లో దర్శకుడు పాయింట్ బ్లాంక్‌లో గన్ గురి పెట్టినట్టు కన్పించింది. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.

# 'మా ఊరి పొలిమేర-2' రిలీజ్‌కు రెడీ

శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరి కృష్ణ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం మా ఊరి పొలిమేర-2. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని నవంబర్ 2న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడారు.. మా ఊరి పొలిమేర.. మొదటి పార్ట్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే అన్నారు. సెకండ్ పార్ట్‌పై ఇప్పటికే భారీ



అంచనాలు ఏర్పడ్డాయన్నారు. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పకుండా భారీ బడ్జెట్‌తో చేశామన్నారు.. ఇటీవల మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ చేతులమీదుగా టీజర్ విడుదలై మంచి స్పందన రాబట్టిందన్నారు.. నవంబర్ 2న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# 'రాజా రమ్యం' నుంచి సాంగ్ రిలీజ్



విగ్నేష్‌రెడ్డి గవి, శ్రీ అశ్రిత జంటగా నటిస్తున్న సినిమా రాజా రమ్యం.. విలేజ్ డ్రామా కథతో ఈ చిత్రాన్ని దర్శకుడు ప్రవీణ్ గౌవరి పాత రూపొందిస్తున్నారు. గావి ఫిలిమ్స్, సిల్లీ మాంక్స్ స్టూడి యో స్‌పై కోకొండ జయ చందర్‌రెడ్డి ,సంజయ్ రెడ్డి అనిల్ పల్లాల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజా గా ఏమి పాపం.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు.. సినిమా లో బాధాకరమైన సంరద్భ ంలో ఈ పాట చిత్రీకరిం చినట్టు తెలు స్తోంది. ప్రస్తుతం షూటింగ్ తుది దశలో ఉంది. త్వరలోప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నా హాలు చేస్తున్నారు.

# 'సైంధవ్' నుంచి మానస్‌గా ఆర్య పరిచయం

విక్టరీ వెంకటేష్ 75వ మైల్‌స్టోన్ మూవీ సైంధవ్ ను మెమరబుల్‌గా చేయటానికి భారీ తారాగణం., అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. హిట్‌వర్స్ ఫేమ్ శైలేష్ కొలను ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటంటైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 8 మంది కీలక నటీనటులు చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది.. ఇప్పటివరకు 7 పాత్రలను పరిచయం చేశారు. బుధవారం సినిమాలోని మరో కీలకపాత్రను పరిచయం చేశారు.. తెలుగుప్రేక్షకులకు సుపరిచితుడైన కోలీవుడ్ స్టార్ ఆర్య ఈచిత్రంలో మరోముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈపాత్రను మానస్‌గా పరిచయం చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఫార్మల్ దుస్తుల్లో స్లిక్, స్టైలిష్ లుక్‌తోచేతిలో మెషీన్ గన్‌తో ఫెరోషియస్‌గా ఆర్య కన్పిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేకర్స్ నిఘా లోని ఇతర ప్రధానపాత్రలను పరిచయం చేయటానికి ఒక గ్లింప్స్



విడుదల చేశారు.. వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధఖి, శ్రద్ధా శ్రీనాధ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ వీడియోలో కన్పించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీ సైంధవ్ అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.

# శ్రీకాంత్‌చే 'అంతిమ తీర్పు' ట్రైలర్

కబాలి ఫేం సాయిధన్సిక, విమలా రామన, గణేష్ వెంట్రామన్ ముఖ్యపాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం అంతిమ తీర్పు.. శ్రీసిద్ధి వినాయక మూవీ మేకర్స్ పతాకంపై డిరాజేశ్వరరావు నిర్మిస్తున్నారు.. ఎ.అభిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ తదితర కార్యక్రమాలు




పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమైంది.. అంతిమ తీర్పు సినిమా ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా సక్సెస్‌కావాలని ఆకాంక్షించారు. నిర్మాత డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ, వినూత్న కథాంశాలతో రూపొందిన చిత్రమన్నారు. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఈచిత్రంలో ఉన్నాయన్నారు. సాయిధన్సిక నటన సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందన్నారు. అతి త్వరలో చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంల నటుడు దీపు, బండి రమేష్ తదితరులు ట్రైలర్‌ను విడుదల చేసిన శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా పరిటాల రవి జయంతి

## వెంకటాపురంలోని ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో:** దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున రవి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పరిటాల సునీత పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల సునీత చేతుల మీదుగా అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సునీత శ్రీరామ్ మాట్లాడుతూ.. పరిటాల రవి బ్రతికిన్ని రోజులు పేద ప్రజల కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. ఆయన కొందరు పెత్తందారులు, దౌర్జన్య పరులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన తర్వాత పెనుకొండ రాప్తాడు నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా రైతులు వలసలు వెళ్ళకుండా అన్ని ప్రాంతాలకు నీరు అందించాలని ఆ రోజుల్లో ఎంతో పరితపించారని సునీత అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పరిటాల కుటుంబంతోపాటు అభిమానులంతా ముందుకు నడుస్తారని ఆమె స్పష్టం చేశారు.

# ప్రాతఃకాలార్చన ప్రాయశ్చిత విధులతో ఆలయ పవిత్రోత్సవాలు ఆరంభం

## శ్రావణ పౌర్ణమి గిరి ప్రదక్షిణలు

## క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ (కుశలవ గ్రూప్) ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విరాళం



పవిత్రోత్సవాల్లో పాల్గొన్న దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు'లు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నిర్వహించిన పవిత్రోత్సవాల్లో మొదటి రోజు శ్రావణ పౌర్ణమి బుధవారం ఉదయం 3 గంటలకు అమ్మవారికి సుప్రభాతం, స్నపనాభిషేకం అనంతరం ప్రాతఃకాలార్చన, పవిత్రధారణ, ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వర స్వామి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, సర్వప్రాయశ్చిత్త విధి తత్త్వ దేవతారాధన, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు మూలమంత్ర హవనాలు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం నిర్వహించబడిన అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులకు అమ్మవారి దర్శనం లభించింది. పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలు నిలుపుదల చేయడమైనది. నిత్య కైంకర్యములను దేవస్థానం అర్చకులు మాత్రమే నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, వైదిక సిబ్బంది, అర్చక, ఆలయాధికార సిబ్బంది పాల్గొన్నారు.

**గురువారం శ్రావణ పౌర్ణమి గిరి ప్రదక్షిణ ఆహ్వానాలు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివార్లకు గురువారం గిరి ప్రదక్షిణలో భాగంగా లోక కళ్యాణార్థం నగర వీక్షణకు కొండదిగి వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పణ అనంతరం రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితారా జంక్షన్, పాలప్రాజెక్ట్, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. గిరి ప్రదక్షిణ ఆదిగమనున భక్తులు ఎదుర్కోలుతోవిరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు సాహిత్య అకాడమి (కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ) కార్యదర్శి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు'లు రాగా వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ (కుశలవ గ్రూప్) ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారైన క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్, హైదరాబాద్ కుశలవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబును కలిసి సంస్థకు చెందిన రూ.1లక్ష 10వేల విలువచేసే'బిజినెస్' మోడల్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాన్ని అమ్మవారి దేవస్థానమునకు విరాళముగా క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ డైరెక్టర్ చక్రవల్లి సిద్దార్థ, మక్కపల్లి సుధ, కమర్షియల్ మేనేజర్ ఎన్.శ్రీనివాస్'లు అందచేశారు. వీరికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనంనాంతరం వేదపండితులు ఆశీర్వచనం ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.



# నూతన సాంకేతికతతో మణిపాల్ ఆసుపత్రిలో వెన్నెముక, మెదడు శస్త్ర చికిత్సలు

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో:** బెంగుళూరు కేంద్రంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రఖ్యాత మణిపాల్ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతికత కూడా వెన్నుముఖ మెదడు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామని, ఆ సదరు ఆసుపత్రికి వైద్యులు డాక్టర్ అజయ్‌కుమార్, శరత్ రాజమణిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. మనిషి శరీరంలో కీలకమైన మెదడు వెన్నెముఖలలో ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలకు మణిపాల్ ఆసుపత్రిలో అత్యాధునికమైన కేంద్ర పరికరాలతో శస్త్రచికిత్సలు విజయవంతంగా తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మెదడుకు నిర్వహించేసరికి చాలా ప్రధానంగా మినీ మల్లి ఇన్వాసి టెక్నాలజీని వినియోగిస్తున్నామని దీని ద్వారా పుర్రెకు అతి చిన్న రంధ్రాన్ని చేసి మెదడులోని రక్త కణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పడిన సమస్యలను న్యూరో నావిగేషన్ ప్రక్రియ ద్వారా సమస్య ఖచ్చితత్వాన్ని గుర్తించి శస్త్రచికిత్స నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా మణిపాల్ ఆసుపత్రిలో త్వరలో రోబోటిక్ సర్జరీని ప్రవేశ పెడుతున్నామని తెలిపారు.



# చంద్రబాబునాయుడికి రాఖీ కట్టిన టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా సీనియర్ మహిళా నాయకురాలు టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత మాజీసిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాష్ట్ర టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు అనితతో కలిసి చంద్రబాబుకు రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించి భాతృప్రేమను చూపారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పడేందుకు చంద్రబాబు సిఎం కావాలని ఆకాంక్షించినట్లు సునీత తెలిపారు.

# గొట్టిపాళ్లలో టిడిపి కార్యకర్తలపై దాడిని ఖండించిన చంద్రబాబు

## బాధితులకు మెరుగైన వైద్యం అందించాని పార్టీ నేతలకు సూచన

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామంలో తెదేపా కార్యకర్తలపై విచక్షణా రహితంగా మారణాయుధాలతో జరిగిన దాడిని పార్టీ అధినేత చంద్రబాబు తీవ్రంగా ఖండించారు.. ప్రస్తుతం మాచర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా నేతలను అడిగి సమాచారం తెలుసుకున్నారు. దాడుల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. గ్రామంలో వైకాపా గూండాలు ఇళ్లపై పడి దాడులు సృష్టిస్తుంటే నివారించలేక పోవటం పోలీసులు వైఫల్యంకాదా అని ప్రశ్నించారు. పల్లెల్లో హింసారాజకీయాలు చేస్తున్న వైకాపా నేతలకు పోలీసుల మద్దతే ఈ తరహా ఘటనలకు కారణం అని చంద్రబాబు మండిపడ్డారు.

# రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలి

## పొన్నాల ఇంటికి వెళ్లిన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు బిసి సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. బుధవారం టిపిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య నివాసంకు మర్యాదపూర్వకంగా కలవాడనికి బిసి వర్గాల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. రానున్న ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని కృష్ణయ్య కోరారు.కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తెలంగాణ అమలు చేయాలని ఆయన కోరారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తే మిగితా పార్టీలు కూడా అదే బాటలలో నడుస్తుందని 130 ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బిసిలనువిస్మరించకూడదని కృష్ణయ్య కోరారు.

# భూములిచ్చిన రైతులకు జగన్ న్యాయం చేయడంలేదు: లోకేష్



**జంగారెడ్డిగూడెం ఆగస్టు 30 ప్రభాతవార్త :** యువగళం పర్యటనలో భాగంగా నారా లోకేష్ జంగారెడ్డిగూడెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజోపయోగం నిమిత్తం భూములిచ్చిన రైతులకు జగన్ న్యాయం చేయడంలేదని రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందనలేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులకు చట్టప్రకారం న్యాయం చేస్తామన్నారు. రైతుల పొలాలకు నీరివ్వడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు రైతులు సమస్యలను ఏకరువుపెట్టారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇప్పించాలని లేదా మార్కెట్ ధరలను బట్టి రేటు ఇవ్వాలన్నారు. రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు వేయాలన్నారు. పంటబోదులు, మురుగుకాలువలున్న ప్రాంతంలో రోడ్లు నిర్మించడం వల్ల భూములకు నీరందడంలేదన్నారు. రైతుల అభ్యంతరాలను పెడచెవినపెట్టి రెవెన్యూశాఖను అడ్డుగాచూపించి రైతుల భూములను స్వాధీనం చేసుకున్నారని ఎద్దేవాచేసారు. ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. లోకేష్‌ను కలిసి వినతిపత్రాలిచ్చారు.

# ఆసియాకప్ తొలిమ్యాచ్‌లో పాక్ విక్టరీ

## 238పరుగుల తేడాతో పసికూన నేపాల్ ఓటమి



**ముల్తాన్(పాక్):** ఆసియాకప్‌లో పాకిస్థాన్ బోణీకొట్టింది. పసికూన నేపాల్‌ను గ్రూప్ఏ లో జరిగిన మ్యాచ్‌లో 238 పరుగుల తేడాతో భారీ విజయం అందుకుంది. 343 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిననేపాల్ 23.4 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయింది. షాదాబ్‌ఖాన్ 4 వికెట్లతో నేపాల్‌ను తిప్పేసాడు. షాహీన్‌అఫ్రిది, హారీస్ రవూఫ్‌లు చెరో రెండు వికెట్లు సాధించారు. నేపాల్ తరపున సోంపాల్‌కామి 28 పరుగులు చేసి టాప్ పస్కోరర్‌గా నిలిచాడు. ఆరిఫ్‌షేక్ 26 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. వీరిద్దరుమినహా ఇతర ప్లేయర్లుఘోరంగా దెబ్బతిన్నారు. నేపాల్ బ్యాటింగ్‌లో ఏకంగా ఎనిమిది మంది సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు. భారీలక్ష్యంతో బరిలోకి దిగిననేపాల్‌ను పాక్‌బౌలర్లు ఒక ఆట ఆడుకున్నారు. తొలి ఓవర్‌వేసిన షాహీన్‌అఫ్రిది ఆ ఓవర్ చివరి రెండు బంతులకు 8పరుగులకే కుశాల్, పరుగులే లేకుండా రోహిత్‌లను ఔట్‌చేసాడు. ఆసిఫ్‌షేక్‌ను ఐదు పరుగులవద్ద నసీమ్‌షా పెవిలియన్‌కు చేర్చాడు. ఈ సమయంలోక్రీజులో జతకలిసిన ఆరిఫ్, సోంపాల్‌లు జట్టును ఆదుకునే ప్రయత్నంచేసారు. వీరిద్దరు పాక్‌బౌలింగ్‌ను కాసేపు ప్రతిఘటించారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 59 పరుగులుజోడించారు. ఈ దశలో బౌలింగ్‌కు వచ్చిన హ్యారీస్ రవూఫ్‌తన వరుస ఓవర్లలో ఇద్దరినీ ఔట్‌చేసాడు. అనంతరం షాదాబ్‌ఖాన్‌తన స్పిన్ మాయాజాలాన్ని చూపించాడు. దాంతో నేపాల్‌పేకమేడలా కుప్పకూలింది. పాకిస్థాన్ తన తదుపరి మ్యాచ్‌ను సెప్టెంబరు రెండున భారత్‌తో ఆడనునంది. నేపాల్ సెప్టెంబరు 4వ తేదీ టీమిండియాతో ఆడుతుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 50 ఓవర్లలో ఆరువికెట్లకు 343 పరుగుల భారీ స్కోరు సాధించింది. బాబర్ ఆజమ్ 130 బంతుల్లో 151, 14 ఫోర్లు నాలుగు సిక్సర్లతో చెలరేగాడు. ఇఫ్తికర్ అహ్మద్ 71 బంతుల్లో 109 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆతడు సైతం 11ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. మహ్మద్ రిజ్వాన్ 44 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఫ్లాట్‌పిచ్‌పై పాకిస్థాన్ తమ ఇన్నింగ్స్‌ను నెమ్మదిగాప్రారం భించింది. ఓపెనర్లు ఫకర్‌జమాన్ 14, ఇమాముల్‌హక్ ఐదు పరుగులతో నెమ్మదిగా బ్యాటింగ్‌చేసారు. వీరిద్దరూ స్వల్పతేడాతో పెవిలియన్‌కు చేరుకున్నారు. దాంతో పాకిస్థాన్ 25 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో క్రీజులో జతకలిసిన బాబర్ ఆజమ్ మహ్మద్ రిజ్వాన్ 44లు జట్టును ఆదుకున్నారు. మొదట నెమ్మదిగా ఆడిన వీరు ఆ తర్వాత వేగంపెంచారు. ఊహించని విధంగా రిజ్వాన్‌రనౌట్ అయ్యాడు. దాంతో 86 పరుగులతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇక్కడే ఇఫ్తికర్ అహ్మద్ క్రీజులోకి రావడంతో మ్యాచ్ ఒక్కసారిగా మారింది. అప్పటివరకూ నెమ్మదిగా బ్యాటింగ్‌చేస్తున్న బాబర్ ఆజమ్ ఒక్కసారిగా రెచ్చిపోయాడు. దాంతో పాకిస్థాన్ స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బాబర్ ఆజమ్ సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న ఇఫ్తికర్ అహ్మద్‌కూడా వేగంగా బ్యాటింగ్‌చేసాడు. దాంతోస్కోరు బోర్డు ర్యాలీ తీసింది. బాబర్, ఇఫ్తికర్‌లు సిక్సర్లమోతమోగించారు. సెంచరీ కాసేపటికే బాబర్ ఆజమ్ 150 మార్కును అందుకున్నాడు. మరో ఎండ్‌లో ఇఫ్తికర్ అహ్మద్‌కూడా సెంచరీ చేసాడు. ఇద్దరూ ఐదో వికెట్‌కు 214 పరుగుల భారీ భాగస్వామ్యం సాధించారు. దాంతో పాకిస్థాన్ భారీ స్కోరును అందుకుంది.

# సెప్టెంబరు 2, 3 తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రెండవ స్పెసల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా అర్హులైన వారందరూ ఓటరు నమోదు చేసుకోవడానికి సెప్టెంబరు 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు పోలింగ్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక క్యాంపేయిన్‌ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. స్వచ్ఛమైన, పటిష్టమైన ఓటరు జాబితా తయారీలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటరు జాబితాలో పేరు లేని వారిలో పాటు అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండబోయే వారు ముందస్తుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. 21.08.2023న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో ముందుగా పరిశీలన చేసుకోవాలన్నారు. పేరులో ఏదైనా తప్పుల ఉన్నచో సవరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక క్యాంపేయిన్ సందర్భంగా మీ బూత్ లెవల్ అధికారి పోలింగ్ స్టేషన్‌లో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో చెక్ చేసుకునేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ceotelangana.nic.inలో కూడా పరిశీలన చేసుకోవచ్చునన్నారు. నూతన ఓటరు నమోదుకు ఫారం.6 ద్వారా ఆధార్ అనుసంధానంను ఫారం.6బి, ఓటరు జాబితాలో అభ్యంతరాలు, ఓటరు తొలగింపుకు ఫారం.7, మార్పులు చేర్పులకు ఫారం.8 ద్వారా సెప్టెంబరు 19, 2023 వరకు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఓటరు జాబితాలో మొబైల్ నెంబర్ అప్‌డేషన్, అక్షర దోషాలు, ఇంటి నెంబరు, అడ్రస్ మార్పు, మిస్‌మ్యాచ్ ఫోటోలు, ఫోటో స్థానంలో ఏదైనా ఇతర సర్టిఫికెట్లు మార్పులు, చేర్పులకు ఓటరు నమోదు పాటు ఓటరు జాబితా చెకింగ్ కోసం ఈసిఐ వెబ్‌సైట్, https://voters.eci.gov.in గానీ ఓటరు హెల్ప్‌లైన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సవరణ చేసుకోవాలని తెలిపారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు.

# సమ్మక్క, సారక్క జాతరకు జాతీయ పండుగ హోదాకై చర్యలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కుంభమేళాగాపేరుగాంచిన తెలంగాణలోని సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జాతీయ హోదా కల్పన, జాతర నిర్వహణకు నిధుల అవసరం వంటి వివరాలను పంపాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు లేఖ రాసింది. ఈ నేపథ్యంలో జాతర, దాని వైభవం తదితర అంశాలతో పాటు, నిధుల వాటా, ఖర్చు తదితర అంచనా లను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. అలాగే జాతర జరిగే ప్రాంతంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన, అందుకు చేపట్టాల్సిన నిర్మాణాల వివరాలను కూడా రూపొందిస్తున్నారు. కాగా సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్రాన్ని కోరింది. వీటికి సంబంధించిన లేఖలు సైతం రాసింది.

# నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరి అరెస్టు

**నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట అటవీ ప్రాంతంలో జంతువుల కొరకు రాత్రి సమయంలో అటవీ ప్రాంతంలో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నారాయణఖేడ్ ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు తెలిపారు. బుధవారం నారాయణఖేడ్ ఫారెస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో జంతువులను నాటు తుపాకులతో వేటాడుతున్నట్లు తమకు ఆయా గ్రామాలకు చెందిన కొందరు రైతులు సమాచారం ఇచ్చారన్నారు.విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు అటవీ ప్రాంతానికి చేరుకుని నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మెట్టుకుంట తండాకు చెందిన రాములునాయక్, జయదేవునాయక్‌లను అదుపులోకి తీసుకునివారి ఇద్ద ఉన్న నాటు తూపాకీలను స్వాదీనం చేసుకున్నమ న్నారు. లైసెన్సు లేకుండానాటు తూపాకీలు ఉండటం చట్టరీత్యా నేరమన్నారు.

# కన్న తండ్రే కాలయముడు

## కొడుకును హత్య చేసిన కసాయి తండ్రి

## అగస్త్యలింగాయపల్లెలో దారుణం

## కత్తితో కొడుకు గొంతు కోసి హత్య

**కమలాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కడప జిల్లా కమలాపురం మండలం అగస్థ్యలింగాయపల్లె గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కన్న తండ్రి కొడుకును హతమార్చిన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని నల్లలింగాయపల్లె అగస్థ్యలింగాయపల్లెకు చెందిన వీరం శివశంకర్‌రెడ్డికి ఎర్రగుంట్ల మండలం తిప్పలూరుకు చెందిన సుజాతతో 2006లో వివాహమైంది. ఆగస్థ్యలింగాయపల్లెలో జీవనం ఉంటున్నారు. శివశంకర్‌రెడ్డి స్థానిక భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. వీరి దాంపత్య జీవితం కొన్ని రోజులు సజావుగా సాగింది. కొన్ని రోజులుగా వీరశంకర్‌రెడ్డి భార్యపై అనుమానం పెంచుకుని తరచూ గొడవపడేవాడు. పిల్లలు ఇద్దరిలో పెద్దకుమారుడు సోమేశ్వర్‌రెడ్డి (11) తనకు పుట్టలేదని అనుమానించాడు. ఎలాగైనా ఆ పిల్లవాన్ని హతమార్చాలని ఆలోచించాడు. మంగళవారం రాత్రి సోమేశ్వర్‌రెడ్డి తండ్రి పక్కనే నిద్రించాడు. ఇదే అదనుగా శివశంకర్‌రెడ్డి బుధవారం తెల్లవారుజామున కుమారుని గొంతు కోశాడు. భయపడి నిద్రమేల్కొన్న సోమేశ్వర్‌రెడ్డి గట్టిగా అరవడంతో పక్కనే నిద్రిస్తున్న సుజాత పరుగున కుమారుని వద్దకు వెళ్లింది. అప్పటికే తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న కుమారున్ని చూసి నిశ్చేష్టురాలయింది. చుట్టుపక్కల వారి సాయంతో సోమేశ్వర్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమద్యలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కన్నకొడుకు మృతిని జీర్ణించుకోలేని సుజాత కన్నీరుమున్నీరుగా విలపించడం చూపరులను కలిచివేసింది. సోమేశ్వర్‌రెడ్డి మరణంతో ఆగస్త్యలింగాయపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న కమలాపురం ఎస్ఐ చిన్న పెద్దయ్య తర సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కన్నకొడుకునే హత్యమార్చిన శివశంకర్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేశాన్ని దోచుకోవడానికే బిఆర్‌ఎస్‌గా రూపాంతరం

## సిఎం కెసిఆర్‌పై మాజీమంత్రి పుష్పలీల ఆరోపణ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కెసిఆర్ దేశాన్ని దోచుకోవడానికె టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా రూపాంతరం చేశారని మాజీ మంత్రి పుష్పలీల ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ బిజెపి కాళ్ళు పట్టుకోవడం వల్లే లిక్కర్ స్కామ్‌లో నిందితురాలైన కవిత అరెస్టు కాలదేని ఆమె వివరించారు. బిఆర్‌ఎస్ బిజెపి రెండూ ఒకటేనని ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. కవిత ఒక పిట్ట అని ఆమె మాటలు ఎవరు పెద్దగా పరిగణలోకి తీసుకోరని కాంగ్రెస్ చరిత్ర ముందు ఆమె బ్రతుకెంతా అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ గుంజుకున్న దళితగిరజన వర్గాలభూములు తిరిగి వారికి అప్పగిస్తామని ఆమె తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణలేదు అని ఆమె అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చేసమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఆమె కోరారు.

# కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌కు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య రాక

## మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**షాద్‌నగర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సబండ వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశాన్ని ఐక్యం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు చూడలేకనే కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ గతంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. షాద్‌నగర్‌లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చాటిచెపుతామని ఆయన అన్నారు. ఈ బీసీ డిక్లరేషన్ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వస్తున్నారని, సెప్టెంబర్ మొదటి వారంలో జరుగనున్న ఈ సభకు అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని ఆయన వివరించారు.

**హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు:** షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లెడ్ చౌదరిగూడ మండలానికి చెందిన రావిరాల బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, జగన్, ఎం.డి.యూసుఫ్, మెరుగు రాజు తదితరులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతరావు సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# టిఎసి సమాచార మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త :** సమాచార శాఖ మంత్రిగా పి మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సచివాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ కె అశోక్‌రెడ్డి, డైరక్టర్ రాజమౌళి మంత్రికి అభినందనలు తెలిపారు.



ప్రజ్ఞానందకు సిఎం స్టాలిన్ రూ.30 లక్షల ప్రోత్సాహకం

**చెన్నై:** ప్రపంచకప్‌లో తన సంచలనప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్న భారత గ్రాండ్‌మాస్టర్‌ప్రజ్ఞానందకు చెన్నైలో ఘనస్వాగతం లభించింది. ఎయిర్‌పోర్టులో ప్రజ్ఞానంద అంటూ గట్టిగా అరుస్తూజేజేలు పలికారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్‌ను ఆయన నివాసంలో తన కుటుంబసభ్యులతో కలిసాడు. ప్రజ్ఞానందను సిఎం స్టాలిన్ ప్రశంసలతో ముంచెత్తారు. తమిళనాడుతోపాటు యావత్‌భారత్ గర్వించే గొప్పప్రదర్శన చేసావని అన్నారు. ప్రోత్సాహకంగా రూ.30 లక్షల చెక్కును అందించి మెమొంటోను అందజేసారు. తమిళ నాడు యువజనసంక్షేమం క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కూడా ప్రజ్ఞానందను శాలువాతో సత్కరిం చారు. ప్రజ్ఞానందను కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. గొప్ప విజయం సాధించిన తర్వాత తిరిగి చెన్నైకి వచ్చాడు. ఆతడు సాధించిన విజయాలు తమిళనాడుతోపాటు యావత్‌దేశానికి కీర్తిని తెస్తాయి, ముమ్ముందుకూడా ఆతడు ఇదే ఆటతీరుతో అద్భుత విజయాలు సాధించాలని సిఎం స్టాలిన్ ట్వీట్‌చేసారు.

## ఆసియాకప్ ఆరంభ మ్యాచ్‌కు ప్రేక్షకులు కరవు!

**ముల్తాన్(పాక్):** ఆసియాకప్ 2023 ప్రారంభ మ్యాచ్ పాకిస్తాన్‌లోని ముల్తాన్‌లో జరుగుతోంది. పాకిస్తాన్‌నేపాల్‌జట్లమధ్య జరిగే ఈమ్యాచ్ కోసం భారీ సంఖ్యలో ఫ్యాన్స్ వస్తారని అంచనావేసారు. అయితే ప్రేక్షకులు లేక స్టేడియం వెలవెలబోయింది. బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌అఫ్రిది లాంటి లోకల్‌స్టార్లు ఉన్నా వారిని చూసేందుకు కూడా జనం స్టేడియంకు రాలేదు. 30వేల కెపాసిటీ ఉన్న స్టేడియంలో కేవలం వందలసంఖ్యలోనేప్రేక్షకులు కనిపించారు. మ్యాచ్‌కు భారీగా జనం వస్తారని పిసిబి పలువురు లోకల్ సెలబ్రిటీలతో ఓపెనింగ్ వేడుక కూడా నిర్వహించింది. కనీసం వారిని చూసేందుకుకూడా జనం రాలేదు. మెగా ఈవెంట్ ఆరంభ వేడుకలకు స్థానిక జాతీయ జట్టు ఆడుతున్న మ్యాచ్‌చూసేందుకు జనం రాకపోవడంతో టోర్నీ నిర్వహించిన పీసీబీపై క్రికెట్‌ఫ్యాన్స్ నిప్పులు చెరిగారు. తమ దేశ స్టార్‌క్రికెటర్లు మ్యాచ్ ఆడుతున్నా జనాలను స్టేడియంకు రప్పించలేకపోయారని పిసిబిని ఛీకొడుతున్నారు. జింబాబ్వే లాంటి చిన్న స్టేడియంలో వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌జరిగితే స్టేడియానికి భారీగా జనం వచ్చారని గుర్తుచేస్తున్నారు. ఆసియాకప్ 2023 పాకిస్తాన్ లెగ్ అట్టర్‌ఫ్లాప్ అని సోషల్‌మీడియాలో నెటిజన్లు తెగ ట్రోల్‌చేసారు.




## గంటలోపే హాట్‌కేకుల్లా అమ్ముడైపోయిన భారత్ పాక్ మ్యాచ్ టికెట్లు



**న్యూఢిల్లీ:** చిరకాలప్రత్యర్థులుగా క్రికెట్‌లోకొనసాగుతున్న భారత్ పాకిస్తాన్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.వచ్చే అక్టోబరు 14న అహ్మదాబాద్‌లోజరిగే ప్రపంచకప్ మ్యాచ్ టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. తొలి విడతగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన టికెట్లు అన్నీ కూడా గంటలోపే అమ్ముడుపోయాయి. సాయంత్రం ఆరుగంటలకు బుక్‌మైషో వెబ్‌లో టికెట్ల అమ్మకాలుప్రారంభిస్తే 60 నిమిషాల్లో సోల్డ్ ఔట్ అనే సందేశం వచ్చింది. సెప్టెంబరు మూడో తేదీ మరోసారి భారత్ పాక్ మ్యాచ్ టికెట్లను విక్రయిస్తారు. మాస్టర్‌కార్డు, క్రెడిట్, డెబిట్‌కార్డు ఉన్నవారికోసం మాత్రమే తొలివిడత టికెట్లు విక్రయించామని, మనిషికి రెండు టికెట్లే ఇచ్చామని, కానీ అమ్మకం వేగంగా ముగిసిందని, సెప్టెంబరు 3న మరో సేల్ ఉంటుందని బిసిసిఐ అధికారులు తెలిపారు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ పాక్ మ్యాచ్ ఎంతో కీలకంగా మారుతోంది. భారత్‌పాక్ మ్యాచ్‌కు టికెట్‌ధర రూ.2వేలుగా ఉంటే గరిష్టంగా రూ.లక్షవరకూ ఉంది. ఆన్‌లైన్ టికెట్ల అమ్మకం పూర్తికాగానే ఆఫ్‌లైన్‌లోకూడా టికెట్లు అమ్ముతుంటారు. కానీ ఇవి చాలా తక్కువగా ఉంటాయని వినికిడి. ఇప్పుడు లక్షరూపాయల టికెట్ అందుబాటులో ఉంది. ప్రెసిడెన్షియల్‌సూట్ లెవల్ ఫోర్ టికెట్లని వీటికి పేరు. ప్రీమియం సూట్స్ అయితే రిలయన్స్ఎండ్ బాక్స్ టికెట్‌ధర అయినా 75 వేలు ఉంటుంది.

## ఆసియాకప్ రెండుమ్యాచ్‌లకు రాహుల్ దూరం

**బెంగళూరు:** వన్డేప్రపంచకప్‌కు ఎంపికయిన జట్టులో రాహుల్ ఆడే పరిస్థితులు లేవు. ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమస్యలు టీమిండియాను వెంటాడుతున్నాయి. వికెట్‌కీపర్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆసియాకప్‌లో తొలిరెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ వెల్లడించడం ఆందోళనను పెంచుతోంది. సెప్టెంబరు ఐదులోపు 15 మంది సభ్యుల ప్రపంచకప్ జట్టునుప్రకటించాలి. సెప్టెంబరు రెండున పాకిస్తాన్, నాలుగు నేపాల్‌తో జరగాల్సిన మ్యాచ్‌లకు ఆతడు అందుబాటులో ఉండే వీలులేదు. సూపర్‌ఫోర్‌దశలోనే జట్టులోకి వస్తాడు. ఆరు రోజులు రాహుల్ మాతో ఉన్నాడని, బాగా ఆడుతున్నాడని, పురోగతి బాగానే ఉన్నా మొదటిదశ టోర్నీకి రాహుల్ అందుబాటులోకి రాలేడని



ద్రావిడ్‌చెప్పారు. తొలి రెండుమ్యాచ్‌లు రాహుల్ ఆడబోడన్నాడు. ఎన్సిఏ పర్యవేక్షణలో రాహుల్ ఆటతీరు ఉంటుందన్నాడు. సెప్టెంబరునాలుగున మరోసారి సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సంకేతాలు మాత్రం సానుకూలంగా ఉన్నాయన్నాడు. రాహుల్‌గైర్హాజరులో ఇషాన్‌కిషన్ వికెట్ కీపింగ్‌చేస్తాడు.సంజూశాంసన్ రిజర్వు ఆటగాడిగా జట్టుతో వెళతాడు. ప్రపంచకప్‌కు పోటీపడే అన్ని టీమ్‌లకు సెప్టెంబరు 27వరకూ జట్లలోమార్పులుచేసుకునే వీలుంది.ఇదిలా ఉంటే ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టులో నాలుగు,ఐదు స్థానాలకు 18 నెలలక్రితమే నిర్ణయించామని రాహుల్‌ద్రవిడ్ చెప్పారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్;రిషబ్‌పంత్ ఊహించనివిధంగాజట్టుకు దూరం కావడంతో ఇతర ఆటగాళ్లతోప్రయోగాలుచేయడం అనివార్యమైందన్నాడు. ఎప్పటినుంచో ఆ స్థానాలు రాహుల్; శ్రేయస్, పంత్‌మధ్యనే ఉన్నాయని, వాటిలో ఎలాంటి అనుమానం లేదని ద్రవిడ్‌స్పష్టత ఇచ్చాడు.

## చెస్ లిటిల్‌మాస్టర్ ప్రజ్ఞానందకు మహీంద్ర విద్యుత్ ఎస్‌యువి



**చెన్నై:** ఫిడే వరల్డ్‌కప్‌లో భారతగ్రాండ్ మాస్టర్ 18 ఏళ్లప్రజ్ఞానంద్ అద్భుత ప్రతిభ కనబరచిన సంగతి తెలిసిందే. ఫైనల్స్‌లో ఓడినా ప్రపంచనంబర్ వన్ ఆటగాడు మాగ్నస్ కార్లసన్‌ను ముప్పుతిప్పలు పెట్టి అందరినీ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే చదరంగం అభిమానులు పారిశ్రామిక వేత్త ఆనంద్‌మహీంద్ర ఆయన ఉత్పత్తిచేసే థార్ జీప్‌ను బహుమతిగా ఇవ్వాలంటూ విజ్ఞప్తులు పంపించారు. క్రీడల్లో మంచి ట్యాలెంట్ చూపించినవారికి మహీంద్ర స్పెషల్ ఎడిషన్ వాహనాలు ఇవ్వడం ఆనంద్‌కు అలవాటు. ప్రజ్ఞానందను చిన్నప్పటి నుంచి వారి తల్లితండ్రులు చదరంగంలో ఎంతోప్రోత్స హించారని,అందుకు ప్రతిగా మహీంద్ర ఎక్స్‌యువి400 ఈవీ గిఫ్ట్‌గా ఇవ్వాలని భావిస్తున్నట్లు మహీంద్ర ట్వీట్‌చేసారు. తన సూచనను పరిశీలించాలని కంపెనీకి చెందిన రాజేష్‌కు ట్యాగ్‌చేసారు. తక్షణమే స్పందించిన రాజేష్ ప్రజ్ఞానంద తల్లితండ్రులకు ఆల్ ఎలక్ట్రిక్ ఎస్యూవీ ఎక్స్‌యువి400 ప్రత్యేక ఎడిషన్ అందించనున్నట్లు తేలింది. మీరు అమేజింగ్ సార్ అంటూ నెటిజన్లు ఆనంద్‌మహీంద్రను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అలాగే ప్రజ్ఞానంద తల్లితండ్రులు నాగలక్ష్మి, రమేష్‌బాబులను గౌరవిస్తున్నట్లుఆనంద్ మహీంద్ర తెలిపారు. చెస్ ఆడటం వల్ల చిన్నపిల్లల్లో మేధస్సు ఎదుగుదలకు తోడ్పడుతుందని కూడా మహీంద్ర ట్వీట్‌చేసారు.

## యూఎస్ ఓపెన్‌లో జకోవిచ్ బోణీ



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ బోణీచేసాడు. ఏడాది తర్వాతయు ఎస్ ఓపెన్ బరిలోకి దిగిన రెండోసీడ్ జకోవిచ్ 6-0, 6-2, 6-3తో ఫ్రాన్స్‌కు చెందినముల్లర్‌ను ఓడించాడు. తొలి సెట్లో ఫ్రాన్స్ ఆటగాడికి ఒక్కగేమ్‌కూడా కోల్పో కుండా ఆడిన జకోవిచ్‌కు రెండుమూడు సెట్లలో కాస్తప్రతిఘటన వచ్చింది. అయినా జకోవిచ్ సులువుగా విజయంసాధించాడు. ఈ క్రమంలో జకోవిచ్ ఆరు ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టాడు. ఈ విజయంతో జకోవిచ్ మళ్లీ నంబర్‌వన్ ర్యాంకును కూడా సాధించుకోగలడు. కరోనా వ్యాక్సిన్ వేసుకోనని జకోవిచ్‌ను గత ఏడాది యు ఎస్ ఓపెన్‌కు అనుమతించలేదు. ఈసారి ఆనిబంధనలు సడలించడంతో ఛాన్స్ వచ్చింది. రష్యా స్టార్ డానియల్ మెద్వెదేవ్ 6-1, 6-1, 6-0తో హంగేరికి చెందిన బలాజ్స్‌ను ఓడించాడు. ఓడోసీడ్ గ్రీస్ సిట్సిపాస్‌కూడా 6-2, 6-3, 6-4తేడాతో కెనడాకు చెందిన రోనిచ్‌పై విజయం సాధించాడు. నాలుగో సీడ్‌డెన్మార్క్ రూన్‌మాత్రం ఓటమి పాలయ్యాడు.స్పెయిన్‌కు చెందిన కార్‌బెల్లాస్ 6-3, 4-6, 6-3, 6-2తో రూన్‌కు షాకిచ్చాడు. అమెరికాకు చెందిన టియాఫో, ఫ్రాన్స్‌మనారియో, స్పెయిన్ దేవిడోవిచ్, అమెరికాకు చెందిన ఫ్రిట్జ్‌లు కూడా ముందంజలో ఉన్నారు.

మహిళల సింగిల్స్‌లో ట్యూనీసియా స్టార్ అన్స్ జాబెర్ బోణీచేసింది. ఐదోసీడ్ జాబెర్ 7-5, 7-6 స్కోరుతో కొలంబియాకు చెందిన కమిలా ఒసోరియోను ఓడించింది. తరమ్యాచ్‌ల్లో బౌల్టర్‌ను 6-4, 6-0 స్కోరుతోఓ ఫ్రాన్స్‌కు చెందిన పారీ ఓటమి పాలయింది. ఆరోసీడ్ అమెరికా క్రీడాకారిణి కోకోగాఫ్ జర్మనీకి చెకందిన సిగ్మాండ్‌పై 3-6, 6-2, 6-4 స్కోకరతో విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో గాఫ్ ఏడు ఏస్‌లు సంధించి 34 విన్నర్లు కొట్టింది. డెన్మార్క్ వోజ్నియాకి, చెక్ క్రీడాకారిణి క్విటోవా, లాత్వియాకు చెందిన ఓస్టాపెంకోలు కూడా మందంజలో ఉన్నారు.

## ఆ దేశానికి బియ్యం ఎగుమతులకు కేంద్రం ఓకే

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** భారత్-సింగపూర్ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేలా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆహార భద్రత అవసరాలను తీర్చేలా భారత్ నుంచి సింగపూర్‌కు బియ్యాన్ని ఎగుమతి చేసుకునేలా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుమతులు జారీచేసింది. భారత్, సింగపూర్ దేశాల మధ్య వ్యూహాత్మక ఒప్పందాలు, ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కొనసాగుతున్న సన్నిహిత సంబంధాల్ని దృష్టిలో పెట్టుకుని, ఆహార భద్రత అవసరాలకు అనుగుణంగా బియ్యం ఎగుమతిని అనుమతించాలని భారత్ నిర్ణయించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. ఆగస్టు 27న దేశీయంగా బియ్యం ధరల్ని అదుపులో ఉంచేలా ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 25 నుంచే ఈ సుంకం అమల్లోకి రాగా, ఈ యేడాది అక్టోబరు 16వరకు ఈ నిబంధన కొనసాగుతుందని పేర్కొంది. ప్రపంచంలోని బియ్యం ఎగుమతులలో భారత్ వాటా సుమారు 40శాతం. భారత్ నుంచి సుమారు 140దేశాలకు బియ్యం ఎగుమతి అవుతుంది. భారత్ తర్వాత అత్యధికంగా థాయిలాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా బియ్యం ఎగుమతి చేస్తున్నాయి. అయితే ఉత్తర భారతదేశంలో వరి పండించే రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడం, దేశంలోని మరి కొన్ని రాష్ట్రాల్లో వర్షాభావం



కారణంగా ఈ యేడాది వరి ఉత్పత్తి తగ్గనుందన్న అంచనాలున్నాయి. దాని వల్ల బియ్యం ధరలు పెరగకుండా ఉరుములేని పిడుగులా బాస్మతి బియ్యం మినహా మిగతా రకాల తెల్ల బియ్యం ఎగుమతుల్ని తక్షణమే నిషేధిస్తూ, 'ఆహారం, వినియోగదారుల వ్యవహారాల' మంత్రిత్వ శాఖ జులై 20న ఉత్తర్వులు జారీచేసింది. అమెరికాలో ఆసియా ప్రజల ప్రధాన ఆహారం బియ్యమే. ఎక్కువగా భారత్ నుంచే అక్కడకు ఎగుమతి అవుతుంది. బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆంక్షలతో అమెరికాలోని భారతీయులు అప్రమత్తమయ్యారు. దాంతో కొన్ని సూపర్ మార్కెట్లలో రైస్ బ్యాగ్‌లు కొద్ది నిమిషాలలోనే అమ్ముడు పోవడం, బియ్యం లభ్యం కాక పోవడంతో క్యూ లైన్‌లలో నిలబడి ఎదురుచూపులు చూస్తున్న ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వాణిజ్యం

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఆగస్టు 30:** బంగారం రేట్లు విరామం లేకుండా పెరుగుతూ పోతున్నాయి. దీంతో కనీసం కాసు బంగారం కొనుక్కోవాలనే సామాన్యుల కోరికలు ఆవిరైపోతున్నాయి. బుధవారం రిటైల్ మార్కెట్లో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.300 మేర పెరిగింది. దీంతో వివిధ నగరాల్లో మారిన ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 55,300, ముంబైలో రూ.55,000, ఢిల్లీలో రూ.55,150, కోల్‌కతాలో రూ.55,000, బెంగళూరులో రూ.55,000, కేరళలో రూ.55,000, వడోదరలో రూ.55,050, జైపూర్‌లో రూ.55,150, మధురైలో రూ.55,300, సూరత్‌లో రూ.55,050, నాసిక్‌లో రూ.55,030, వెల్లూరులో రూ.55,300గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో బుధవారం 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.330 మేర పెరిగింది. దీంతో దేశవ్యాప్తంగా రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 60,330, ముంబైలో రూ.60,000, ఢిల్లీలో రూ.60,150, కోల్‌కతాలో రూ.60,000, బెంగళూరులో రూ.60,000, కేరళలో రూ.60,000, వడోదరలో రూ.60,050, జైపూర్‌లో రూ.60,150, మధురైలో రూ.60,330, సూరత్‌లో రూ.60,050, నాసిక్‌లో రూ.60,000, వెల్లూరులో రూ.60,300గా ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం 10 గ్రాములకు 22 క్యారెట్ల పసిడి రూ.55,000గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ రేటు ధర రూ.60,000 వద్ద ఉంది. వెండి ధర కిలోకి రూ.500 పెరిగి ఎపి, తెలంగాణలో రూ.80,700గా రిటైల్ విక్రయ ధరలు కొనసాగుతున్నాయి.

## పాతికేళ్లలో 'రియాల్టీ' భారీ వృద్ధి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రస్తుతం దేశ జిడిపిలో రియల్ ఎస్టేట్ మార్కెట్ 7.3 శాతం వాటా కలిగి ఉండగా, 2047 నాటికి 15.5 శాతానికి చేరుకుంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నూరేళ్లకు అంటే 2047 నాటికి దేశ జిడిపి 33 లక్షల కోట్ల డాలర్ల నుంచి 40 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొంది. నివాస గృహాల మార్కెట్ 299 బిలియన్ డాలర్ల నుంచి 3.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని తెలిపింది. ఆఫీస్ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 40 బిలియన్ డాలర్ల నుంచి 473బిలియన్ డాలర్లకు, వేర్ హౌసింగ్ మార్కెట్ విలువ 2.9 బిలియన్ డాలర్ల నుంచి 34 బిలియన్ డాలర్లకు విస్తరిస్తుందని వెల్లడించింది. 2023 సంవత్సరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్లోకి ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు క్రితం



యేడాదితో పోలిస్తే 5శాతం పెరిగి 5.6 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేసింది. '2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా విస్తరించడానికి రియల్ ఎస్టేట్ రంగం చేదోడుగా నిలవనుంది. ఆర్థిక వ్యవస్థ ఎన్నో రెట్లు విస్తరించడంతో అది రియల్ ఎస్టేట్‌లోని అన్ని విభాగాల్లోనూ డిమాండ్‌కు ఊతమిస్తుంది. పెరుగు తున్న అవసరాలు, వినియోగానికి అనుగుణంగా ఎన్నో రెట్లు వృద్ధిని చూస్తుంది' అని కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థలో అనుకూల వాతావరణం, మౌలిక రంగ వృద్ధి ప్రణాళికలు ఇవన్నీ రియల్ ఎస్టేట్ రంగం వృద్ధికి దోహదపడ తాయని కూడా తెలిపింది. 'వచ్చే 25 యేళ్లలో భారతఆర్థిక వ్యవస్థ, రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో రూపాంతరం చూడనున్నాం. అధికజనాభా, మెరుగైన వ్యాపార పెట్టుబడుల వాతావరణం, తయారీ,ఇన్‌ఫ్రాకు ప్రభుత్వం నుంచి విధానపర మైన మద్దతు అనుకూలతలు అని కూడా తెలిపింది. 'కరోనా తర్వాత హౌసింగ్ రంగం మరింత బలంగా, ఆరోగ్యంగా మారింది. విక్రయాలు బలంగా నమోదవు తున్నాయి. ధరలు పెరగడమే కాకుండా, అదే సమయంలో విక్రయం కానీ యూనిట్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.

## టెక్స్‌టైల్ స్టార్టప్‌లకు కేంద్రం రూ.50లక్షల గ్రాంట్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రపంచంలో ఇండియాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే మ్యానుఫాక్చరింగ్ ఇండస్ట్రీని డెవలప్ చేసేందుకు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం అమలు చేస్తోంది. తాజాగా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో ఇన్నొవేషన్, డెవలప్‌మెంట్ లక్ష్యంగా కీలక చర్యలు తీసుకుంది. ఈ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లు, వ్యక్తులకు రూ.50 లక్షల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ అందించనున్నట్లు పేర్కొంది. ఇందులో గ్రాంట్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అక్రాస్ యాస్పైరింగ్‌ఇన్నొవేటర్స్ ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ (జిఆర్‌ఇఎటి) పేరిట స్టార్టప్ గైడ్‌లైన్స్ పేర్కొంది. టెక్స్‌టైల్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అత్యాధునిక సాంకేతికతలు, ఉత్పత్తుల అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. జిఆర్‌ఇఎటి ఇనిషియేటివ్‌కి అధికారిక ఆమోదం లభించిందని జౌళి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ వెల్లడించారు. రాయల్టీలు లేదా ఈక్విటీ రిక్వైర్‌మెంట్స్ మాదిరిగా కాకుండా స్టార్టప్స్‌కు పూర్తి మద్దతు అందించడానికి ఈ ఇనిషియేటివ్‌ని రూపొందించినట్లు సక్సేనా చెప్పారు. ఐఐటిలు, ఎన్ఐటిలు టెక్స్‌టైల్స్ రీసెర్చ్ అసోసియేషన్‌లు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ వంటి ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూషన్‌లు ఈ కార్యక్రమంలో కీలకంగా పనిచేస్తాయి. ఈ ప్రోగ్రామ్‌కి అప్లై చేసుకునేందుకు త్వరలోనే ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. 100-150 స్టార్టప్‌లకు సహాయం చేసే లక్ష్యంతో జిఆర్‌ఇఎటి పనిచేస్తుంది. స్టార్టప్‌ల నిబద్ధతను నిర్ధారించడానికి, ఇంక్యుబేషన్ స్థాయి నుంచి కనీసం 10 శాతం పెట్టుబడిని తప్పనిసరిగా రెండు సమాన వాయిదాలుగా పెట్టుబి పెట్టాలని కూడా వెల్లడించారు. జిఆర్‌ఇఎటి పథకం ప్రధాన లక్ష్యం భారతదేశంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడం. ఇది సస్టైనబుల్ టెక్స్‌టైల్స్, అధిక పనితీరు గల ఫైబర్లు, స్మార్ట్ టెక్స్‌టైల్స్ వంటి ఇతర స్పెషలైజ్డ్ సెక్టార్స్‌ను కలిగి ఉంటుంది. సెలక్టెడ్ స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్ల మధ్య కొలాబరేషన్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ద్వారా ఒప్పందం జరుగుతుందని సక్సేనా వివరించారు.

## స్టాక్ సూచీలు చివర్లో లాభాల స్వీకరణ

**ముంబై, ఆగస్టు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు ఆఖరి గంటన్నర వరకు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 11 పాయింట్లు పెరిగి 65,087.25 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 4.80 పాయింట్లు పెరిగి 19,347.45 పాయింట్ల వద్ద నిలిచింది. జియోఫిన్, టాటా స్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. రూ.4వేల కోట్ల నిధు సమీకరణకు డైరెక్టర్ల కమిటీ అనుమతి లభించినట్లు ఇండియన్ బ్యాంకు తెలిపింది. దీంతో ఈ షేరు 2.54శాతం క్షీణించి రూ.381.80వద్ద నిలిచింది. టిటాగఢ్ రైల్‌సిస్టమ్స్ షేరు 1.91శాతం పెరిగి రూ.745.40 వద్ద నిలిచింది. జిఎస్‌టి ఇన్వాయిస్ ఆధారంగా త్వరితగతిన రుణాలు పొందేలా ఎంఎస్ఎంఇల కోసం పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రత్యేక యాప్‌ను లాంచ్ చేసింది. బ్యాంకు షేరు ఇంట్రాడేలో ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి రూ.63.30 వద్ద నిలిచింది.

## అగ్ర రాజ్యాలతో పోలిస్తే భారత్ భేష్: ఆర్బీఐ రిపోర్టు


**ముంబై, ఆగస్టు 30:** పలు రంగాల్లో దేశం దినదినాభివృద్ధి చెందుతోంది. 77యేళ్ల స్వతంత్ర భారతావనిలో పెను మార్పులు సంభవించాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు టెక్నాలజీ, వైద్యం, ఎలక్ట్రికల్ సహా వివిధ రంగాలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. ఆయా రంగాల పనితీరుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల డేటా విడుదల చేసింది. అగ్రరాజ్యాలు పేరుగాంచిన దేశాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ఐటి, వ్యవసాయం సహా వివిధ విభాగాల్లో భారత్ ముందడుగు వేస్తోంది. ఎదురొస్తున్న అడ్డంకులను ధీటుగా ఎదుర్కొంటూ, పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా ఆటోమొబైల్, సెమీకండక్టర్, ఫార్మా, విమానయానం, టెలికం, సోలార్ రంగాల్లో ముందంజలో ఉంది. దేశంలో సుమారు 144 కోట్ల జనాభా ఉండగా, వారిలో 120 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. 114 కోట్ల మందికి సెల్‌ఫోన్స్ ఉన్నాయి. 65 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్స్ వాడుతున్నారు.



ఈ విభాగాలకు సంబంధించి గత దశాబ్దకాలంలో వచ్చిన గ్లోబలైజేషన్, కనెక్టివిటీ కారణంగా అంతర్జాతీయ విపణిలో ఇండియా ధీటుగా ముందడుగు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇతర విషయాలను పరిశీలిస్తే, ఇండియాలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇదే ట్రెండ్ మరో 50 యేళ్ల కొనసాగుతుందని ఆర్‌బిఐ అంచనా వేసింది. 25యేళ్లలోపు వారు 40శాతం పైగా ఉండగా, వృద్ధులు కేవలం 7శాతం మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. ఇక యుపిఐ వినియోగదారులు 30కోట్ల మంది ఉన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ యూజర్స్ 51 కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్స్ 3.5 కోట్ల మంది ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదించింది.

## రాబడి వనరులపై యువతకు 5 టిప్స్

**ముంబై, ఆగస్టు 30:** కాలం ఎంతో విలువైనది. సంపద సమకూర్చుకోవడంలో కాలం అన్నింటికంటే ముఖ్యమైనది. ఎందుకంటే ముందుగా పెట్టుబడులు ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో అది ఎక్కువ పిల్లలు పెట్టే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. 20ల్లో ప్రారంభిస్తే రెండు నుంచి మూడు దశాబ్దాల పాటు అవి గణనీయంగా వృద్ధి చెందడానికి వీలుంటుంది. ఉద్యోగం/కెరీర్ ఆరంభించిన వెంటనే ఆచరణలో పెట్టాల్సిన ఐదు డబ్బు చిట్కాలను ఎడెల్వీస్ సూచించింది. పెట్టుబడులు ప్రారంభించడమే లక్ష్యం కావాలి కానీ, రాబడులు కాదు. అంటే ఆ పెట్టుబడి ఎంతమేర పెరుగు



తుంది, ఎన్ని రెట్లు అవుతుందన్న లెక్కలకు దూరంగా ఉండాలి. ఉద్యోగం మొదలుపెట్టిన రెండేళ్ల తర్వాత పొదుపు, మదుపు ఆరంభించడాన్ని చెడ్డ ఆలోచనగా ఆమె పేర్కొన్నారు. ముందుగా ఆరంభించడం వల్ల తర్వాత కాలంలో బలమైన నిర్ణయాలు తీసుకునే ఆర్థిక స్వేచ్ఛ ఏర్పడుతుంది. ఆలస్యం చేయడం వల్ల ఆ తర్వాత తొందరపాటు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటుంది. 20యేళ్ల ఆరంభంలో ఉన్న వారు అయినా 100 శాతం పెట్టుబడులు తీసుకెళ్లి ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయడం సరికాదు. అత్యవసరాల కోసం కొంత మొత్తాన్ని డెట్ రూపంలో ఇన్వెస్ట్ చేసుకోవాలి. ఇలా ఒకటికి మించి సాధనాలకు కేటాయింపులు చేయడాన్ని అస్సెట్ అలోకేషన్‌గా చెబుతారు. పెట్టుబడులు అనేవి సరళతరంగా ఉండాలి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపంలో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్, మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేసుకుంటూ వెళ్లాలి. ముందుగా పెట్టుబ డులు ఆరంభించే వారు తమ లక్ష్యాలు, సూత్రాల గురించి పేపర్‌పై రాసుకోవాలి. ఎందులో ఇన్వెస్ట్ చేయాలి? ఎందుకు? అన్నది కూడా రాసుకోవాలి. అలాగే ఎందులో ఇన్వెస్ట్ చేయకూడదు? ఎందుకు అనే వివరాలు కూడా ఉండాలి. చెడు పనితీరు మధ్య తేడా తెలుసుకోవాలి. పొదుపు, మదుపు చేయడం ముఖ్యమే. అలాగే ఆ డబ్బుతో ఆనందించడం కూడా అవసరమే. నచ్చిన వాటి కోసం ఖర్చు పెట్టడం అవసరమే అంటున్నారు నిపుణులు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.